
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి ®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:20 హైదరాబాద్, మంగళవారం, 1 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00

## సిగాచి కెమికల్స్‌లో పేలిన రియాక్టర్..

## 12 మంది కార్మికులు మృతి





పటాన్‌చెరు: సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు మండలంలోని పాశ మైలారం పారిశ్రామిక వాడలో భారీ పేలుడు సంభవించింది. ఇండస్ట్రియల్ పార్కులోని సిగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఒక్కసారిగా రియాక్టర్ పేలిపోయింది. దీంతో ఎనిమిది మంది కార్మికులు మృతిచెందారు. ఘటనా స్థలంలో ఐదుగురు మరణించాగా, దవాఖానలో మరో ముగ్గురురు చనిపోయారు. మరో 15 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.

సోమవారం ఉదయం 6 గంటలకు రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు ధాటికి రియాక్టర్ వద్ద పనిచేస్తున్న కార్మికులు100 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు. ప్రొడక్షన్ విభాగం కుప్పకూలింది. మరో భవనానికి బీటలు వారింది. ఉదయం షిఫ్ట్‌కు వచ్చిన కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. పేలుడు శబ్ధం వినిపించడంతో కార్మికులు బయటకు పరుగులుతీశారు. మంటల్లో చిక్కుకున్న 50 నుంచి 60 మంది కార్మికులను బయటకు తీసుకువచ్చారు. తీవ్రంగా గాయపడిన కార్మికులను ప్రైవేటు దవాఖానకు తరలించారు. మిగితా కార్మికుల విషయం వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాద స్థలాన్ని సంగారెడ్డి కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పంకజ్ తదితరులు పరిశీలించారు. సహాయక చర్యలో ఫైర్, రెవన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాగా, ప్రమాదంతో రసాయన పరిశ్రమ పరిసరాలకు ఘాటైన వాసనలు వ్యాపించాయి. దీంతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కంపెనీలో ఒడిశా, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన కార్మికులు పనిచేస్తున్నారు. విధులకు వెళ్లిన కార్మికులకు వారి కుటుంబ సభ్యులు ఫోన్లు చేస్తున్నారు. అయితే కొందరి ఫోన్లు పనిచేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరాతీశారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

## సుప్రీంకోర్టులో లలిత్

## మోదీకి ఎదురుదెబ్బ..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ అయిన లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఫెమా నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన కేసులో ఈడీ తనకు విధించిన జరిమానాను బీసీసీఐ చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని



లలిత్ మోదీ దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఫెమా నిబంధనల ఉల్లంఘించారంటూ ఈడీ ఆయనకు రూ.10.65కోట్ల జరిమానా విధించిన విషయం తెలిసిందే. అయితే, గత సంవత్సరం డిసెంబర్ 19న బాంబే హైకోర్టు లలిత్ మోదీకి రూ.లక్ష జరిమానా విధించింది. విదేశీ మారక నిర్వహణ చట్టం ఉల్లంఘించినందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విధించిన రూ.10.65 కోట్ల జరిమానాను చెల్లించాలని బీసీసీఐని ఆదేశించాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. లలిత్ మోదీ తన పిటిషన్‌లో తాను బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా నియమితుడయ్యానని, ఆ సమయంలో ఐపీఎల్ పాలక మండలి చైర్మన్‌గా ఉన్నానని గుర్తు చేశారు.

ఆ సమయంలోనే ఈ వ్యవహారం జరిగిందని, బీసీసీఐ నిబంధనల ప్రకారం సంస్థ ప్రతినిధులు ఎదుర్కొనే చట్టపరమైన ఖర్చులను సంస్థే భరించాలని మోదీ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఆయన వాదనలను బాంబే హైకోర్టు తోసిపుచ్చింది. పిటిషన్‌ను కొట్టేయడంత పాటు రూ.లక్ష జరిమానా విధించింది. అయితే, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం బాంబే హైకోర్టు తీర్పును సమర్థించింది. బీసీసీఐ జరిమానా చెల్లించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అయితే, చట్ట ప్రకారం ఈ కేసులో తనను తాను రక్షించుకునేందుకు లలిత్ మోదీకి పూర్తి హక్కు ఉందని ధర్మాసనం పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఐపీఎల్ చైర్మన్‌గా వ్యవహరించిన సమయంలో ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. దాంతో ఆయన ఆయన 2010లో దేశం విడిచి పారిపోయారు. ప్రస్తుతం ఆయన లండన్‌లో నివాసం ఉంటున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి.

## అగ్ని-5 బంకర్ బస్టర్ మిసైల్ అభివృద్ధికి నడుం కట్టిన డీఆర్‌డీఓ

ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధాన్ని మలుపు తిప్పింది 'జీబీయూ-57 బంకర్ బస్టర్' బాంబు. స్టెల్త్ బాంబర్‌ల సాయంతో గగనతలం నుంచి అమెరికా జారవిడిచిన ఈ బంకర్ బస్టర్‌లు.. 200 అడుగుల లోతున్న ఉన్న భూగర్భ అణు కేంద్రాన్ని సులువుగా ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో భారత్ కూడా బంకర్ బస్టర్‌ల అభివృద్ధిపై దృష్టి సారించింది. పాక్‌తో ఉద్రిక్తతల నడుమ భారత అమ్ములపొదిలో ఈ అస్త్రం (ఆవశ్యకతను గుర్తించిన డీఆర్‌డీఓ రంగంలోకి దిగింది. అయితే, అమెరికాకు భిన్నంగా యుద్ధ విమానాలకు బదులు క్షిపణుల ద్వారా ప్రయోగించే బంకర్ బస్టర్‌ల అభివృద్ధిపై దృష్టిపెట్టినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

భారత అమ్ములపొదిలోని అత్యంత శక్తిమంతమైన అగ్ని-5 ఖండాంతర క్షిపణి బంకర్ బస్టర్ వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలిగేలా మార్పులు చేస్తోంది. ప్రస్తుతం అగ్ని-5 మిసైల్ గరిష్ఠంగా 5 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. అణ్వాయుధ ప్రయోగం కోసం దీన్ని డిజైన్ చేశారు. ఈ అణు వార్‌హెడ్‌ల స్థానంలో 7500 కిలోగ్రాముల బంకర్ బస్టర్ వార్‌హెడ్‌లను తీసుకెళ్లగలిగేలా డిజైన్ చేస్తోంది. కాంక్రీట్ గోడలతో



శత్రుదుర్భేద్యంగా నిర్మించిన భూగర్భ కేంద్రాలను సైతం ధ్వంసం చేసేలా అగ్ని-5కి మార్పులు చేస్తున్నారు. గరిష్ఠంగా 2500 కిలోమీటర్ల దూరంలో 100 అడుగుల లోతున ఉన్న భూగర్భ స్థావరాలను ధ్వంసం చేయగలిగేలా డిజైన్ చేస్తున్నారు. శత్రుదేశాల్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్, మిసైల్ ప్రయోగ కేంద్రాలు, ఇతర కీలక మిలిటరీ స్థావరాలను ధ్వంసం చేసేలా రూపకల్పన చేస్తున్నారు. అమెరికా బంకర్ బస్టర్‌లతో పోటీపడేలా గరిష్టంగా మాక్ 8-20 వేగంతో ఈ మిసైల్ దూసుకుపోగలవు.

## ఇంజినీరింగ్ ఫీజులు.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్: ఇంజినీరింగ్ ఫీజుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కోర్సులన్నింటికీ ఈ ఏడాది పాత ఫీజులే కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు 2025-26 విద్యా సంవత్సరానికి పాత ఫీజులు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బీటెక్, బీఈ, ఎంఈ, ఎంటెక్ సహా, బి- ఒకేషనల్ కోర్సులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని పేర్కొంది. ఇంజినీరింగ్‌లో ఫీజులు భారీగా పెరుగుతుండటంపై సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తంచేయడం, రుసుములు ఖరారుచేసే ముందు అన్ని కోణాల్లో అధ్యయనం చేయాలని ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగా ఓ కమిటీని నియమించి ఇతర రాష్ట్రాల్లో ఫీజుల విధానంపైనా అధ్యయనం చేసేందుకు కసరత్తు జరుగుతున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి.



అయితే, ఈ వ్యవహారం ఇప్పట్లో తేలే అవకాశం లేకపోవడంతో.. ప్రవేశాల కౌన్సెలింగ్ ఆలస్యం కాకుండా పాత ఫీజుల ప్రకారమే (ఇంజినీరింగ్‌లో గరిష్ఠ ఫీజు రూ.1.65 లక్షలు) తొలుత ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాలని ఉన్నత విద్యామండలి అధికారులు భావించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు, పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసిన వారు ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్, బీఫార్మసీ రెండో ఏడాది కోర్సుల్లో చేరనున్నారు. దీంతో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు పొందుతున్నందున ఆ విద్యార్థులకు సైతం తాజా నిర్ణయం ప్రకారం పాత ఫీజులే వర్తించనున్నాయి.

## అమ్మవారి కళ్యాణానికి ఏర్పాట్లపై

## ఎమ్మెల్యే సూచనలు

హైదరాబాద్ జూన్ 30

ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం అమ్మవారి కళ్యాణం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి ఆలయ పరిసరాలలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, దానిని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఐఅఖీ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల పాటు ఎంతో వైభవంగా అమ్మవారి కళ్యాణాన్ని నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అమ్మవారి కళ్యాణం ఆలయం లోపల నిర్వహించే వారని, చాలా మంది భక్తులకు కళ్యాణం చూసే అవకాశం ఉండేది కాదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయం బయట భారీ షెడ్డును నిర్మించి భక్తులు అందరూ వీక్షించే విధంగా షెడ్డు క్రింద కళ్యాణం నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి కళ్యాణానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు. అనేకమంది దాతలు అల్పాహారం, భోజనం అందిస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. గత సంవత్సరం కళ్యాణంలో ఏర్పడిన ఆటంకాలు, ఇబ్బందులు ఈ సంవత్సరం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆలయం వద్దకు రాలేకపోయిన భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించే విధంగా ప్రత్యక్ష ప్రసారం జరిగేలా ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కళ్యాణానికి ఒక్క ఇంకా ఒక్క రోజే ఉన్నా ఇంకా కళ్యాణం టికెట్ లు, వాలంటీర్ ల పాస్ లు, మీడియా ప్రతినిధులకు పాస్ లు ఇవ్వలేదని, వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. మీడియా పాయింట్ ను యధావిధిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. గడిచిన10 సంవత్సరాల నుండి ఉన్న విధానాలనే కొనసాగించాలని, కొత్త పద్ధతులను తీసుకొచ్చి విమర్శలకు గురికావద్దని హెచ్చరించారు. ఎంతో పవిత్రమైన కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా, అందరి భాగస్వామ్యం తో జరిగేలా చూడాలని చెప్పారు. ప్రశాంత వాతావరణం లో కళ్యాణం జరిగే విధంగా షీ టీమ్ లు, మఫ్టీ పోలీసు లను నియమించాలని అన్నారు. భక్తులకు అందించేందుకు వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకేట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 వ తేదీ బుధవారం నిర్వహించే రథోత్సవం కూడా ప్రశాంతంగా ఘనంగా జరిగేలా చూడాలని, ఎలాంటి ఆంక్షలు విధించవద్దని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఇూ మహేందర్ గౌడ్, అన్నపూర్ణ, సూపరింటెండెంట్ హైమావతి, సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ ఃఖీూ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, కరుణాకర్ రెడ్డి, సురేష్ గౌడ్, కూతురు నర్సింహ, రాజేష్, బలరాం, శేఖర్, గోపిలాల్ చౌహన్, భూపాల్ రెడ్డి, ఆకుల రాజు తదితరులు ఉన్నారు.

## ఏకగ్రీవం కోసం కసరత్తు...

హైదరాబాద్, జూన్ 30

తెలంగాణలో బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఉత్కంఠ రేపుతున్న పోటీ, ఢిల్లీ నేతల సమన్వయం, సామాజిక సమీకరణాలతో కూడిన ఎన్నిక ప్రక్రియ హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండటం, రాష్ట్రంలో పెరుగుతున్న రాజకీయ ప్రాధాన్యంతో అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ కీలకంగా మారింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు ఒకేసారి నోటిఫికేషన్ జారీ అయింది. నామినేషన్ ప్రక్రియ సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు వస్తే, మంగళవారం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ ఎన్నికల పరిశీలకురాలిగా కర్ణాటకకు చెందిన శోభ కరంద్లాజే నియమితులయ్యారు. ఈ ప్రక్రియలో ఢిల్లీ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తూ, ఏకగ్రీవ ఎన్నికకు ప్రాధాన్యం ఇస్తోంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ, ఏకగ్రీవ ఎన్నికే లక్ష్యమని వ్యాఖ్యానించారుతెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పలువురు సీనియర్ నేతలు పోటీలో ఉన్నారు. రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అర్వింద్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్లు ముందున్నాయి. అయితే, ఢిల్లీ సమాచారం ప్రకారం, ధర్మపూరి అర్వింద్, ఈటల రాజేందర్‌లో ఒకరికి అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ఈ ఇద్దరూ తమ సొంత సామాజిక సమీకరణాలు, రాజకీయ అనుభవంతో పార్టీలో బలమైన స్థానం కలిగి ఉన్నారు.

ధర్మపూరి అర్వింద్: నిజామాబాద్ ఎంపీగా బలమైన స్థానిక పట్టు, యువ నాయకత్వం, దూకుడైన రాజకీయ శైలి ఆయన సానుకూల అంశాలు.

ఈటల రాజేందర్: మల్కాజ్‌గిరి ఎంపీగా, గతంలో టీఆర్ఎస్‌లో కీలక నేతగా ఉన్న అనుభవం, సమన్వయ నైపుణ్యం ఆయన బలం.

బీజేపీ అధ్యక్ష ఎన్నికలో సామాజిక సమీకరణాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, రెడ్డి, కమ్మ వంటి సామాజిక వర్గాల సమతుల్యతను పరిగణనలోకి తీసుకుంటూ నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ నేతలు భావిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పోటీ పడేందుకు అనుకూలమైన నాయకత్వం అవసరమని పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఒకవైపు బండి సంజయ్ పేరు కూడా గట్టిగా వినిపించినప్పటికీ, ఢిల్లీ నేతలు ఈ విషయంలో గుంభనంగా ఉన్నారు. పార్టీలో ఐక్యత, సమన్వయం, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు, భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటున్నారు.బీజేపీ అధిష్టానం ఏకగ్రీవ ఎన్నికకు ప్రాధాన్యం ఇస్తోంది. నామినేషన్ ప్రక్రియలోనే ఢిల్లీ నేతలు కీలక మంత్రాంగం సాగిస్తున్నారు. అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్న నేతలు చివరి నిమిషంలో తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జులై 1న కొత్త అధ్యక్షుడి పేరు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం పార్టీలో ఐక్యతను, రాష్ట్రంలో రాజకీయ బలాన్ని పెంచే దిశగా ఉంటుందని భావిస్తున్నారు.తెలంగాణలో బీజేపీ బలోపేతం కావాలంటే, సమన్వయ నైపుణ్యం, స్థానిక రాజకీయ డైనమిక్స్‌ను అర్థం చేసుకునే నాయకత్వం కీలకం. ధర్మపూరి అర్వింద్ యువ శక్తిని, దూకుడును తెస్తే, ఈటల రాజేందర్ అనుభవం, సమన్వయ నైపుణ్యంతో పార్టీని ఏకతాటిపై నడిపే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి అధ్యక్షుడి పాత్ర కీలకం. ఢిల్లీ నేతలు ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు.

భారతశక్తి
VOICE OF INDIAN

## తమిళనాట కమలం ప్లాన్ పనిచేసేనా

తమిళనాడు రాజకీయ రంగస్థలం నటులతో కిటకిటలాడుతున్నది. తెలుగు రాజకీయాల మీద సినీ నటుల ప్రభావమూ, పెత్తనమూ మొదలయింది 1982లో మహానటుడు ఎన్టి రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టాకనే అయినా తమిళనాడులో మాత్రం రాజకీయాలను సినిమావాళ్ళు శాసించడం నేడు కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి అయిదవ ముఖ్యమంత్రిగా, తమిళనాడు తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన తమిళుల ఆరాధ్య నాయకుడు అన్నాదురై మొదలుకొని నేడు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న డిఎంకె ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి వరకూ అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న సినిమావాళ్ళు ఎందరో. ఉదయనిధి స్టాలిన్ ఇప్పటివరకు అనేక సినిమాల్లో నటించి, నిర్మించారు. తమిళనాడు వెలుపల చాలామందికి తెలియకపోయినా, ఆయన తండ్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా యువకుడుగా ఉన్నప్పుడు కొన్ని సినిమాల్లో నటించారు. భారత సినీ పరిశ్రమలో అత్యుత్తమ నటుల్లో ఒకరిగా పేరుపొందిన కమల్ హాసన్ నటుడిగా కొనసాగుతూనే ఎం.ఎన్.ఎమ్ (మక్కల్ నీది మయ్యమ్) పేరిట పార్టీ పెట్టి, రాజకీయాల్లో తన ఉనికిని కొనసాగిస్తున్నారు. ఆయన ఇటీవల రాజ్యసభకు నామినేట్ కూడా అయ్యారు. ప్రస్తుత తరం మాస్ హీరోల్లో ఒకరైన నటుడు విజయ్ జోసఫ్, ఇండస్ట్రీలో తనకు ముందున్నవారిని అనుసరిస్తూ తన రాజకీయ పార్టీ టివికె (తమిళగ వెట్రి కజగం)ని స్థాపించారు. వీరంతా వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ప్రారంభంలోనే చెప్పుకున్నట్టు తమిళ సినిమా, రాజకీయాలు విడదీయలేనివి. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి తమిళనాడు ముఖ్యమంత్రుల్లో ఎక్కువమంది రాజకీయ నేపథ్యం కంటే సినిమారంగం నుండి వచ్చినవారే ఎక్కువ. ఇప్పుడు, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒక ప్రముఖ నటుడు ఈ జాబితాలో చేరారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, బిజెపి, దాని మిత్రపక్షాల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. సరదాగా చెప్పాలంటే, బిజెపికి ఇప్పుడు ఇతర పార్టీలలోని స్టార్‌లను ఎదుర్కొనే 'స్టార్' క్యాంపెయినర్ దొరికాడు. గత కొన్ని సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ హిందూత్వ భావజాలానికి ప్రతినిధిగా మారిపోయారు. ఆలయాల పరిపాలన, ధర్మాదాయ శాఖల విధానాల్లో మార్పుల కోసం కృషి చేస్తూ, హిందూ మతానికి సంబంధించిన అంశాలపై బలంగా అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇటీవలికాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కంటే తమిళనాడులోనే ఎక్కువ రాజకీయాలు చేస్తున్నట్టున్నారు. తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఆయన ఎప్పుడైనా మాట్లాడాల్సివస్తే మరో 20 సంవత్సరాలపాటు కూటమి అధికారంలో ఉంటుందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉంటారని, అందుకు ఆయనే సమర్థుడని ప్రకటిస్తుంటారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడంకోసం ఆయన పడుతున్న తపన అందరూ చూస్తున్నారు'మురుగ భక్తర్గళ్ మానాడు' అనే ఒక ఆధ్యాత్మిక సమ్మేళనానికి అతిథిగా హాజరయ్యారు. సభకు హిందూ ధార్మిక గురువులు, భారతీయ జనతా పార్టీ నాయకులతోపాటు జనం కూడా పెద్ద సంఖ్యలోనే హాజరయ్యారు. భగత్ సింగ్ భక్తుడిగా, చేగువేరా శిష్యుడిగా మొదలయిన పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం ఎన్నికల్లో కమ్యూనిస్టులతో చెట్టపట్టాలు వేసుకొని తిరిగిన తరువాత హఠాత్తుగా సనాతన హిందూమార్గం పట్టింది. భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా పనిచేసే ఒక మత సంస్థ ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో పవన్ కళ్యాణ్ ప్రసంగం అంతా ఒక నికార్సైన సనాతన హిందూవాదిగానే సాగింది. తమిళనాడులో 2026 ఏప్రిల్ లో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి వచ్చినవి ప్రధానపక్షాలైన డిఎంకె లేదా ఎఐఎడిఎంకె మాత్రమే. అయితే ఒక విశేషం ఏమిటంటే ఈ రెండు పార్టీలుప్రతిసారి అక్కడ అధికారంలోకి వచ్చింది ఇతర పార్టీలతో కలిసి కూటమిగానే. ఒంటరిగా ఎప్పుడూ పోటీ చేసి గెలిచింది లేదు. ఎఐఎడిఎంకె మాత్రం ఒక్కసారి ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చినట్టుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ లేదా భారతీయ జనతా పార్టీ.. ఈ రెండు ప్రధాన ద్రవిడ పార్టీలు ఏదో ఒక పార్టీతో కలిసి కూటమిలో కొనసాగుతూ ఉంటాయి..భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో కర్ణాటక తప్ప ఇటీవలి దాకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో గానీ ఎప్పుడూ అధికారంలోకి వచ్చింది లేదు. తమిళనాడులోని ఇతర రాష్ట్రాల స్టార్ క్యాంపెయినర్‌లతో పోల్చితే, పవన్ కళ్యాణ్‌కు తమిళ భాషతో పరిచయం ఉండటం అదనంగా కలిసొచ్చే అంశం. ఇటీవల పవన్ కళ్యాణ్ మధురైలో హాజరయిన మురుగ భక్తుల మహాసభ.. ఆయన తమిళనాడు పర్యటనలలో మొదటిదేమీ కాదు. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా పవన్ కళ్యాణ్ తిరుపతిలో సభ పెట్టి తీవ్రమైన విమర్శలు చేశారు. ఉదయనిధి పేరు ప్రత్యక్షంగా ప్రస్తావించకపోయినా సనాతన ధర్మాన్ని ఎవరూ నిర్మూలించలేరు అని కౌంటర్ ఇచ్చారు. ఈ సంవత్సరం మొదట్లో పవన్ కళ్యాణ్ తమిళనాడు, కేరళలలో పలు ఆలయాలను సందర్శిస్తూ 'సనాతన ధర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకబోర్డు కావాలి' అంటూ ప్రచారం చేశారు. ఈ పర్యటనకు 'సనాతన ధర్మ యాత్ర' అని పేరు కూడా పెట్టారు. ఆయన్ని కాషాయ వస్త్రధారణలో జనం ఈ రెండు రాష్ట్రాల్లో ప్రతి చోటా చూశారు. బిజెపి ప్రభావం తక్కువగా ఉన్న ఈ రాష్ట్రాల్లో అడుగు పెట్టేందుకు ఇది ఆయన చేసిన ప్రయత్నంగా భావించాలి

# నారాయణస్వామి సన్యాసమేనా

తిరుపతి ,జూన్ 30 (

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నారాయణ స్వామి యాక్టివ్ గా ఉన్నారు. మంత్రిగా ఐదేళ్ల పాటు కొనసాగారు. అయితే ఎక్సైజ్ శాఖ మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మద్యం స్కామ్ కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఆయన పత్తా లేకుండా పోయారు. అసలు పార్టీలో ఆయన ఉన్నారా? లేదా? అన్న అనుమానం కలుగుతుంది. నారాయణస్వామి మంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తో పాటు లోకేశ్ మిగిలిన కీలక నేతలందరిపై విమర్శలు చేస్తూ వచ్చే వారు. జగన్ మంత్రివర్గంలో నారాయణస్వామి ఐదేళ్ల పాటు కొనసాగడానికి వెనక కూడా ఆయన సామాజికవర్గంతో పాటు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సన్నిహితుడిగా ఉండటమే కారణం... కళత్తూరు నారాయణ స్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయాల్లోకి వచ్చార. 1994, 1999లో సత్యవేడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2004లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన 2009లో సత్యవేడు నియోజకవర్గం నుండి ఓడిపోయారు.. 2014, 2019 శాసనసభ ఎన్నికల్లో గంగాధరనెల్లూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వై.ఎస్. జగన్ మంత్రివర్గంలో 2019 జూన్ 8న ఉప ముఖ్యమంత్రిగా, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఐదేళ్ల పాటు ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించారంటే జగన్ ఆయనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అర్థమవుతుంది. నాడు చంద్రబాబుపై విరుచుకుపడిన నారాయణస్వామి గత ఏడాది నుంచి పత్తా లేకుండా పోయారు. తాజాగా తిరుపతిలో జరిగిన వైసీపీ కార్యక్రమంలో కనిపించారు. కానీ పెద్దగా యాక్టివ్ గా లేరు అయితే 2024 ఎన్నికల్లో నారాయణస్వామికి చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేయాలని పార్టీ నాయకత్వం కోరినప్పటికీ అందుకు ఆయన అంగీకరించలేదు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఆయన కుమార్తెకు టిక్కెట్ ఇచ్చారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీ నేతలు నారాయణస్వామికి టిక్కెట్ ఇవ్వవద్దంటూ గట్టిగా పట్టుబట్టడంతో జగన్ ఆయనను పక్కన పెట్టారు. అయినా కుమార్తెకు టిక్కెట్ ఇవ్వడంతో కొంత శాంతించిన నారాయణస్వామి ఆమె గెలుపు కోసం పనిచేసినాఫలితం లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని విజయం వరించింది. లిక్కర్ స్కాం పై విచారణ జరుగుతున్న సమయంలో... అయితే ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ స్కామ్ పై విచారణ జరుగుతున్న సందర్భంగా నారాయణస్వామి మౌనంగా ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అయితే నారాయణస్వామి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అమెరికాలో ఉంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లి వచ్చారని, నియోజకవర్గం క్యాడర్ కు కూడా దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ విచారణ జరుగుతున్న సమయంలో ఐదేళ్ల పాటు ఆ శాఖకు మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మౌనం ఇప్పుడు అధికార పార్టీకి వరంగా మారింది. అయితే ఇక నారాయణ స్వామి రాజకీయాల నుంచితప్పుకునే ఛాన్స ఉందంటున్నారు. రాజకీయ సన్యాసం వైపు స్వామి అడుగులు వేస్తున్నారన్న టాక్ బలంగా వినిపిస్తుంది.

# మీరు మారి తీరాల్సిందే

విజయవాడ ,జూన్ 30

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరుపై చాలా వరకూ అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు జనాగ్రహాన్ని ఎదుర్కొంటున్నట్లు వివిధ సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకున్న చంద్రబాబు నేడు ఎమ్మెల్యేలకు క్లాస్ పీకే అవకాశముందని తెలిసింది. జులై రెండో తేదీ నుంచి ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయడానికి రాష్ట్ర పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని చంద్రబాబు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కార్యక్రమంపై సూచనలు చేయనున్నారు. ప్రభుత్వం ఏడాది కాలం నుంచి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చంద్రబాబు చెప్పనున్నప్పటికీ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసే అవకాశముంది. అన్ని నియోజకవర్గాల్లో ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సర్వే చేయించారు. దీంతో పాటు ప్రయివేటుసంస్థ నుంచి కూడా సర్వేలు చేయించారు. అన్నింటిలో ఎమ్మెల్యేలపై ఒకటే వ్యతిరేకత. మద్యం షాపుల్లో దందా. ఉచిత ఇసుకలో దోపిడీ. కాంట్రాక్టు పనుల్లో వైసీపీ నేతలతో లాలూచీ వంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా గత ఎన్నికలలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను మరిచిపోయి వైసీపీ కార్యకర్తలకు కమీషన్లకోసం కక్కుర్తి పడి కాంట్రాక్టు పనులను అప్పగిస్తున్నట్లు కూడా ఫిర్యాదులు వస్తున్నాయి. టీడీపీకి గత ఎన్నికల్లో గెలిచిన నియోజకవర్గాల్లో కొందరు సీనియర్ నేతలు గెలిచిన చోట్ల మినహా మిగిలిన చోట్ల దాదాపు పరిస్థితి ఇలాగే ఉందన్న సర్వే నివేదికలు చంద్రబాబును కలవరానికి గురిచేశాయంటున్నారు. మళ్లీ టిక్కెట్ కావాలంటే... ఎమ్మెల్యేలను ఇప్పుడు గాడిలో పెట్టకపోతే ఇక రానున్న కాలంలో మరింత రాటు దేలి పోయి పార్టీ మరింత డ్యామేజీ అవుతుందని భావించిన చంద్రబాబు ఈ సమావేశంలో వారిపై సీరియస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మళ్లీ టిక్కెట్ కావాలంటే పనితీరు ఆధారంగానే ఎంపిక చేస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తారని అంటున్నారు. పనితీరు బాగాలేకపోయినా, ఆరోపణలతో పాటు ప్రజా వ్యతిరేక ఉన్నట్లు కనిపడితే నిర్దాక్షిణ్యంగా పక్కన పెడతానని కూడా చంద్రబాబు హెచ్చరికలు జారీ చేసే అవకాశముంది. ఇది ఫస్ట్ వార్నింగ్ కింద తీసుకోవాలని, ఏదో అనుకుని ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా ఉన్నా నియోజకవర్గాలకు కొత్త ఇన్ ఛార్జిని ఎంపిక చేస్తానని కూడా చంద్రబాబు సంకేతాలు ఇచ్చే ఛాన్స్ ఉందని అంటున్నారు. నిజంగా అదే జరిగితే గెలుపు గ్యారంటీ అట ఎమ్మెల్యేల వాదన ఇలా... అయితే ఎమ్మెల్యేలు మాత్రం కార్యకర్తలు వత్తిడి తెచ్చినందుకు తాము మద్యం, ఇసుక వంటి వాటిలో తలదూర్చాల్సి వస్తుందని అంటున్నారు. ఎక్కువ మంది వ్యక్తిగత సమస్యలతో తమ దగ్గరకు వస్తున్నారని, వాటిని పరిష్కరించడం కష్టంగా మారుతుందని చెబుతున్నారు. అలాగే ద్వితీయ శ్రేణి నేతలు కూడా నియోజకవర్గాల్లో ఎవరి యాపారం వారే చేసుకుంటున్నందున తాము కొన్నింటిలో తప్పనిసరి పరిస్థితుల్లో తలదూర్చాల్సి వస్తుందని, మొన్నటి ఎన్నికల్లో గెలుపునకు తామే కారణమన్న అభిప్రాయంతో ఎక్కువ మంది ఉండటంతో వారి కోర్కెలను తీర్చలేకపోతున్నామని కొందరు ఎమ్మెల్యేలు వాపోతున్నారు. మొత్తం మీద ఎమ్మెల్యేల వాదనలో కొంత నిజమున్నప్పటికీ డ్యామేజీ అయ్యేది పార్టీ కాబట్టి వీటి నుంచి ఎలా బయటపడతారన్నది చూడాలి.

## పదవీ విరమణ చేసిన పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశుకు ఘనంగా సన్మాన

తుగ్గలి:తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామపంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశు సోమవారము పదవి విరమణ చేయడంతో ఆయనకు మండల పరిషత్తు కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీ నాయకులు,మండల ప్రజలు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. డిప్యూటీ ఎంపీడీవో పి.శ్రీహరి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్ మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన చిన్న వెంకటేశు పని చేసిన ప్రతి గ్రామంలో ప్రజల చేత ప్రశంసలు పొందారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా కమిటీ సభ్యులు వెంకటపతి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశు తన ఉద్యోగరీత్యా పనిచేస్తూ అన్ని రాజకీయ పార్టీల నాయకుల నుండి ప్రశంసలు అందుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. సన్మాన గ్రహీత చిన్న వెంకటేష్ మాట్లాడుతూ తాను ఉద్యోగరీత్యా విధులు ఎక్కువగా తుగ్గలి మండలంలోని అన్ని గ్రామాలలో పని చేశానని,ప్రజలు తనకు విధి నిర్వహణలో చాలా సహకారం అందించారని,అలాగే మండల పరిషత్ అధికారులు కూడా తనకు ఉద్యోగరీత్యా ఎంతో సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేశు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు,పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్,గోపాలు, నారాయణస్వామి,కార్తీక్ రంగనాథ్ రామకృష్ణ,శివ,రామాంజనేయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబికా, విఆర్వోలు దేవరకొండ రవి, కాశీ రంగస్వామి,రహిమాన్, మండల పంచాయతీ కార్యదర్శి,సచివాలయ ఉద్యోగులు,వివిధ గ్రామాలకు చెందిన రాజకీయ నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

విజయవాడ ,జూన్ 30

ఆంధ్రప్రదేశ్‌లో మరో ఎన్నికల హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని ప్రారంభించాలని చూస్తున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు చాలా రాష్ట్రాల్లో ఈ పథకాన్ని అమలు చేసినా ఏపీ అత్యుత్తమం అవుతుందని చంద్రబాబు చెబుతున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో ఈ ఉచిత బస్ పథకం అమలు అవుతోంది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో విధానం పాటిస్తున్నారు. అన్నింటిపై అధ్యయనం చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని మహిళలంతా ఆనందపడేలా ఉంటుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థిక కష్టాలు ఇంకా వెంటాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అయినా వాటిని అధిగమించి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చాలా వరకు అమలు చేశామని ఇప్పుడు బస్ పథకాన్ని అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం అమలు విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఎక్కడా ఎవరూ అసంతృప్తి లేకుండా పక్కా ప్రణాళికతో అమలు చేయబోతున్నట్టు తెలిపారు. ఉచిత బస్ హామీ అమలు అయితే రద్దీ పెరుగుతుందని అందుకు తగ్గట్టు బస్‌లు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరం అయితే అద్దెకు తీసుకోవాలని సూచించారు.

ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

పరిశీలనకు సీఎం ఆదేశాలు?

బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి" అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు. రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు.

ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు.

మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది. ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 90 శాతం మంది మహిళలు ఆర్టీసీ బస్‌లు ఎక్కుతారని చంద్రబాబు అంచనా వేశారు. ఇప్పటికే ఏటా దాదాపు 43కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీల్లో ప్రయాణిస్తున్నారు. ఇప్పుడు పథకం అమలు చేస్తే కచ్చితంగా ఇది 75 కోట్లు దాటుతుందని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ఆర్టీసీని సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఇప్పుడు ఉన్న బస్‌లు అందుకు సరిపోవని అంచనాకు వచ్చారు. కొత్తగా దాదాపు 2500 బస్‌లు కొనుగోలు చేయాల్సి వస్తుందని దీనికి వెయ్యి కోట్లు ఖర్చు అవుతుందని తేల్చారు. ఈ విషయంలో వివిధ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు చంద్రబాబు. వచ్చే వారం సమీక్ష నాటికి వీటిపై సమగ్రంగా దర్యాప్తు చేసి నివేదికతో రావాలని సూచించారు. ఇకపై ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసే బస్‌లు అన్నీ ఈవీలై ఉంటాయన్నారు. ఇప్పుడు ఉన్న బస్‌లను కూడా ఈవీలుగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈవీల కొనుగోలు విషయంలో ఉన్న ప్రతిపాదనలు




పరిశీలించాలన్నారు. బ్యాటరీతో కొనుగోలు చేస్తే ఎంత ఖర్చు అవుతుంది... బ్యాటరీ లేకుండా కొనుగోలు చేస్తే ఎంత ఖర్చు అవుతుందని అనేది కూడా స్టడీ చేయాలని చెప్పుకొచ్చారు.

## గిరిజన మహిళల మిల్లెట్ బిస్కెట్లపై ప్రధాని ప్రస్తావన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయంలో గిరిజన మహిళలు తయారుచేస్తున్న మిలెట్ బిస్కెట్ల గురించి మన్ కీ బాత్ లో ప్రధానమంత్రి మోడీమాట్లాడటం హర్షనీయమని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయంలో 2019 నుంచి నలుగురు మహిళలు ఒక యూనిట్ గా చేరి ఐటీడీఏ ఆర్థిక సహాయంతో సానిటరీ నాప్కిన్స్ మరియు మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్నారు. సానిటరీ నాప్కిన్స్ చాలా కాలం నుంచి తయారుచేసి గిరిజన బాలికల వసతి గృహాలకు పంపిణీ చేస్తున్నారు. గత మూడు నెలల నుంచి మిల్లెట్ బిస్కెట్లను కూడా తయారు చేస్తున్నారు. జొన్నలు రాగులు, కొర్రలు , సామలు, తో బలవర్ధకమైన బిస్కెట్లను తయారు చేసి విక్రయిస్తున్నారు. రామాలయం వద్ద ఏర్పాటుచేసిన గిరిజన స్టాల్లోనూ, ఐటిడిఏ కార్యాలయం గిరిజన మ్యూజియం వద్ద ఏర్పాటుచేసిన స్టాల్స్ లోను ఈ బిస్కెట్లను విక్రయిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సూపర్ మార్కెట్లలోనూ అన్ని షాపింగ్ మాల్స్ లోను పెట్టిన విక్రయించేలా తయారుచేసి ముందుకు తీసుకు వెళ్తామని ఐటీడీఏ పీవో తెలిపారు. భద్రాచలంలోని గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లపై ప్రధానమంత్రి మోడీ మాట్లాడడం చాలా సంతోషమని అన్నారు. గిరిజన మహిళలకు ఉపాధి కోసం ఇప్పటివరకు 30 లక్షలకు పైగా ఆర్థిక సహాయం ఐటిడిఏ లోన్ ద్వారా అందించిందని తెలిపారు.

=========================

# సున్నం చెరువు అక్రమణలను తొలగంచిన హైడ్రా

హైదరాబాద్

మాదాపూర్ సున్నం చెరువు వద్ద ఆక్రమణలను హైడ్రా అధికారులు హైడ్రా అధికారులు తొలగంచారు. గతంలో కుడా సున్నం చెరువు ఎఫ్టీఎల్ , ,బఫర్ జోన్ వేలిసిన అక్రమ నిర్మాణాలు కుల్చివేసారు.

తరువాత సున్నం చేరువు సుందరికరణ పనులను చేపట్టారు. సున్నం చేరువు సమిపంలో వ్యాపారులు బోర్లు వేసి ట్యాంకర్ ల ద్వారా నిటిని తోడుతున్నారు.

సోమవారం ఉదయం 5:30 గంటల నుంచి భారీ పోలీస్ బందోబస్తు మధ్య సున్నం చేరువు బఫర్ జోన్ లో వున్న వాటర్ బోర్లు గుడిసేలు తోలగించారు. ..

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

అన్నమయ్య

కురబలకోట మండలం చెన్నామ్రరిమిట్ట వద్ద భారీ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని లారీ, టెంపో ట్రావెలర్ ను ఢీ కొంది. బాధితులు తిరుమల నుంచీ ఉదయం మూడు గంటలకు కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి కి బయలుదేరారు. బాగేపల్లి కి చెందిన మూడు కుటుంబాలు తిరుమల దర్శన అనంతరం తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. టెంపుల్లో ప్రయాణిస్తున్న 14 మందిలో ఘటనా స్థలంలోనే చరణ్, మేఘర్ష్, శ్రావణి అక్కడికక్కడే మృతి చెందారు. మిగతావారికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి స్థానికులు తరలించారు. ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జూలై 2న కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

కుప్పం

సీఎం చంద్రబాబు జూలై 2 న కుప్పంలో పర్యటిస్తారు. మంగళవారం సాయంత్రం 6:00 గంటలకు కుప్పం చేరుకుంటారు. శాంతిపురం మండలంలోని తిమ్మరాజుపల్లిలో బుధవారం ఉదయం 8:00 గంటల నుండి డోర్ టూ డోర్ క్యాంపెయిన్ లో పాల్గొంటారు.

10:55 గంటలకు తుమిసి వద్దనున్న ఏపీ మోడల్ స్కూల్ వద్ద పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:00 గం.కు కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో టాటా డిఐఎన్సి సెంటర్ ను ప్రారంభిస్తారు.

4:20 గం.కు శాంతిపురం మండలంలోని తుమ్మిసి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకొని, తిరుగుప్రయాణం అవుతారు.

# వారం రోజుల్లో వారాహి అమ్మవారి ఆలయాన్ని నిర్మించాలి

తిరుపతి

తిరుచానూరు వద్ద గుర్తు తెలియని దుండగులు కొద్దిరోజులు క్రితం ద్వసీసం చేసిన ఆది వారాహి అమ్మవారి ఆలయాన్ని బీసీవై అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ సోమవారం ఉదయం పరిశీలించారు. తరువాత అయన మాట్లాడుతూ ఇసుక దోపిడీకి అమ్మవారి ఆలయం అడ్డుగా ఉందని ద్వసీసం చేశారు. ఈ దుశ్చర్య పై చర్యలు తీసుకోకపోవడంతో మరో రెండు రోజుల తర్వాత నాగలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేశారు. హిందు ఆలయాలు, హిందు ధర్మం, హినీదువు పండుగల పై దాడులు జరుగుతున్నాయి. వారాహి దేవాలయ నిర్మాణానికి అనుమతులు ఇచ్చి,ప్రభుత్వమే ఆలయం నిర్మాణానికి పూనుకోవాలి. ఈ వివాదానికి కారణము అయిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి వారం రోజుల్లో గడువు ఇస్తున్నాం. స్పందించకుంటే ఉద్యమిస్తామని అన్నారు.

# స్థంభానికి ఢీకొట్టిన కారు..ఒకరు మృతి

హైదరాబాద్

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో వచ్చిన కారు ఉషా ఫ్యాన్ కంపెనీ ముందు గల స్తంభానికి ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తుల్లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి ముస్తాక్(19) అనే యువకుడుగా గుర్తించారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# తొమ్మిది కార్లు ఢీ.. ప్రయాణికులకు స్వల్ప గాయాలు

రంగారెడ్డిశంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్డు పై రోడ్డు ప్రమాదం జరిగింది.ఆర్ధరాత్రి చెన్నమ్మ హోటల్ సమిపంలో ఒకదానికి ఒకటి కారు ఢీ కొట్టాయి. వరుసగా 9 కార్ల ఢీ కొనడంతో వాహనాలు . పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. కార్లలో ప్రమాణిస్తున్న ప్రయాణీకులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ముందుగా ఒక కారు డ్రైవర్ మితిమీరిన వేగం తో దూసుకొని వచ్చి సడన్ గా బ్రేక్ కొట్టాడు. దాంతో కారు కంట్రోల్ తప్పి వరుసగా తొమ్మిది కారులు ఢీ కొన్నారు. ఘటనతొఓ రెండు కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. ఓఆర్ఆర్ సిబ్బంది తో పాటు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేసారు.

# తిరుమలలో ప్రధానమంత్రి ఈ-బస్ సేవా

తిరుమల జూన్ 30

తిరుమల శ్రీనివానుడని రోజుకు వేల మంది దర్శించుకుంటారు. ఇలా వస్తున్న వాళ్ల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇలా భారీగా భక్తులు తరలి వస్తున్న టైంలో వివిధ ప్రమాదాలు జరుగుతున్నాయి. తొక్కిసలాట, రోడ్డు ప్రమాదాలు, జంతువుల దాడి, అనారోగ్య కారణాలు ఇలా చాలా ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇకపై తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వారికి బీమా సౌకర్యం కల్పించాలని టీటీడీ ప్రయత్నిస్తోంది. తిరుమలేశుడి దర్శనం కోసం రోజుకు 70వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వస్తుంటారు. వీరి సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం చాలా సౌకర్యాలు కల్పిస్తుంది. కొండపైకి చేరినప్పటి నుంచి మళ్లీ దర్శనం చేసుకొని తిరిగి వెళ్లే వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతోంది. ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ కొన్నింటిని నియంత్రించలేని పరిస్థితి నెలకొని ఉంటుంది. అందుకే అలాంటి దుర్ఘటనలు జరిగి భక్తులు మరణిస్తే వారికి మూడు లక్షల వరకు పరిహారం ఇస్తున్నారు. దీనికి బదులు మరిన్ని సౌకర్యాలతో బీమా ఫెసిలిటీ కల్పిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తోంది టీటీడీ. అలిపిరిలో భక్తులు మొదలైనప్పటి నుంచి స్వామిని దర్శించుకొని మళ్లీ తిరిగి అలిపిరి చేరుకునే వరకు బీమా వెసులుబాటు కల్పించాలని చూస్తోంది టీటీడీ. టికెట్లు తీసుకున్నప్పుడే ఈ బీమా ఆయా భక్తుల పేరున వచ్చేలా ప్రయత్నాలు చేస్తోంది. సర్వదర్శనం టికెట్లు తీసుకున్న వారిని ఏం చేయాలనే ఆలోచన చేస్తోంది. దీనిపై బీమా సంస్థలతో మాట్లాడుతున్నట్టు సమాచారం. మోరవైపు తిరుమలను పూర్తిగా కాలుష్యరహితంగా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇకపై పూర్తిగా ఈవీలనే నడపాలని నిర్ణయించారు. తిరుమలలో దాదాపు 50కిపైగా ఎలక్ట్రిక్ బస్‌లు తిరుగుతున్నాయి. మరో 350 బస్‌లు అందుబాటులోకి తీసుకురావడానికి యత్నిస్తున్నారు. వీటిని విడతల వారీగా ప్రవేశపెట్టనున్నారు. ప్రధానమంత్రి ఈ-బస్ సేవా పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం 750 ఈవీలను కేటాయించింది. వాటిలో 50 బస్‌లను ప్రభుత్వం టీటీడీకి ఇచ్చింది. ఇవి కాకుండా మరో 300 మంజూరు చేయాలని కేంద్రంతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పుడున్న బస్‌లు, భవిష్యత్‌లో వచ్చే 300 బస్‌ల కోసం ఛార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్నారు. అన్ని బస్‌లకు కలిపి ఒక చోట డిపో ఏర్పాటుకు రెడీ అవుతున్నారు. ఇంతలో మంగళం డిపోలో ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నారు.

===============

# ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ ఎవరు.. మళ్లీ ఆమెకే పగ్గాలు

విజయవాడ జూన్ 30

ఏకంగా 14 రాష్ట్రాలకు బీజేపీ కొత్త అధ్యక్షులను ఎన్నుకునేందుకు అంతా సిద్ధమైంది. అందులో భాగంగా జూలై 1న ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక కూడా జరగనుంది. ఈ సారి రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి రేసులో పలువురు ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు పీవీ మాధవ్, యువనేతగా పేరు తెచ్చుకున్న విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీ తరఫున పోరాటాల్లో గుర్తింపు తెచ్చుకున్న జయప్రకాశ్ నారాయణ్ వంటి నేతల పేర్లు అధ్యక్ష రేసులో వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న పురంధేశ్వరికి మరోసారి అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన కూడా పార్టీ అధిష్టానంలో చర్చకు వచ్చిందట. ఆమె పదవీకాలంలో పార్టీ ఓటు బ్యాంక్ క్రమంగా పెరిగిందన్న వాదన ఉంది.అధ్యక్ష ఎన్నిక కేవలం ఒక నాయకుడి ఎంపికకే పరిమితం కాదు. దీని వెనుక పార్టీ వ్యూహాత్మకంగా సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వేరువేరు సామాజిక వర్గాల ప్రాతినిధ్యం బలోపేతం చేసేందుకు బీజేపీ శ్రద్ధ చూపుతోంది. కాపు, వెలమ, బీసీ, రెడ్డి, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన నేతల పరస్పర మద్దతు వంటి అంశాలపై కేంద్ర నాయకత్వం లోతుగా విశ్లేషిస్తోంది. రాష్ట్రంలో పార్టీ స్థిరత్వానికి, బలోపేతం దిశగా అధ్యక్ష ఎంపిక కీలకంగా మారింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, ఆపై జరిగే 2029 అసెంబ్లీ ఎన్నికల దిశగా పార్టీని నడిపించే నేతను ప్రెసిడెంట్‌గా ఎన్నుకునే అవకాశం ఉంది.దగ్గుబాటి పురంధేశ్వరినే తిరిగి కొనసాగిస్తారని అంటున్నారు. ఆమె 2023 జూలైలో బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ నియమావళి ప్రకారం రెండేళ్ల పాటు అధ్యక్ష పదవిలో ఉంటారు. అయితే మరో రెండేళ్ళ పాటు కూడా వారికి ఛాన్స్ వరుసగా ఇవ్వొచ్చు. అలా పురంధేశ్వరినే మళ్ళీ ప్రెసిడెంట్ చేయాలని పార్టీ కేంద్ర నాయకత్వం ఆసక్తిగా ఉందని అంటున్నారు. పురంధేశ్వరి 2023లో బాధ్యతలు స్వీకరించాక గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ ఏకంగా ఎనిమిది ఎమ్మెల్యేలు, మూడు ఎంపీ సీట్లు గెలిచింది. ఇక ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో వచ్చింది. దాంతో ఇద్దరు ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్ళారుపురంధేశ్వరి బలమైన సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకులు కావడంతో పాటు నాన్ కాంట్రవర్సీ లీడర్. ఇక కేంద్రమంత్రిగా పనిచేసిన పురందేశ్వరి ఎన్టీఆర్ కుమార్తె. ఆ ఇమేజ్ కూడా ఆమెకు ఉంది. ఏపీలో కూటమి పార్టీల మధ్య మంచి సయోధ్య ఉంది. దానిని అలా కొనసాగించేలా ఆమె చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆమె కంటే బెటర్ ఆప్షన్ ఎవరున్నారన్న చర్చ కూడా ఉంది.వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. దాంతో పొత్తుల వంటి వాటి విషయంలో టీడీపీతో కోఆర్డినేట్ చేసుకోవాలంటే ఆమె అధ్యక్షురాలిగా ఉండటమే బెటర్ అని ఆలోచిస్తున్నారు. ఆమెను కాదని ఎవరిని తెచ్చినా మళ్లీ కొత్తగా ఉంటుందని పైగా టీడీపీతో కలసి పనిచేసే విషయంలో ఎలా ఉంటుందో అన్న చర్చ కూడా ఉంది. ఇక ఏపీలోని కూటమి పార్టీలు కూడా ఆమె అధ్యక్షురాలిగా ఉండటం పట్ల సంతృప్తిగానే ఉన్నాయంటున్నాయి. ఇలా అనేక రకాలైన ఈక్వేషన్స్‌తో ఆమెకే మళ్లీ ఛాన్స్ దక్కొచ్చన్న టాక్ వినిపిస్తోంది. మళ్లీ చిన్నమ్మకే అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తారా..కొత్త నేతకు అవకాశం ఇస్తారా అనేది చూడాలి.

# ధర్మాన దర్శన భాగ్యం ఎప్పుడో

శ్రీకాకుళం, జూన్ 30

వైసీపీ ఓటమి తర్వాత ధర్మాన పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిపోవడం చర్చనీయాంశమవుతోంది. ఏడాదిగా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడా ఆయన కనిపించడం లేదు. బయటి జనానికే కాదు చివరికి వైసీపీ ముఖ్య నాయకులకు కూడా ధర్మాన దర్శన భాగ్యం దక్కడం లేదట. అయితే కొత్త ప్రభుత్వానికి కాస్త టైం ఇవ్వాలి, ప్రతి అంశంలో విమర్శలు చేయకూడదని మొదట్లో ధర్మాన చెప్పడంతో క్యాడర్, లీడర్లు కూడా కరెక్టే కదా అనుకున్నారట. కానీ ఏడాది అయినా నో కామెంట్ అంటూ సైలెంట్ మోడ్‌లో ఉండటంతో ఆయన మదిలో ఏముందో అర్థం కాక క్యాడర్ అయోమయంలో ఉందట.ప్రతిపక్షంలోకి వచ్చాక ఇప్పటి వరకు వైసీపీ అధిష్టానం పిలుపునిచ్చిన ఏ ఒక్క కార్యక్రమంలోనూ పాల్గొనలేదు ధర్మాన. దీంతో క్యాడర్‌కు రాంగ్ సిగ్నల్స్ వెళ్తున్నాయట. ఎన్నో ఎత్తు పల్లాలు చూసిన నాయకుడు ఇప్పుడు ఇలా ఎందుకు ఉన్నారంటూ అటు పొలిటికల్ సర్కిల్స్‌లో కూడా చర్చ నడుస్తోందట. ఎన్నికలకు ముందే రాజకీయాలపై ఆసక్తి పోయిందని మాట్లాడటం, ప్రభుత్వం మారి ఏడాది గడిచినా ఎవరికీ అందుబాటులో లేకుండా, ఏం చేయాలనుకుంటున్నారో చెప్పకుండా ఉండటం క్యాడర్‌కు నచ్చడం లేదట.ఆయన మౌనం ఇంకెన్నాళ్లో, అసలు ఆయన పార్టీలో ఉంటారో లేదో తెలియటం లేదట. అయితే ధర్మాన ప్రసాదరావు అంటే వయసులో పెద్దవారు. ఏజ్ సహకరించకపోవచ్చు. కనీసం ఆయన కుమారుడు రామ్‌మనోహర్ అయినా బయటకు రాకపోవడంతో..వాళ్ళు జనసేనలోకి వెళ్తారన్న ప్రచారం ఊపందుకుందట. పైగా ఆ వార్తలను ఖండించకపోవడం చూస్తుంటే ఎక్కడో తేడా కొడుతున్నట్టు అనిపిస్తోందంటున్నాయి శ్రీకాకుళం వైసీపీ శ్రేణులు.ధర్మాన ప్రసాదరావు జనసేనలో చేరుతున్నారని ప్రచారం సాగుతోంది. అంతకముందు టీడీపీలోకి వెళ్తారని ప్రచారం సాగింది. దానికి కారణం ఆయన వైసీపీతో అంటీముట్టనట్టుగా ఉండటమేనని అంటున్నారు. శ్రీకాకుళం అసెంబ్లీ సీటు టీడీపీకి అనుకూలంగా ఉంటూ వస్తోంది. టీడీపీ పుట్టాక 10 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే అందులో ఏడు సార్లు టీడీపీయే శ్రీకాకుళం సీటును గెలుచుకుంది.దాంతో పాటు అక్కడ కూటమి బలంగా ఉంది. ఈ క్రమంలో వైసీపీ బలహీనంగా కనిపిస్తోందని అంటున్నారు. అందుకే ఆయన కుమారుడు ఫ్యూచర్ కోసం ధర్మాన ఆలోచిస్తున్నారని ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ మారుతారన్న ప్రచారంపై కూడా ధర్మాన కలత చెందుతున్నారట. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం వైసీపీలోనే ఉంటానని సన్నిహితులతో చెబుతున్నారట. అయితే ప్రజెంట్ పాలిటిక్స్‌లో కొనసాగడం ఆయనకు ఇష్టం లేదని అంటున్నారు. నాలుగు దశాబ్దాలకు పైచిలుకు రాజకీయ జీవితం చూసిన ఆయన ఇక తాను రెస్ట్ తీసుకుందామని ఆలోచిస్తున్నారట. అయితే పార్టీ మారుతారన్న ప్రచారంపై పెద్దాయన నొచ్చుకున్నారని చెప్తున్నారు ఆయన అనుచరులు. సేమ్‌టైమ్ కుమారుడి పొలిటికల్ ఎంట్రీపైనే ఫోకస్ పెట్టారంటున్నారు. అయితే ధర్మాన తనయుడు వైసీపీలోనే ఉంటారా లేక తనకు నచ్చిన పార్టీని ఎంచుకుంటారా అన్నదే వేచి చూడాలి.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్నం..బంగాళాఖాతం లో అల్పపీడనం ఏర్పడింది.ఇది రాబోయే రెండు రోజుల్లో ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్ వైపు ప్రయాణించే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది.దక్షిణ రాజస్థాన్, ఉత్తర గుజరాత్ మీదుగా ఉన్న ఉపరితల ఆవ ర్తనం నుంచి బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం వరకు ద్రోణి కొనసాగుతోందని వివరించింది.వీటి ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.దక్షిణ కోస్తా, రాయలసీమల్లో వేడి, తేమ, అసౌకర్యవైన వాతావరణం నెలకొంటుందని పేర్కొంది.అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం ఆదివారం బలహీనపడింది.ఉత్తర అండమాన్ సముద్రంలో తాజాగా మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు ఐ ఎం డి తెలిపింది..

## నెల్లూరు జిల్లాలో జంట హత్యలు

నెల్లూరు నెల్లూరు జిల్లా దుత్తలూరు ఏసీ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి జంట హత్యలు కలకలం రేపింది. మద్యం మత్తులో భార్య వెంకాయమ్మపై కత్తితో భర్త వెంగయ్య విచక్షణా రహితంగా దాడి చేశారు. దాడిని అడ్డుకునేందుకు యత్నించిన అత్త జయమ్మ (60), మామ కల్లయ్య (65) లను కత్తితో నరకడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

# రంగంలోకి ఎన్ ఐఏ

విజయనగరం, జూన్ 30

ఏపీలో ఉగ్ర మూలాలు ఆ మధ్యన ప్రకంపనలు సృష్టించాయి. విజయనగరంలో ఉగ్ర కదలికలు రావడం కుదిపేసింది. సిరాజ్ వుర్ రెహమాన్, సయ్యద్ సమీర్ అనే ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో రెహమాన్ విజయనగరానికి చెందిన వ్యక్తిగా.. సమీర్ హైదరాబాద్ బోయగూడ కు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. వీరిద్దరూ ఉగ్రవాద కుట్రలో పాల్గొన్నట్లు పోలీసులు నిర్ధారించారు. సోషల్ మీడియా ద్వారా వీరిద్దరూ పరిచయం అయినట్టు గుర్తించారు. ఉగ్రవాద భావజాలంతో ప్రభావితమై.. దేశవ్యాప్తంగా బాంబు పేలుళ్లకు కుట్రపన్నారని తేల్చారు. ఈ క్రమంలోనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ కేసును సీరియస్ గా తీసుకుంది. జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ ఘటన చర్చకు దారితీసింది.ఈ ఏడాది మే 16న ఉగ్రవాద అనుమానిత చర్యలతో వీరిద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో హాజరు పరిచారు. అటు తరువాత కోర్టు అనుమతితో వారిని వారం రోజులపాటు కస్టడీలోకి తీసుకొని ఔఎం, యాంటీ బాంబు స్క్వాడ్, ఇతర టెర్రరిస్ట్ నిరోధక విభాగాలు కలిపి వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టాయి. విచారణ అనంతరం కోర్టు మరోసారి రిమాండ్ విధించడంతో విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. సిరాజ్ విజయనగరం జిల్లాకు చెందిన యువకుడు. అయితే సమీర్ తో కలిపి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు సమాచారం. వీరికి ఎప్పటికప్పుడు ఇమ్రాన్ అనే హ్యాండ్లర్ ఆదేశాలు ఇస్తుంటాడు. ప్రస్తుతం ఆయన సౌదీ అరేబియాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇమ్రాన్ పంపిన డబ్బుతోనే సిరాజ్ పేలుడు పదార్థాలను ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసేవాడు. విశాఖలోని రంపచోడవరం అడవిలో డమ్మీ బ్లాస్ట్ నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది. సిరాజ్ ఇంట్లో నైట్రేట్, సల్ఫర్, అల్యూమినియం వంటి పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఇందులో అరెస్ట్ అయిన విజయనగరం యువకుడు సిరాజ్ తండ్రి తో పాటు సోదరుడు పోలీస్ శాఖ లోనే పనిచేస్తున్నారు. సిరాజ్ బీటెక్ వరకు చదువుకున్నాడు. ప్రేరేపిత ఉగ్రవాదం వైపు అడుగులు వేశాడు. దేశవ్యాప్తంగా ఆరుగురు సభ్యులతో వీరి బృందం ఏర్పాటైనట్లు తెలుస్తోంది. ఎంతవరకు వీరిచ్చిన సమాచారం ఆధారంగా హైదరాబాద్, చెన్నై, ముంబై, ఢిల్లీలో నేషనల్ ఇన్విస్టిగేషన్ అధికారులు పెద్ద ఎత్తున దాడులు జరిపారు. 20 మంది వరకు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు వెనుక ఉన్న అంతర్జాతీయ ఉగ్ర సంబంధాలను అన్వేషిస్తుంది కేంద్ర దర్యాప్తు సంస్థ. ఇప్పటివరకు సేకరించిన ఆధారాలతో కేసులు మరింత లోతుగా దర్యాప్తు అవసరమని భావించిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ.. అధికారికంగా కేసును ఔఎం కు బదిలీ చేసింది.

# సున్నం చెరువు అక్రమణలను తొలగంచిన హైడ్రా

హైదరాబాద్

మాదాపూర్ సున్నం చెరువు వద్ద ఆక్రమణలను హైడ్రా అధికారులు హైడ్రా అధికారులు తొలగంచారు. గతంలో కుడా సున్నం చెరువు ఎఫ్టీఎల్ , ,బఫర్ జోన్ వేలిసిన అక్రమ నిర్మాణాలు కుల్చివేసారు.

తరువాత సున్నం చేరువు సుందరికరణ పనులను చేపట్టారు. సున్నం చేరువు సమిపంలో వ్యాపారులు బోర్లు వేసి ట్యాంకర్ ల ద్వారా నిటిని తోడుతున్నారు.

సోమవారం ఉదయం 5:30 గంటల నుంచి భారీ పోలీస్ బందోబస్తు మధ్య సున్నం చేరువు బఫర్ జోన్ లో వున్న వాటర్ బోర్లు గుడిసేలు తోలగించారు. ..

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

అన్నమయ్య

కురబలకోట మండలం చెన్నామ్రరిమిట్ట వద్ద భారీ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని లారీ, టెంపో ట్రావెలర్ ను ఢీ కొంది. బాధితులు తిరుమల నుంచీ ఉదయం మూడు గంటలకు కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి కి బయలుదేరారు. బాగేపల్లి కి చెందిన మూడు కుటుంబాలు తిరుమల దర్శన అనంతరం తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. టెంపుల్లో ప్రయాణిస్తున్న 14 మందిలో ఘటనా స్థలంలోనే చరణ్, మేఘర్ష్, శ్రావణి అక్కడికక్కడే మృతి చెందారు. మిగతావారికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి స్థానికులు తరలించారు. ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జూలై 2న కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

కుప్పంసీఎం చంద్రబాబు జూలై 2 న కుప్పంలో పర్యటిస్తారు. మంగళవారం సాయంత్రం 6:00 గంటలకు కుప్పం చేరుకుంటారు. శాంతిపురం మండలంలోని తిమ్మరాజుపల్లిలో బుధవారం ఉదయం 8:00 గంటల నుండి డోర్ టూ డోర్ క్యాంపెయిన్ లో పాల్గొంటారు.

10:55 గంటలకు తుమిసి వద్దనున్న ఏపీ మోడల్ స్కూల్ వద్ద పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:00 గం.కు కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో టాటా డిఐఎన్సి సెంటర్ ను ప్రారంభిస్తారు.

4:20 గం.కు శాంతిపురం మండలంలోని తుమ్మిసి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకొని, తిరుగుప్రయాణం అవుతారు.

# దేశంలో డిజిటల్ హైవే,...

న్యూఢిల్లీ, జూన్ 30,

దేశంలో జాతీయ రహదారులు రోజురోజుకూ అత్యాధునికంగా మారిపోతున్నాయి. దీంతో నేషనల్ హైవేలపై వాహనాలు రయ్యిమంటూ దూసుకెళ్తున్నాయి. సుదూర ప్రాంతాలకు రోడ్లు విస్తరించడమమే కాకుండా.. విశాలంగా నిర్మిస్తున్నారు. అదే సమయంలో.. భవిష్యత్‌లో నేషనల్ హైవేలు మరింత స్మార్ట్‌గా మారిపోనున్నాయి. తాజాగా ఢిల్లీ-గురుగ్రామ్‌ను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే అత్యాధునిక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది సక్సెస్ అయితే.. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని నేషనల్ హైవేలపై అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. ఇక ఈ ఢిల్లీ గురుగ్రామ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే ఇప్పుడు దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ హైవేగా మారిపోయింది.

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా-ఎన్‌హెచ్‌ఏఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను రూపొందించారు. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ ఈ కొత్త సిస్టమ్‌ను అభివృద్ధి చేయగా.. దాని అమలు బాధ్యతలను ఎన్‌హెచ్‌ఏఐ పర్యవేక్షిస్తోంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు.. ఎన్‌హెచ్-48పై 28 కిలోమీటర్ల మేర అత్యాధునిక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. మొత్తంగా 56.46 కిలోమీటర్ల మేర రహదారిపై ఈ ఏఐ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేగా గుర్తింపు పొందింది. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల గుర్తింపు కోసం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశంఢిల్లీ-గురుగ్రామ్‌ను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ంఎ సాయంతో పనిచేసే అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది.నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఎటీఎంఎస్ రూపుదిద్దుకుంది. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ దీన్ని అభివృద్ధి చేసింది. దీన్ని అమలు చేసే బాధ్యత చూస్తుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు జాతీయ రహదారి-48పై 28 కిలోమీటర్ల మేర అత్యాధునిక నిఘా వ్యవస్థను జోడించారు. మొత్తంగా 56.46 కిలోమీటర్ల మేర రహదారిపై ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. తద్వారా దేశంలోనే తొలిసారిగా ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ రహదారి గుర్తింపు పొందింది. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల గుర్తింపు ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం. ఈ ఎఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్‌తో పనిచేసే డిజిటల్ హైవే..ఎలా పనిచేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..సీట్ బెల్ట్ పెట్టుకోకపోతే కెమెరా కళ్లు పసిగడతాయి. ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించిన వేగం లాంటి.. 14 రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలు పసిగట్టే ఈ వ్యవస్థకు ఔఎఅ ఈ-చలాన్ పోర్టల్‌తో అనుసంధానం చేశారు. ఉల్లంఘన జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం వెళ్తుంది. -హైవేపై కిలోమీటర్‌కి 1చొప్పున 110 హై రిజల్యూషన్ ఖుజి కెమెరాల ఏర్పాటు చేశారు. స్మార్ట్ హైవేపై 24/7 నిఘా నేత్రం ఉంటుంది. 5 రకాల వ్యవస్థలు ఉంటాయి. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల వీడియోల చిత్రీకరణ.. వాహన వేగం, సైన్‌బోర్డులు, సెంట్రల్ కంట్రోల్ రూమ్ ఉంటాయిఇందులోని కమాండ్ సెంటర్ అనేది డిజిటల్ బ్రెయిన్‌గా వ్యవహరిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక, జాతీయ రహదారి సిబ్బందికి సమాచారం అందిస్తుంది. దట్టమైన పొగమంచు ఏర్పడడం, రహదారిపై అడ్డంకులు ఏర్పడినప్పుడు, రహదారులపైకి జంతువులు ప్రవేశించినప్పుడు సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేస్తుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై అమలు చేసిన ఈ ఆటోమేటెడ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై అమలు చేయాలని కేంద్రం యోచిస్తోంది. అదే జరిగితే మన జాతీయ రహదారులు మరింత ఆధునికతను సంతరించుకోనున్నాయి.

# 8 గంటల ముందే రైల్వే చార్ట్

న్యూఢిల్లీ, జూన్ 30,

రైలు ప్రయాణీకులకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు భారతీయ రైల్వే శాఖ కీలక మార్పులు తీసుకురానుంది. రైలు బయలుదేరడానికి 8 గంటల ముందే చార్ట్‌ను సిద్ధం చేసేలా కొత్త సంస్కరణలు తీసుకురానుంది. అంతేకాకుండా అధునాతన రిజర్వేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టనుంది. వీటి వల్ల వెయిట్‌లిస్ట్ టికెట్లు ఉన్న ప్రయాణికులకు తమ టికెట్ స్టేటస్ గురించి ముందుగానే స్పష్టత వస్తుంది. తత్కాల్ టికెట్లకు ఆధార్ తప్పనిసరి చేస్తూ, టికెట్ బుకింగ్‌లో అక్రమాలను అరికట్టడానికి కూడా రైల్వే శాఖ చర్యలు తీసుకుంటోంది.రైలు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, ప్రయాణికులకు అనవసరమైన ఆందోళనను తగ్గించడానికి భారతీయ రైల్వే శాఖ కీలక సంస్కరణలను అమలు చేయనుంది. ఇందులో భాగంగా రైలు బయలుదేరడానికి 8 గంటల ముందే ప్రయాణికుల చార్ట్‌ను సిద్ధం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. ఈ మార్పులు అమలులోకి వస్తే, వెయిట్‌లిస్ట్ టికెట్లు ఉన్న ప్రయాణికులకు తమ టికెట్ స్టేటస్ గురించి ముందుగానే స్పష్టత లభిస్తుంది.కొత్త ప్రతిపాదనలు అమలైతే.. మధ్యాహ్నం 2 గంటల లోపు బయలుదేరే రైళ్ల కోసం చార్టును అంతకుముందు రోజు రాత్రి 9 గంటలకే తయారు చేస్తారు. దీంతో రిజర్వేషన్ కన్ఫర్మ్ కాని ప్రయాణికులు ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవడానికి, లేదా స్టేషన్‌కు వెళ్లాలా వద్దా అని నిర్ణయించుకోవడానికి తగినంత సమయం దొరుకుతుంది. ప్రస్తుతం రైలు బయలుదేరడానికి కేవలం 4 గంటల ముందు మాత్రమే చార్ట్ సిద్ధం చేస్తున్నారు. ఈ కొత్త పద్ధతి వల్ల మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు, శివారు ప్రాంతాల నుంచి స్టేషన్లకు చేరుకోవాల్సిన వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని రైల్వే బోర్డు పేర్కొంది.ముందస్తు చార్టుల తయారీతో పాటు, రైల్వేశాఖ అధునాతన ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ ను 2025 డిసెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కృషి చేస్తోంది. ఈ ప్రాజెక్టును సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సంస్థ అమలు చేయనుంది. ఈ నూతన వ్యవస్థ అమలులోకి వస్తే ఈ కింది ప్రయోజనాలు చేకూరుతాయి.వేగవంతమైన బుకింగ్: ప్రస్తుతం నిమిషానికి 32,000 టికెట్లు బుక్ చేయగలిగే సామర్థ్యం ఉంది. కొత్త వ్యవస్థతో నిమిషానికి 1.5 లక్షలకు పైగా టికెట్లు బుక్ చేసేలా ఐదు రెట్లు పెరుగుతుంది. ఇక ఇది కొత్త వ్యవస్థ అమలైతే టికెట్ ఎంక్వైరీ సామర్థ్యం నిమిషానికి 4 లక్షల నుంచి 40 లక్షలకు పైగా పెరగనుంది. దీంతో లక్షలాది మంది ప్రయాణికులకు రియల్-టైమ్ బుకింగ్ సమాచారం అందుబాటులోకి వస్తుంది.ఇదిలా ఉండగా.. ఈ ప్రతిపాదనకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆమోదం తెలిపారని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దశలవారీగా దీన్ని అమలు చేయాలని ఆదేశించినట్లు రైల్వే బోర్డు తెలిపింది. అయితే, ట్రైన్ బయలుదేరే 5 గంటల ముందు కూడా బుక్ చేసుకునే వారు ఉంటారు. అలాంటి వారికి మాత్రం ఇది బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి.మరో ముఖ్యమైన మార్పులో భాగంగా 1 జులై 2025 నుంచి ఆధార్ అథెంటికేషన్ పూర్తి చేసుకున్న వారికి మాత్రమే తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం లభిస్తుంది. టికెట్ల బుకింగ్‌లో జరిగే అక్రమాలను అరికట్టడమే ఈ నిబంధన ప్రధాన ఉద్దేశ్యం. అంతేకాకుండా, జులై నెలాఖరు నుంచి టికెట్ బుకింగ్ సమయంలో ఆధార్ ఓటీపీని కూడా ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఈ చర్యలన్నీ రైల్వే సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చడంలో దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆ 62 వేల వాహనాలకు నో పెట్రోల్

న్యూఢిల్లీ, జూన్ 30, (న్యూస్ పల్స్)

పాత వాహనాలు ఉన్న యజమానులకు ఇదో బ్యాడ్ న్యూస్. ఇది వరకే ఈ బ్యాడ్ న్యూస్ ని కేంద్రం ప్రకటించినా, మధ్యలో మనసు మార్చుకుంటుందేమో అని అనుకున్నారంతా. కానీ అలాంటిదేమీ లేదు. జులై-1 నుంచి పాతవాహనాలున్న యజమానులకు కష్టాలు మొదలైనట్టే. ఎందుకంటే వాటికి పెట్రోల్, డీజిల్ పోయొద్దని బంకుల యజమానులకు ఆదేశాలు జారీ అయ్యాయి. జులై-1 నుంచి అవి కచ్చితంగా అమలు కావాల్సిందేనని తేల్చి చెప్పింది కేంద్రం. దీంతో హడావిడి మొదలైంది. పాత వాహనం అంటే ఏంటి..? కొత్త వాహనం అంటే సీల్డ్ బండి, మరి పాత వాహనం అంటే..? ఎన్నాళ్ల పాతవాహనం, ఎన్ని కిలోమీటర్లు తిరిగిన వాహనం. ఇక్కడ పాత వాహనానికి రెండు అర్థాలు చెప్పింది కేంద్రం. డీజిల్ వాహనం అయితే కొని పదేళ్లు దాటి ఉండాలి, పెట్రోల్ వాహనం అయితే పదిహేనేళ్లు అయి ఉండాలి. అలాంటి వాహనాలను పాత వాహనం అంటారని నిర్వచనం ఇచ్చింది. అలాంటి వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపొద్దని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతానికి కార్ల విషయంలోనే ఈ నిబంధనలు అమలు చేయాలని భావిస్తున్నారు. ఢిల్లీలో మాత్రమే.. పాత వాహనాలకు పెట్రోల్, డీజిల్ పోయొద్దనే నిబంధనలు ఢిల్లీలో మాత్రమే అమలులోకి వస్తాయి. జులై-1నుంచి ఈ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. ఢిల్లీలో తీవ్రంగా ఉన్న వాయు కాలుష్యం సమస్యకు చెక్ పెట్టేందుకే ఈ నిబంధనలు తెరపైకి తెస్తున్నారు. ఎలా గుర్తిస్తారు..? ఇలాంటి నిబంధన ఒకటి ఉంది అని తెలిస్తే పెట్రోల్, డీజిల్ కోసం వచ్చే వాహనదారులు కూడా అలర్ట్ గా ఉంటారు. తమ వాహనం జస్ట్ ఏడేళ్ల క్రితం కొన్నది, లేకపోతే ఎనిమిదేళ్ల క్రితం కొన్నది అని చెబుతారు. అయితే ఆ వాహనం అసలు వయసు ఎంత అని నిర్ధారించేందుకు కేంద్రం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. పాత వాహనాలను గుర్తించేందుకు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నేషన్ సిస్టమ్ ని పెట్రోల్ బంకుల్లో ఏర్పాటు చేశారు.




ఢిల్లీల ... ాటు చేసి, ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు.. ఈ కెమెరాలు 3.63 కోట్ల వాహనాలను స్క్రీనింగ్ చేశాయి. వాటిలో 4.90 లక్షల వాహనాలకు లైఫ్ టైమ్ పూర్తయినట్టు తేలింది. ఈ కెమెరాలను వాహనాల డేటాబేస్‌తో అనుసంధానిస్తారు. దీంతో ఇవి పాత వాహనాలను గుర్తిస్తాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలను, పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనాలను కూడా పసిగడతాయి. వెంటనే సిబ్బందిని అలర్ట్ చేస్తాయి. వాహన రిజిస్ట్రేషన్ నెంబర్ తో ఆ వివరాలను మరోసారి క్రాస్ చెక్ చేసుకుని సిబ్బంది.. ఆయా వాహనాలకు పెట్రోల్, డీజిల్ పట్టాలో లేదో నిర్ణయించుకుంటారు. ఢిల్లీలో ఇలాంటి పాతవాహనాలు దాదాపు 62 లక్షలు ఉన్నట్టు గుర్తించారు అధికారులు. జులై-1 నుంచి ఢిల్లీలో ఈ నిబంధనలు అమలులోకి వస్తాయి. అక్టోబర్ 31 నుంచి గుర్గావ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధనగర్, సోనిపట్ ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమలు చేస్తారు. 2026 ఏప్రిల్ 1 నుంచి నేషనల్ కేపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్) పరిధిలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా దీన్ని అమలు చేస్తారు. ఈ నిర్ణయాన్ని కచ్చితంగా, కఠినంగా అమలు చేయడం కోసం, ఢిల్లీ రవాణా శాఖ 100 టీమ్‌లను రంగంలోకి దించింది

## రవాణా శాఖ మంత్రిని కలిసిన వనపర్తి ఎమ్మెల్యే

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, ःఅ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ గౌడ్ ను సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా కలిశారు.వనపర్తి జిల్లా కేంద్రంలో రవాణా శాఖ (ఖీూ) నూతన కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన, వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామ శివారులో రూ 9.50 కోట్లతో జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని నిర్మించేందుకు త్వరలోనే జీవో జారీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీ అర్ యస్ పార్టీ నాయకుని పరామర్శించిన మాజీ మంత్రి.

వనపర్తి చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన,బీ అర్ యస్ నాయకులు విష్ణు గౌడ్ కి నిన్న బైక్ యాక్సిడెంట్స్ అయ్యింది. ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.మాజీ మంత్రి వెంట వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, నాయకులు,ధర్మ నాయక్,డేగ మహేశ్వరరెడ్డి,చిట్యాల రాము, మాజీ ఎంపీటీసీ ధర్మశాస్త్రీ,హర్షవర్ధన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు భగవంతు సింగిల్ విండో డైరెక్టర్ బాలయ్య, సత్యం చారి, ఉప సర్పంచ్ అంజి, గ్రామ మాజీ రైతు సమితి అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి,ఎండి శంషుద్దీన్,బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం లో మొక్కలునాటే కార్యక్రమము

శ్రీశైలం

పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల మొక్కలను నాటబడుతున్నాయి. ఈ వర్షాకాలం ముగిసేలోగా కనీసం 3000 మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించబడ్డాయి.ముఖ్యంగా దేవతా వృక్షాలు, నీడనిచ్చేమొక్కలు, పూలచెట్లు, సుందరీకరణ మొక్కలు ఆయా ప్రదేశాలలో నాటేవిధంగా సమగ్ర విధానాన్ని రూపొందించడం జరిగింది. మొత్తం మొక్కలలో 30% మేర దేవతావృక్షాలు నాటడం జరుగుతుంది. ఈ దేవతా వృక్షాలలో బిల్వం, కదంబం, రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, మేడి, వేప మొదలైన వృక్షాలు నాటబడుతాయి.అదేవిధంగా పలు పార్కింగ్ ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైన చోట్ల నీడనిచ్చే చెట్లు నాటబడుతున్నాయి. వలయరహదారికిరువైపులా కూడా మరిన్ని మొక్కలు నాటడం జరుగుతోంది.ఈ మొక్కలు నాటే కార్యక్రమములో భాగంగా పంచమఠాల చుట్టూ దేవతా మొక్కలు నాటబడుతున్నాయి.

కాగా సోమవారం రోజు (30.06.2025) విభూతిమఠం ప్రాంగణములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు ఉసిరి, జమ్మి, పొగడ, కదంబం, తెల్లమద్ది మొక్కలను నాటడం జరిగింది.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ నాటిన చెట్ల సంరక్షణపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్ళు పోస్తుండాలన్నారు. పంచమఠాల వద్ద మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు దేవతామొక్కల పెంపకం ఎంతో దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమములో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అర్చకులు, ఉద్యానవన అధికారులు జి. ఈశ్వరరెడ్డి, యస్. లోకేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గురు అంతర జిల్లా దొంగల ముఠా అరెస్ట్.

బద్వేలు

ఖచ్చితమైన నమ్మకమైన సమాచారం మేరకు, పంచాయతీ దారులు నందలూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితో, నందలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద ఒకే కుటుంబానికి చెందిన,

ఆవుల సంజీవు,ఆవుల ఈశ్వరమ్మ, ఆవుల ప్రమీల నందలూరు ఎస్ఐ వి.మల్లికార్జున రెడ్డి , రాజంపేట రూరల్ సిఐ బి.వి. రమణ , సీసీఎస్ సిఐ, యం.చంద్రశేఖర్ వారి సిబ్బంది పట్టుకొని తనిఖీ చేయగా, వారి వద్ద నుండి సుమారు 250 గ్రాముల (సుమారు పావు కేజీ) బంగారము (విలువ సుమారు 25,00,000/- రూపాయలు విలువ) 14,000 రూపాయల నగదు స్వాదీన పరచుకోవడం జరిగింది. . వీరిపై 7 కేసులు నమోదు అయినట్లు సీఐ స్పష్టం చేశారు. వీరిని అరెస్టు చేసి నందలూరు పోలీసు స్టేషన్ కేసులోని ముద్దాయిలుగా గుర్తించి, అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుండి సుమారు 250 గ్రాముల (పావు కేజీ) బంగారము (విలువ సుమారు 25,00,000/- లక్షల రూపాయలు విలువ) మరియు 14,000 రూపాయల క్యాష్ సీజ్ చేయడంలో ప్రతిభ కనబరిచిన నందలూరు యస్ఐ.వి.మల్లికార్జున రెడ్డి, నందలూరు సిబ్బందిని, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అభినందించారు.ఈ కేసులో ప్రతిభ కనబరచిన నందలూరు ఎస్ఐ వారి సిబ్బంది పేర్లను రివార్డ్ నిమిత్తం ఎస్పీకి సిఫార్స్ చేసినట్లు సీఐ తెలిపారు

## రిసోర్స్ పర్సన్ లకు ట్యాబులు పంపిణీ

బద్వేలుబద్వేల్ మాజీ శాసనసభ్యురాలు?విజయమ్మ మునిసిపల్?కమిషనర్ నర్సింహారెడ్డి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లో పనిచేసే రిసోర్స్?పర్సన్లు కు సోమవారం ట్యాబ్లెట్లు అందజేశారు.

ఈ ట్యాబ్‌లు డేటా నమోదు, ఫీల్డ్ వర్క్, కార్యక్రమాల సమగ్ర నిర్వహణకు ఉపయోగపడతాయి అని వారు తెలిపారు

## లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

శ్రీశైలం లోక కల్యాణార్థం పంచమఠాలలో సోమవారం ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది.కాగా సోమవారం రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు.ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి.కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి.శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి.

కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి.ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.హరిదాసు, ఉపప్రధానార్చకులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్ట్

ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నారుట్ల చెంచు గిరిజన గ్రామంలో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం మండల కార్యదర్శి కే వెంకటేశం అధ్యక్షతన సమావేశం జరిగింది.అనంతరం ఆ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దోర్నాల శ్రీశైలం జాతీయ రహదారి పక్కన నల్లమల్ల అడవిలో చిన్నారుట్లలో చెంచు గిరిజన గూడెం ఏర్పడి దాదాపు 70 సంవత్సరాల క్రితం అక్కడ చెంచులు నివాసం ఉంటున్నారని, అధికారులు ఇప్పటికి రెండుసార్లు ఈ గూడానికి కరెంటు ప్రపోజల్ పెట్టారని చెప్పినప్పటికీ ఇంతవరకు చినారుట్ల చెంచు గిరిజన గుడానికి కరెంటు కు నోచుకోలేదని చెంచులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే సోలార్ లైట్లు ఉన్న ఆ గూడానికి తాగునీరు వీధిలైట్లో ఉంటాయని సోలార్ పనిచేయకపోతే చెంచు గిరిజన గూడెం లో నివాసం ఉంటున్న చెంచులు వన్య మృగాలకు భయపడి బ్రతకాలి అని వారు వాపోయారు. కనీసం తాగడానికి నీళ్లు సరిగా ఉండట్లేదని ఎప్పుడో నిర్మించుకున్న పాత ఇళ్లల్లో నివాసముంటున్నావని ఎప్పుడు కూలిపోతాయో మాకు తెలియదని భారీగా వర్షాలు కురిసినప్పుడు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. వారు వాపోయారు భూములు ఉన్నప్పటికీ అడవి హక్కుల చట్టం కింద ఉన్నప్పటికీ భూమి పట్టాలు ఇవ్వలేదని.. ఇప్పటికీ ప్రాథమిక హక్కుల్లో భాగంగా రావలసిన ఆధార్ రేషన్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డులు లేవనివారు వాపోయారు. కొంతమందికి పెళ్లిళ్లు ఒకే ఇంట్లో అందరూ కలిసి ఉంటున్నారు. ఇల్లు కారుతున్నాయని వారు తెలిపారు. విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నామని మాకు దోమతెరలు పంపిణీ చేయాలని. ఇల్లు కారకుండా తాత్కాలంగా ప్లాస్టిక్ పట్టాలు ఇవ్వాలని.గ్రామీణ ఉపాధి పని గతంలో ఐటిడిఏ అధికారులు పనిచేస్తే మాకు డబ్బులు వచ్చాయని జనరల్ లో కలపడం వల్ల మాకు కొంతమందికి అకౌంట్లు లేకపోవడంతో ఆ డబ్బులు గ్రామీణ ఉపాధి పని గతంలో ఐటిడిఏ చెంచులకు జరిగేదని అలాగని కొనసాగించాలని వారు కోరారు. భూమి లేని నిరుపేదల చాలామంది ఉన్నావని లేని వారందరికీ ప్రభుత్వం పై దగ్గరలో సాగు భూమి కుటుంబానికి ఇవ్వాలని. మా గూడెంలో 140 కుటుంబాల వారు ఇక్కడే నివసిస్తున్నామని అయితే మా పిల్లలకు ఇక్కడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రెండో తరగతి వరకు ఉన్నాదని అదనంగా ఏడవ తరగతి వరకు పెంచాలని చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలి.బయటికి వెళ్లాలంటే భయంగా ఉందని మా అందరికీ చార్జింగ్ లైట్లు ఇవ్వాలని. ఈ సమస్యలను పరిష్కరించకపోతే చెంచులందరిని కూడగట్టుకుని మా చెంచుల సమస్యల పరిష్కరించేంత వరకు ఐటిడిఏ కార్యాలను ముట్టడిస్తామని చెంచులు చెంచు గిరిజన మహిళలు అధికారులకు హెచ్చరించారు. ఈ సమావేశంలో కొమరం భీమ్ ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం కే గురవయ్య ప్రెసిడెంట్ అంకన్న కే నాగన్న సిహెచ్ లింగన్న టి నాగమ్మ కే మూగమ్మ కే వెంకటేశం కే అంజన్న కే బయన్న. పోలయ్య టి గంగన్న అంజన్న. చెంచు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బొచ్చె'డంత చేప

నిర్మల్

కడెం జలాశయంలో ఆదివారం సాయంత్రం చేపల వేటకు దిగిన పెద్దూరు కు చెందిన ముత్యాలు వలకు బొచ్చె రకానికి చెందిన భారీ చేప చిక్కింది. తూకం వేస్తే 22.5 కిలోలుంది. ఈ భారీ చేపను స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యంపై బీఆర్ఎస్ నిరసన

మెదక్

గ్రామాల పారిశుద్ధ్యం పై కాంగ్రెస్ మొండివైఖరి నిరసిస్తూ మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన నిర్వహించారు.

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు బిఆర్ఎస్ శ్రేణులు, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు బిఆర్ఎస్ శ్రేణులు

గ్రామాలలో చెత్త సేకరణ, మురికి కాలువల నిర్మాణం, చేపట్టడం లేదని చెత్త సేకరించే ట్రాక్టర్ల మెయింటైనెన్స్ డీజిల్ పోయేకపోవడంతో ఎక్కడికక్కడ చేత్తో పేరుకుపోయి గ్రామాలు అద్వానంగా మారాయని, 44 కోట్ల రూపాయలు గతంలో మంజూరు చేసిన ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయడం దురదృష్టకరమని తక్షణమే గ్రామాల పరిశుద్యంపై ప్రభుత్వం శ్రద్ధ చూపాలంటూ కోరారు స్థానిక ఃఖీా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులు..

గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రభుత్వం చర్య తీసుకోకపోగా, కార్యదర్శులకు మెమోరాండం ఇవ్వడం సరికాదన్నారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి....

## సీఎం, ఎమ్మెల్యేల దిష్టిబొమ్మల దగ్ధం

యాదాద్రి

ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల వద్ద నుండి డబ్బులు వసూలు చేయడానికి నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భువనగిరిలో సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. .

## అనాధలను ఆదుకుంటున్న మీల్స్ ఆన్ వీల్స్

కరీంనగర్

స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులు మానవ సేవయే మాధవ సేవగా భావించారు. మీల్స్ ఆన్ వీల్స్ పేరుతో రెండేళ్లుగా అనాధల, అభాగ్యుల, హాస్పిటల్ లో పేషంట్ల ఆకలి తీర్చుతూ పలువురి మన్ననలు అందుకుంటున్నారు.

రెండేళ్ల క్రితం మీల్స్ అండ్ వీల్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్విరామంగా ప్రతిరోజు 200 మందికి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సౌకర్యం కల్పిస్తున్నారు. మీల్స్ ఆన్ వీల్స్ ప్రారంభించి రెండేళ్లు అవుతున్న సందర్భంగా నిర్వాహకులను లయన్స్ క్లబ్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజిరెడ్డి అభినందించారు. ప్రతిరోజు ఉదయం 150 నుంచి 200 మందికి హాస్పిటల్ వద్ద బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నారు. మధ్యాహ్నం 200 మంది వరకు ఫ్రీగా భోజనం పెడుతున్నారు. హాస్పిటల్ వద్దనే కాకుండా రోడ్డు పక్కన ఉండే అభాగ్యుల ఆకలి తీర్చుతున్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు రోజుకు 5000 రూపాయల ఖర్చు చేసి పేదల ఆకలి తీర్చడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా కడుపు నింపుకుంటున్న వారు, నిర్వాకులు చల్లగా ఉండాలని దీవిస్తున్నారు. రాబోయే రోజుల్లో పేదల ఆకలి తీర్చేందుకు మరిన్ని సెంటర్లలో మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం చేపడతామని రాజిరెడ్డి తెలిపారు.

## ఎల్బిస్టేడియం ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్

జూలై 4 వ తేదీ ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానుండడంతో సభ ఏర్పాట్లు నేతలు సోమవారం పరిశీలించారు ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే దానం నాగేందర్,విహెచ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిణ్ రెడ్డి, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి,మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి పాల్గోన్నారు.సభ కు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు,స్టేజి , పార్కింగ్, వీఐపీ ఎంట్రన్స్ తదితర వాటిని పరిశీలించారు.పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జూలై 4 వ తేదీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభ లో పాల్గొంటారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుండి,మండల, జిల్లా అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలన కు వ్యతిరేకంగా ఖర్గే ఇక్కడకు వస్తున్నారు. నిన్న అమిత్ షా ఇక్కడ మాట్లాడుతున్నారు. మీరు పాకిస్తాన్ తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మద్యలో ఆపేసారు. మన పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ఫైర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని అన్నారు.

## గంగనీళ్లతో గ్రామదేవతలకు అభిషేకాలు వర్షాల కోసం పూజలు

భైంసానిర్మల్ జిల్లా భైంసాలోని సీడ్స్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ , కమిషన్ ఏజెంట్ల ఆధ్వర్యంలో ఇవాళ వర్షాల కోసం ప్రత్యేక పూజలు చేశారు...

# మానవ అక్రమ రవాణా కలకలం

అదిలాబాద్, జూన్ 30

ఆదిలాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణా కలకలం రేపోతోంది. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన పదో తరగతి చదువుతున్న ఆదివాసీ బాలికను అమ్మకానికి పెట్టారు. మహారాష్ట్రకు చెందిన దంపతులు మభ్య పెట్టి తీసుకెళ్లి రాజస్థాన్‌లో పది వేల రూపాయలకు విక్రయించిన ఘటన వెలుగు చూసింది. ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ డి.సాయినాథ్, భీంపూర్ ఎస్సై బి. పీర్సింగ్‌తో ఈ అక్రమ రవాణా వివరాలు వెల్లడించారు. జూన్ 2న బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న టైంలో మాయమాటలు చెప్పి మోసం చేశారు. మహారాష్ట్రలో పండగకి వెళ్దామని చెప్పి తీసుకెళ్లారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా ఘాటాంజి తాలూకాలోని కిని గ్రామానికి చెందిన ఆత్రం నిర్మల, ఆమె భర్త బాపుణ్య ఈ నేరానికి పాల్పడ్డారు. మాయ మాటలతో బాలికను ఆదిలాబాద్ తీసుకొచ్చి బస్సులో నాగ్‌పూర్ తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఆమెను రైల్లో రాజస్థాన్‌లోని కోటాకు తరలించారు. అక్కడి నుంచి మరో ఊరికి తీసుకెళ్లారు. అక్కడ కరణ్ అలియాస్ భగవత్‌కు అప్పగించారు. అతని వద్ద నుంచి ఆ దంపతులు రూ.పది వేలు తీసుకున్నారు. ఆ వ్యక్తి బాలికను అక్రమంగా నిర్బంధించి అత్యాచారం చేశాడు. దీని గురించి తెలియని బాలిక కుటుంబ సభ్యులు అన్ని చోట్ల గాలించారు. ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో ఈ నెల 22న భీంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన విషయం తెలిసి నిర్మల దంపతులు బాలికను కరణ్ దగ్గరి నుంచి ఈ నెల 25న తీసుకున్నారు. వెంటనే సొంతూరిలో వదిలిపెట్టి వెళ్లిపోయారు. బాలికను ప్రశ్నించిన పోలీసుల జరిగినదంతా తెలుసుకున్నారు. బాలిక వాంగ్మూలం మేరకు పోలీసులు దర్యాప్తు జరిపి రైలులో పారిపోతున్న దంపతులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఒక ఫోన్, రూ.రెండు వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. బాలికను రాజస్థాన్‌లో కొనుగోలు చేసిన వ్యక్తి కోసం ప్రత్యేక పోలీసు బృందం గాలిస్తోందని డీఎస్పీ తెలిపారు. దంపతులపై మానవ అక్రమ రవాణా, కొనుగోలు చేసిన వ్యక్తిపై అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేశామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణా దందా అలజడి రేకెత్తిస్తోంది. అమాయక నిరుపేద కుటుంబాల ఆర్థికస్థితి, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పలువురు దళారులు.. బాలికలను, యువతులను ఉత్తరాది రాష్ట్రాలకు తరలించి విక్రయిస్తున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఈ అక్రమ రవాణా కొనసాగుతోంది. బాలికలను తీసుకెళ్లి అక్కడ ఉన్నత కుటుంబాలకు అప్పగిస్తే వారు బాగా చదివిస్తారని, ఘనంగా పెళ్లి చేస్తారని, లేదా ఉద్యోగం ఇప్పిస్తారని ఆశ చూపి వల వేస్తున్నారు. వారం రోజుల క్రితం కుమ్రం భీం అసిఫాబాద్ జిల్లాలోని వాడిగొండి నుంచి ఓ అదివాసీ యువతిని ఇలాగే తీసుకెళ్లి మధ్యప్రదేశ్‌లో రూ.1.30 లక్షలకు విక్రయించారు. కొనుక్కున్న వ్యక్తి.. ఆమె ఆధార్ కార్డులో ఫోన్ నెంబర్‌ను మార్చి అప్డేట్ చేయగా.. అది ఇంటికి పోస్టులో రావడంతో విషయం వెలుగు చూసింది. ఈ దందాలో హరిదాసు అనే పోలీస్ కానిస్టేబుల్ పాత్ర ఉందని తేలడంతో అతడిని ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారు. ఆ బాలికను తీసుకొచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. అదే ప్రాంతానికి చెందిన మరో యువతిని సైతం మధ్యప్రదేశ్‌లో రూ.1.10 లక్షలకు విక్రయించినట్లు తేలింది. ఇందులో మొత్తం పది మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే తాజాగా ఆదిలాబాద్ జిల్లాలోని భీంపూర్ ఘటన బయటపడింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణా జరుగుతున్న విషయంలో పోలీసులు నిఘా పెట్టారు. నిరుపేదల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని.. ఇతర రాష్ట్రాల్లోని ఉన్నత కుటుంబాల కోసం అమ్మాయిలను తరలిస్తున్న ముఠాను పట్టుకునేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. గ్రామీణ స్థాయిలో నుంచి మండల జిల్లా స్థాయి వరకు అన్ని కోణాల్లోనూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఈ రాకెట్‌ను ఛేదించేలా పోలీసు శాఖ చర్యలు చేపడుతుందన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట

అధికారులకు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం

పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం.

సిద్దిపేట్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు.

జాలిగామ బాల మల్లయ్య, ఎస్బి ఎస్ఐ, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేట లో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో వరకు 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.

ఎడ్ల పవన్ కుమార్, ఏఎస్ఐ, కోహెడ పోలీస్ స్టేషన్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి కరీంనగర్ జిల్లా, సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 42 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.

వుప్పల సత్యనారాయణ, ఏఎస్ఐ, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు పదవోన్నతి పొంది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 42 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.అబ్దుల్ బాసిత్ ఏఆర్ ఎస్ఐ, సిఏఆర్ హెడ్ క్వార్టర్ సిద్దిపేట, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ఎస్ఐ వరకు పదవోన్నతి పొంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 34 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు.ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు, అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, నరసింహులు, సదానందం, రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ జోనే దిక్కంటున్న గిరిజనులు

అదిలాబాద్, జూన్ 30

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యంలో పులుల ఆవాసం అభివృద్ధి చేయడంలో భాగంగా నిర్మల్ జిల్లాలోని మైసంపేట రాంపూర్ గ్రామాలను అధికారులు ఖాళీ చేయించి.. వారికి కొత్త మద్దిపడగ గ్రామంలో పక్కా గృహాలు నిర్మించి పునరావాసం కల్పించారు. పునరావాసం కల్పించి ఏడాది గడిచినప్పటికీ ఇంకా వారికి ఇచ్చిన హామీ ప్రకారం సాగుభూమితోపాటు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వలేదు. ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు. దీంతో ఏం చేయాలో తెలియక అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యంలో పులుల ఆవాసం కోసం అధికారులు ప్రత్యేకంగా నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట, రాంపూర్ ఈ రెండు గ్రామాలను గత ఏడాది ఖాళీ చేయించారు. దట్టమైన అటవీ ప్రాంతం ఉండడంతో పులులకు ఆవాసయోగ్యాంగా ఈ ప్రాంతం ఉంది. నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్ ఈ నాలుగు జిల్లాల సరిహద్దులో మధ్యలో ఈ ప్రాంతం ఉంది. మహారాష్ట్రలోని తడోబా అటవీ ప్రాంతం నుంచి కాగజ్ నగర్ కారిడార్ మీదుగా కవ్వాల్ అభయారణ్యంలోకి ఇప్పుడు రాకపోకలు కొనసాగుతుంటాయి. మరోపక్క మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి పెన్ గంగా నది దాటి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు గుండా కవ్వాల్ అభయారణ్యంలోకి పులులు వస్తూపోతూ ఉంటాయి. దీంతో ఈ ప్రాంతం పులులకు ఆవాస కేంద్రంగా ఉండాలని అడవుల్లో ఉండే గ్రామాలు ఖాళీ చేయించేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గతేడాది రాంపూర్, మైసంపేట ప్రజలను పునరవాసం కల్పించిన గ్రామంలోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు. పునరవాసంలో పక్కా గృహాలు, స్పెషల్ ప్యాకేజ్ కింద 15లక్షల పరిహారం, మూడు ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు తమ గ్రామాన్ని వదిలి పునరావాస ప్రాంతాలకు వెళ్లారు. ఏడాది గడిచినా పునరావాస గ్రామంలోకి వెళ్లిన వారికి ఎలాంటి పరిహారం అందలేదు. భూమి కూడా ఇవ్వలేదు. దిక్కుతోచనీ స్థితిలో ఉపాధి లేక కూలినాలీ చేసుకుంటూ బతుకుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోసార్లు అటవీ శాఖ అధికారులకు, ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్లకు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పరిహారం, సాగు భూమి ఇవ్వలేదని ప్రజలంతా మళ్లీ పాత గ్రామానికే వెళ్లిపోతున్నారు. అడవికి వెళ్లి గుడిసెలు వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. మైసంపేట, రాంపూర్ గ్రామానికి వెళ్లి అడవిలో గుడిసెలు వేసుకున్నారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వారితో మాట్లాడి త్వరలోనే తమకు పరిహారం అదేవిధంగా సాగుభూమిని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా కొన్ని రోజులు చూసిన ప్రజలు మరోసారి అధికారుల వద్దకు వెళ్లారు. భూమి చదును ప్రారంభమైందని రాళ్ళు తొలగిస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే ప్రత్యేకంగా పట్టా పాస్ బుక్కులు అందచేస్తామని తెలిపారు. పరిహారం కూడా త్వరలోనే అందజేస్తామని హామీ ఇవ్వడంతో కొంతమంది అక్కడి నుంచి తిరిగి తమ పునరావాస గ్రామానికి వచ్చారు. ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల పునరావాస ప్రాంతాల్లో సరైన మౌలిక సదుపాయాలు లేవని, పిల్లలు చదువుకుందామన్న పాఠశాల లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒక అంగన్వాడి కేంద్రం మాత్రమే ఉందని, పెద్దపిల్లలను సమీపంలో ఉన్న గ్రామ పాఠశాలకు పంపిస్తున్నట్టు వివరించారు. తమ కోసం నిర్మించిన పక్కా గృహాలు కూడా సరిగా లేవని పగుళు వచ్చినట్టు చూపించారు. గోడలు కిటికీలు బాత్రూంలు కూలిపోయే స్థితికి వచ్చాయన్నారు. తాగునీటి సమస్య తీవ్రతరంగా ఉన్న వేళ హైటికాస్ స్వచ్ఛంద సంస్థ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిందని వివరించారు. పాడి పశువులు సైతం మేత కొరత ఉందన్నారు. సమీప గ్రామాల్లోని పొలాల్లోకి వెళ్లి కొనుక్కుంటున్నట్టు వాపోయారు. రకరకాల సమస్యలతో ఇబ్బందులకు గురవడం.. ఉపాధి లేక ఆవేదనతో పదిమంది వరకు మరణించారని మరికొందరు వాపోతున్నారు. పాత మైసంపేట రాంపూర్ గ్రామాల్లో పట్టా భూములు ఉన్నాయని ఆ భూముల్లో మంచి పంటలు పండేవని వివరించారు. ఏడాదిలో మూడు పంటలు తీసేవారమని, పులుల ఆవాసం పేరిట తరమిలేశారని అంటున్నారు. ఇస్తామన్న భూమి, పరిహారం ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కూలీనాలి చేసుకుంటూ బతుకుతున్నామని, అది కూడా సరిగా దొరకడం లేదన్నారు. పిల్లల చదువులు చిద్రమవుతున్నాయని బడి కట్టిస్తామని చెప్పి ఎలాంటి నిర్మాణాలు చేయలేదన్నారు. అందుకే తాము కొంతమంది పాత గ్రామానికి వెళ్లిపోవాలని నిర్ణయించుకుని అక్కడ గుడిసెలు వేసుకుంటామన్నారు. మళ్లీ అధికారులు వచ్చి రిక్వెస్ట్ చేస్తే తిరిగి వచ్చినట్టు వివరించారు. ఈసారి కచ్చితంగా భూమి పట్టాలు, పరిహారం అందజేస్తామని చెప్పడంతో ఒప్పుకున్నట్టు తెలిపారు. వారంలోపు పరిహారం ఇవ్వకుంటే ఎవరు చెప్పినా వినమని పాత గ్రామానికి వెళ్లి భూములు సాగుచేసుకుంటామంటున్నారు. ఈ గ్రామాల సమస్యలపై అటవీ అధికారులు స్పందించారు. హైటికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు కడెం మండల రేంజ్ అధికారి గీతారాణి. త్వరలోనే పట్టా పాస్ బుక్కులు, పరిహారం ఇస్తామని తెలిపారు. మద్దిపడగ సమీపంలో 263 ఎకరాల్లో భూములను సాగుకు సంసిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రత్యేక ప్యాకేజీని కూడా అందజేస్తామన్నారు. గ్రామస్తులు మాత్రం వారంలోపు డిమాండ్‌లు నెరవేర్చాలని అల్టిమేటం జారీ చేశారు.

# దూకుడు పెంచిన సిట్...

హైదరాబాద్, జూన్ 30

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే కీలక సమాచారాన్ని రాబట్టింది. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావించిన మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ టి. ప్రభాకర్ రావుని కూడా ఇటీవలే అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చే స్టేట్మెంట్ల ఆధారంగా ఈ కేసులోని మూలాలను వెలికి తీయాలని భావిస్తోంది.అయితే సిట్ విచారణలో ఆయన సరైన సమాధానాలు చెప్పటం లేదన్న వార్తలు కూడా బయటికి వస్తున్నాయి.ఓవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న పోలీసు అధికారులను విచారిస్తూనే?. మరోవైపు బాధితుల వివరాలను కూడా సిట్ సేకరిస్తోంది. ఇందులో సినీ, రాజకీయ, మీడియా, వ్యాపారవేతలతో పాటు పలువురు ప్రముఖులు ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలకు సిట్ నోటీసులు జారీ చేసింది. వీరి నుంచి స్టేట్మెంట్లను రికార్డు చేసింది.ప్రస్తుతం ఈ కేసులో బాధితుల వాంగ్మూలాల సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగానే బీజేపీకి చెందిన ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావ్ స్టేట్మెంట్లను సిట్ నమోదు చేసింది. ఇప్పటికే ఈ కేసులో మాజీ మంత్రి, ప్రస్తుతం ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్ నుంచి కూడా వాంగ్మూలాలను సేకరించింది. ఇక ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీగా ఉన్న రాధాకృష్ణ వాంగ్మూలాన్ని కూడా జూన్ 27వ తేదీన నమోదు చేసింది.600కుపైగా బాధితులతో కూడిన ఓ జాబితాను కూడా సిట్ సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ జాబితా ఆధారంగా నోటీసులు జారీ చేస్తూ విచారిస్తోంది. వారి వాంగ్మూలాలను కూడా నమోదు చేస్తోంది. త్వరలోనే మరికొంతమంది రాజకీయ నాయకుల నుంచి వాంగ్మూలాలను సేకరించే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ బాధితుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎక్కువ మంది నేతలు ఉన్నట్లు తెలిసింది.ఈ ఫోన్ ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావ్ తో కూడిన టీమ్ నిరంతరం పని చేసినట్లు సిట్ గుర్తించింది. దాదాపు 4 వేలకు పైగా ఫోన్లు ట్యాప్ అయినట్లు సిట్ వర్గాల మేరకు తెలుస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధిక సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేసినట్టు సిట్ గుర్తించింది. సిట్ విచారణతో పాటు బయటికి వస్తున్న వార్తల ఆధారంగా చూస్తే?. ఈ కేసులో బాధితుల సంఖ్య భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పటివరకు అరెస్ట్ చేసిన వారితోనే నిందితుల సంఖ్య ఆగిపోతుందా?? లేక మరికొంత మంది పేర్లు తెరపైకి వస్తాయా అనేది కూడా ఆసక్తికరంగా మారింది.ఇక 2022లో తెలంగాణలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల కొనుగోలు కేసుపై కూడా సిట్ అధికారుల ఫోకస్ పెట్టారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో అప్పటి సీఎంగా ఉన్న కేసీఆర్?

కొన్ని వీడియోలను విడుదల చేశారు. కేసీఆర్ రిలీజ్ చేసిన ఆడియోలపై కూడా సిట్ ఆరా తీస్తోంది. ముఖ్యంగా? కేసీఆర్ రిలీజ్ చేసిన ఆడియో, వీడియో రికార్డింగులు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై ఫోకస్ పెట్టింది. ఈ కేసు ఆధారంగా కీలక సమాచారం కూడా రాబట్టవచ్చని సిట్ భావిస్తోంది.2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత? ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుంది. మొత్తం ఎపిసోడ్ పై సిట్ విచారణకు ఆదేశించింది. అప్పట్నుంచి? ఈ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్ రావ్ అనే అధికారితో అరెస్టుల పర్వం మొదలైంది. ఆ తర్వాత ఇద్దరు అదనపు ఎస్పీలను కూడా సిట్ అరెస్ట్ చేసింది. ఆ తర్వాత మరికొంత మంది అధికారులు కూడా అరెస్ట్ అయ్యారు.ప్రస్తుతం బాధితుల నుంచి సిట్ సేకరిస్తున్న వాంగ్మూలాల ఆధారంగా ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. చర్యలు తీసుకునే విషయంలో కేవలం అప్పటి పోలీసుల అధికారుల వరకే ఈ వ్యవహారం పరిమతవుతుందా..? లేక అప్పటి ప్రభుత్వంలోని కీలక నేతల వరకు వస్తుందా అనేది ఉత్కఠను రేపుతోంది?!

# గోరింటా పూసింది కొమ్మా లేకుండా..

–ఆషాడమాసంలో గోరింటాకు ఎందుకు పెట్టుకోవాలి?

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు... గోరింటాకు గుర్తుకువస్తుంది. ఆషాఢం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరమంటూ పెద్దలు చెపుతూ ఉంటారు. ఎందుకంటే...

జ్యేష్ఠ మాసంలో కురవడం మొదలైన వర్షాలు ఆషాఢం నాటికి ఊపందుకుంటాయి. అలా తరచూ వర్షపు నీటిలో నానక తప్పదు. ఇక పొలం పనులు చేసుకునేవారు, ఏరు దాటాల్సి వచ్చేవారు... ఈ కాలంలో కాళ్లూ, చేతులను తడపకుండా రోజుని దాటలేరు. అలాంటి సమయంలో చర్మవ్యాధులు రావడం, గోళ్లు దెబ్బతినడం సహజం. గోరింటాకు ఈ ఉపద్రవాన్ని కొన్ని రోజుల పాటు ఆపుతుంది.ఆషాఢమాసం నాటికి గోరింట చెట్టు లేత ఆకులతో కళకళలాడుతూ ఉంటుంది. ఆ సమయంలో గోరింటను కోయడం వల్ల చెట్టుకి ఏమంత హాని కలుగదు. పైగా లేత ఆకులతో చేతులు ఎర్రగా పండుతాయి.

ఆషాఢం నాటికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోతుంది. వాతావరణంలో అకస్మాత్తుగా వచ్చే ఈ మార్పు వల్ల శరీరంలో కఫసంబంధమైన దోషాలు ఏర్పడతాయి. గోరింటాకుకి ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది. అలా బయట వాతావరణానికి అనుగుణంగా మన శరీరాన్ని కూడా చల్లబరిచి దోషాలబారిన పడకుండా చేస్తుంది గోరింట.

ఆషాఢంలో కొత్త పెళ్లి కూతుళ్లు తమ పుట్టింటికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆ సమయంలో తమ చేతులకు పండించుకునే గోరింట, వారికి తమ సౌభాగ్యాన్ని గుర్తుచేస్తుంది. పుట్టింట ఉన్న మనసు, మెట్టినింట ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తుంది.వేళ్లకి గోరింట పెట్టుకోవడం వల్ల కంటికి నదరుగానే కాకుండా గోళ్లు పెళుసుబారిపోకుండా, గోరుచుట్టు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

ఆయుర్వేదం ప్రకారం గోరింటి ఆకులే కాదు... పూలు, వేళ్లు, బెరడు, విత్తనాలు... అన్నీ ఔషధయుక్తాలే! గోరింట పొడిని మందుగా తీసుకోవడం, గోరింటతో కాచిన నూనెని వాడటం మన పెద్దల చిట్కావైద్యంలో ఉన్నదే! కేవలం ఆషాఢంలోనే కాదు... అట్లతద్దినాడూ, శుభకార్యాల సందర్భంలోనూ గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలు సూచిస్తూ ఉంటారు. అలా ఏడాదికి కొన్నిసార్లైనా గోరింట అందించే ఆరోగ్యాన్ని అందుకోవాలన్నది పెద్దల ఉద్దేశం కావచ్చు.

ఆషాఢంలో గోరింట పెట్టుకోమన్నారు కదా అని చాలామంది ఎక్కడపడితే అక్కడ దొరికే కోన్ల మీద ఆధారపడుతూ ఉంటారు. గోరింట మన శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపు రంగు ఏర్పడుతుంది. కానీ చాలా రకాల కోన్లలో, కృత్రిమంగా ఎరుపు రంగుని కలిగించే రసాయనాలు కలుపుతుంటారు. వీటివల్ల ఆరోగ్యం మాట అటుంచితే అలెర్జీలు ఏర్పడే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి ఆషాఢంలో పుష్కలంగా లభించే గోరింటాకుని వాడుకునేందుకే ప్రాధాన్యతని ఇవ్వాలి. :

## కనుల పండువగా జగన్నాథ రథయాత్ర

అత్తాపూర్ హుడాకాలనీలో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర కనుల పండువగా నిర్వహించారు. హుడాకాలనీలో ఇస్కాన్ టెంపుల్ నుంచి ప్రారంభమైన రథయాత్ర ప్రధాన రహదారి మీదుగా సామ భూపాల్ రెడ్డి గార్డెన్ వరకు శోభాయమానంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తన్మయత్వంతో సంకీర్తనలు ఆలపిస్తూ ముందుకు సాగారు. దారి పొడవునా స్వామివారి రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. యాత్రతో ఆప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సామ భూపాల్రెడ్డి గార్డె న్లో సామూహిక భజన చేశారు. తోలుబొమ్మలాట ప్రత్యేకంగా ఆకట్టుకుంది. యాత్రలో రాజేంద్రనగర్కు చెందిన వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అంతా గందరగోళం

సంగారెడ్డి సగాచి పరిశ్రమ ప్రమాద ఘటనలో గందరగోళం ఏర్పడింది. మృతులు, క్షతగాత్రుల సంఖ్య తేలకుండా వుంది. ఏ ఆస్పత్రిలో ఎంత మంది చికిత్స పొందుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు అధికారులు వివరాలు చెప్పలేకపోతున్నారు. ఆస్పత్రుల చుట్టూ తమ వారి కోసం కార్మికుల కుటుంబ సభ్యులు తిరుగుతున్నారు. ఒక్కొక్క ఆస్పత్రికి రెవెన్యూ అధికారులు వెళ్లి వివరాలు తెలుసుకుంటున్నారు

## ఎనిమిది మంది మృతి..
### 26 మందికి గాయాలు ఐజీ సత్యనారాయణ

సంగారెడ్డి

సగాచి పరిశ్రమను ఐజీ సత్యనారాయణ పరిశీలించారు. తరువాత అయన మీడియాతో మాట్లాడుతూ ఇంకా మంటలు పూర్తిగా అదుపులోకి రాలేదు. ఈ ప్రమాదంలో 8 మంది చనిపోయారు. 26 మంది తీవ్ర గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఫైర్, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ హైడ్రా, పోలీసు సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రమాద సమయంలో 150 మంది కార్మికులు ఉన్నారని అన్నారు.

## కలెక్టరేట్ ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

నల్లగొండజిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థుల పేరెంట్స్ ఆందోళనకు దిగారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేట్ స్కూళ్లలో అధికారులు డ్రా తీసి సీట్లు ఇచక్చారు.

## జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి: టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా



వేములవాడ,జూన్ 30 (భారత శక్తి) : నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని (టియుడబ్ల్యూజే హెచ్ 143 ) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా కోరారు. ఈ మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ పాత్రికేయులు ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం చేరవేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తున్నారన్నారు,అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.పేద,మధ్య తరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు నూటికి నూరు శాతం ఫీజు రాయితీ, నోట్ బుక్స్ ఉచితంగా జర్నలిస్టుల పిల్లలకు కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.అలాగే గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థల వారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారి ఆ విధంగా కాకుండా ఖచ్చితంగా ప్రతి విద్యా సంస్థ వారు అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీ, పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామాల గట్టు సీనియర్ పాత్రికేయులు గడదాసు ప్రసాద్, కొలిపాక నరసయ్య, సయ్యద్ అలీ, జితేందర్ రావు, లింగం గోపి, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, రాజశేఖర్,సాగర్, షేక్ రియాజ్, విష్ణు గంగాధర్,దుబ్బాక రాజు, మదు సాగర్, దేవేందర్, దేవరాజు, అనిల్ రావు,అజారొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 30 (భారత శక్తి) : పోలీస్ శాఖ లో సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి జిల్లా ఎస్పీ శబరీష్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ శబరిష్.పి మాట్లాడుతూ ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ ఎం.రవీందర్, ఎన్.కనకయ్య, ఏఆర్ఎస్ఐ కె.సుబ్బరాయుడు, సీసీఎస్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఏ.రామకిష్టయ్య, పిసిఆర్ నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ చుక్కయ్య లు పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అన్నారు " పోలీసు రిటైర్ మెంట్ కేవలం వారి వృత్తికే, కాని వారి వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్.పి రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ లు స్వామి, సంతోష్, తిరుపతి, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి.మోహన్ ఆర్అండ్బి అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతల స్వీకరణ



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 30: కామారెడ్డి జిల్లాలో కొత్తగా నియమితులైన రోడ్లు, భవనాల శాఖ (ఆర్అండ్బి) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పి. మోహన్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కె. రవి శంకర్ నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా రోడ్ల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని మోహన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు, సిబ్బంది మోహన్కు అభినందనలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 30 (భారత శక్తి) : ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు, సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు.స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగాపరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి లో 85 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 39, గృహ నిర్మాణ శాఖకు 16, ఉపాధి కల్పనకు 03, పెన్షన్ 06, ఇతర శాఖలకు సంబంధించినవి 21 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, పరిష్కరించుటకు వీలుకాని సమస్యలను ఎందుకు పరిష్కరించబడవో దరఖాస్తు దారునికి వివరించే ప్రయత్నం చేయాలని, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించిన వివరాలు దరఖాస్తుదారుడి మొబైల్ కి సమాచారం అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## సున్నం చెరువు నీరు తాగొద్దు..

హైదరాబాద్, జూన్ 30

హైదరాబాద్ లోని మాధాపూర్ సున్నం చెరువులోని నీటి వాడకంపై హైడ్రా హెచ్చరికలను జారీ చేసింది. కొందరు వ్యాపారులు? చెరువు చెంత బోర్లు వేసి? ప్రజల ఆరోగ్యానికి కన్నం పెడుతున్నారని తేల్చింది. కలుషిత జలాలతో మాధాపూర్ పరిసరాల్లో ఉన్న హాస్టల్స్ విద్యార్థుల భవిష్యత్ ను అనారోగ్యం పాలు చేస్తున్నట్లు గుర్తించింది.ఈ చెరువును పునరుద్ధరించే క్రమంలో హైడ్రా అధికారులు.. ఇక్కడి భూగర్భ జలాలు ఎంతటి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయో అనే అంశాన్ని పీసీబీ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) ద్వారా పరీక్షించింది. తాగునీటిగా సరఫరా చేస్తున్న ట్యాంకర్లలోని నీటి నమూనాలపై అధ్యయనం చేయించింది.సీసం, కాడ్మియం, నికెల్ లోహాల మోతాదులు అధికంగా ఉన్నాయని ఈ పరిశోధనల్లో వెల్లడైంది. ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పీసీబీ హెచ్చరించింది.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం

ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి

భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,56,554 క్యూసెక్కులు ఉంది. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 872.50 అడుగుల వద్ద నీటిమట్టం కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 152.4941 టీఎంసీలుగా కొనసాగుతోంది.

## జూరాల ప్రాజెక్టుకు భారీ వరద.. 14 గేట్లు ఎత్తివేత

మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రాజెక్టు నిండిపోవడంతో అధికారులు 14 గేట్లు ఎత్తి 1.58 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం నీటిమట్టం 317.490 మీటర్ల వద్ద ఉండగా, జలవిద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది

## కెమికల్స్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

సంగారెడ్డి

పటాన్ చెరు మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సీగాచి కెమికల్స్ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. పరిశ్రమలో ఒక్కసారిగా రియాక్టర్ పేలడంతో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. కొంతమంది కార్మికులు మంటల్లో చిక్కుకున్నారు. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులకు చికిత్స కోసం పటాన్ చేరులోని ఆసుపత్రికి తరలించారు. కొంతమంది కార్మికులు మృతి చెందరంటూ తోటి కార్మికులు చెబుతున్నారు

## మా భూములకు పట్టాలున్నాయి

హైదరాబాద్

సున్నం చెరువు లో హైడ్రా కూల్చివేతలను ప్లాట్ ఓనర్స్ అడ్డుకున్నారు. జేసీబీ లకు అడ్డుపడడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మావి రిజిస్టర్ భూములు. 1956 నుండి మాకు పత్రాలు ఉన్నాయి. రాష్ట్ర ఉద్యోగుల గృహ నిర్మాణ కో ఆపరేటివ్ సోసిటీ విక్రయిస్తేనే కొనుగోలు చేసామని వారన్నారు.

శేరిలింగంపల్లి మండల్ గుట్టల బేగంపేట్ సర్వే నెంబర్ 12,13 మొత్తం 23 ఎకరాల లే అవుట్.. 230 ప్లాట్ ఓనర్స్ ఉన్నాం. ప్రతి ఏడాది జీహెచ్ంసికి పన్ను కడుతున్నాము.. మరి హైడ్రా ఏ విధంగా మా భూములు లాక్కుంటుంది. మాకు ఒక నోటీసు కూడా లేదు. కోర్ట్ లో పోరాడుతున్నవారిని మాత్రం ఇబ్బందులు పెడుతున్నారు. 2021 లో గ్రీన్ ట్రిబ్యునల్ కి ప్రభుత్వమే ఇది 15 ఎకరాలు సున్నం చెరువు అని రిపోర్ట్ ఇచ్చారు.చేరువు అల్లాపూర్ బాలానగర్ లో ఉండగా శేరిలింగంపల్లి లో ఉన్నట్లు చూపిస్తున్నారని అన్నారు.

. కే పూర్తి సమాచారం వస్తుంది

## ఎస్సై భార్య ఆత్మహత్య

ఖమ్మం

ఖమ్మం రైల్వే జీఆర్పీ ఎస్ఐ రాణాప్రతాప్ భార్య రాజేశ్వరి (34) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త ఎస్ఐ రాణాప్రతాప్,అత్త మామ, భావ మానసిక వేధింపులు తాళలేక రాజేశ్వరి పురుగుల మందు తాగిందని బంధువుల ఆరోపణ. కొంతకాలంగా భర్త రాణాప్రతాప్, భార్య రాజేశ్వరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. ఇద్దరి మధ్య మనస్పర్థలతో రాజేశ్వరి తల్లిదండ్రులు వద్ద ఉంటోంది. ఇటీవలే రాజేశ్వరి అత్త కాలు విరగటంతో అత్తగారింటికి వచ్చింది. ఈ నెల 26 వతేదిన అత్త ఇంట్లో గొడవ జరిగి తల్లిగారింటికి వెళ్ళి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.

భర్తతో పాటు అత్త, మామ, బావ వేధింపుల తట్టుకోలేక ఆత్మ హత్య చేసుకుందని రాజేశ్వరి తల్లిదండ్రులు అంటున్నారు. ఎస్ఐ రాణాప్రతాప్ తో రాజేశ్వరికి 8 ఏళ్ళ క్రితం వివాహం జరగ్గా వారికి కుమారుడు కుమార్తె ఉన్నారు. ట్రైని ఎస్ఐగా ఉన్నప్పుడే ఖమ్మం పట్టణంలో ఓ షపు ఓనర్ ని గన్ తో ఎస్ఐ రాణాప్రతాప్ బెదరించాడు.

ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత..

ఎస్సై రాణా ప్రతాప్ తండ్రి రామచంద్రయ్య పై ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద దాడికి దిగిన మృతురాలు బంధువులు పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువురు కుటుంబాలకు నచ్చచెప్పుతూ రామచంద్రయ్యను బయటికి పంపించేశారు..

## హైడ్రా కూల్చివేతలను అడ్డుకున్న అధికార పార్టీ ఎమ్మెల్యే

హైదరాబాద్

సున్నం చెరువు దగ్గర జరుగుతున్న హైడ్రా కూల్చివేతలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకేపూడి గాంధీ అడ్డుకున్నారు. హైడ్రా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నం చెరువు లో కూల్చివేతలను వెంటనే ఆపేయాలని హైడ్రా ను ఆదేశించారు. లే అవుట్ లోని ప్లాట్లను కూల్చివేయడం పట్ల హైడ్రా ఎమ్మెల్యే మండిపడ్డారు.

# మహా న్యూస్ కార్యాలయం పై దాడి దుర్మార్గం! ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 30 :

హైదరాబాదులోని మహా న్యూస్ టీవీ కార్యాలయం పై టిఆర్ఎస్ కార్యకర్తలు జరిపిన దాడిని టియుడబ్ల్యూజేఐజేయు

జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కె ఫైజల్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్,

ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు అనిల్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్ధిక్ అహ్మద్ తీవ్రంగా ఖండించారు. తమకు వ్యతిరేకంగా ప్రసారమైన వార్తలను ఖండించుకునే హక్కు ఎవరికైనా ఉందని అంతేతప్ప పాశవికదాడులకు దిగడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. మీడియా హక్కులకు భంగం కలిగించడంతోపాటు భౌతికతలకు దిగడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. ఫోన్ టాపింగ్ విషయం కావచ్చు ఇతర ఏ అంశమైనా కావచ్చు ప్రజాస్వామ్యంలో చర్చించుకునే హక్కు ఉన్నదని అలాంటప్పుడు దాడులకు దిగడం ఏ రకంగా సమర్ధనీయం కాదని అన్నారు మీడియా కార్యాలయానికి వెళ్లి బెదిరించడం రాళ్లతో రాళ్లతో దాడులకు దిగడాన్ని ఏ ఒక్కరూ కూడా హర్షించబోరని చెప్పారు. గతంలో కూడా మీడియాపై అనేకమంది దాడులకు దిగారని నాడు కూడా తమ సంఘం తీవ్రంగా ఖండించిందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఘటన చర్యలు తీసుకోవాలని కోరారు మీడియాపై దాడి చేయాలంటేనే భయం పుట్టే విధంగా చర్యలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తే పెద్ద ఎత్తున ఆందోళన



చేపడుతామని హెచ్చరించారు. మీడియా స్వేచ్ఛను కాపాడుకుంటామని ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా నిలబడతామని ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామిక వాదులంతా కూడా ఈ దాడులను ఖండించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూన్ 30:

ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న 22 మంది ఉద్యోగుల కోసం సోమవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో




అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ కోరారు.

30 నుండి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. జీవితంలో మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి పోతాయని అన్నారు.

ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

పదవి విరమణ పొందుతున్న చింతకాని తహసిల్దార్ కే. అనంత రాజు మాట్లాడుతూ చైన్ మెన్ గా విధులలో చేరడం జరిగిందని, అంచెలంచెలుగా పదోన్నతి లభించి, తహసీల్దార్ గా పదవీ విరమణ పొందుతున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో నవ్వుతూ కూర్చోబెట్టి మాట్లాడితే వారి సగం సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.

పదవి విరమణ అందుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖ లోని డిప్యూటీ తహసిల్దార్ సి. హెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వర పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతుల సంక్షేమం కోసం పకడ్బందీగా పని చేశామని అన్నారు.

ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఇతర ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మనం మారాలి - మనతో పాటు ఇతరులను మార్చాలి - పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు






ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 30

ప్రపంచంలో మార్పు కు మనిషే కారణమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం చొప్పకట్లపాలెంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంప్రూవ్ యువర్ డే అనే క్లాస్ బోధించారు. సభకు బోయినపల్లి శ్రీజ, షేక్ సాజిదా, షేక్ సమీరా లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ మనం మారగలం మనమే మార్చగలం అని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఐదు ఏరియాల్లో అప్డేట్ కావాలని తెలిపారు. వ్యక్తిగతంగా, ఆర్ధికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా, ప్రకృతి పరంగా మంచిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ప్రపంచంలో అన్నింటికన్నా గొప్ప ఆశయం ప్రకృతిని, ప్రజలను కాపాడేందుకు ప్రయత్నం చేయడమేనన్నారు. ప్రకృతిని, పర్యావరణానికి హాని చేసే, ప్రజల మధ్య ఐక్యతకు చిచ్చు పెట్టే వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు సమైక్యంగా వీటిని ఎదుర్కోవాలన్నారు. యువత రాజకీయాలను అవగాహన పెంచుకుని మంచి రాజకీయాలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. కుటుంబ విలువలను కాపాడుకోకపోతే భవిష్యత్తులో కుటుంబం ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవాళి అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతుందున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన 100 మంది పాల్గొన్నారు. బోయినపల్లి అంజయ్య, బోయినపల్లి సురేష్, రచ్చా మధు సూదన్ రావు, కొండేటి అప్పారావు , కొండేటి ప్రవీణ్, కిలారు సురేష్, బోయినపల్లి పున్నయ్య, బొప్పాల అజెయ్ కుమార్, తన్నీరు పుల్లారావు, నంజాల నిరంజన్ రావు, ఖమ్మం మైత్రి డెవలపర్స్ అధినేత శెట్టి శ్రీనివాస్, కుక్కల కోటేశ్వరరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, కందికొండ శ్రీనివాస్, బంధం శ్రీనివాసరావు, కనగాల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సేవకు సంతృప్తి బి కృషికి గుర్తింపు: జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 30 :నిర్మల్ జిల్లా బైంసా లో పదవీ విరమణ పొందిన ఎస్ఐ కి జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల చేతుల మీదుగా సన్మానం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం బైంసా టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న యండి.గౌస్ పదవి విరమణ సందర్భంగా డా: జి.జానకి షర్మిల వారిని సన్మానించారు.పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అంకిత భావం తో పని చేసి అహర్నిశలు శ్రమించి, సేవలు అందించి, పదవి విరమణ చేయడం అభినందనీయ మన్నారు.వారి అశేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి (అడ్మిన్),నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఏవో యూనస్ అలీ, ఆర్ ఐ లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్, రమేష్,రామకృష్ణ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కోడెలను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటా: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

## తిప్పాపూర్ గోశాలలో 137 జతల కోడెల పంపిణి.





వేములవాడ,జూన్ 30 (భారత శక్తి) : కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను 274 జీవాలను అధికారులు రైతులకు ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓ రాధాభాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కార్డులు.. మరో మూడు నెలల పొడిగింపు: నిర్మల్ జిల్లా డిపిఆర్ఓ విష్ణువర్ధన్



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 30: ప్రభుత్వ ఉత్తర్వుల ఆదేశానుసారం జూన్ 30 గడువు ముగియడంతో సెప్టెంబర్ 30 వరకు కాల పరిమితి పెంచారని ఐ అండ్ పి ఆర్ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్ ఆదేశాలు జారీ చేశారని. జిల్లా పౌర సమాచార అధికారి విష్ణువర్ధన్ తెలిపారు. అక్రిడేషన్ కార్డు కలిగి ఉన్న విలేకరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సు రాయితీ కొరకు అక్రిడేషన్ కార్డులను డిపిఆర్ఓ కార్యాలయంలో స్టిక్కర్లను అతికించుకోని బస్సు పాసులను రెన్యువల్ చేసుకోవాలని విలేకరులను కోరారు.

# గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజా ఫిర్యాదుల్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 30: నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

# పాశ మైలారం సిగాచి పరిశ్రమను సందర్శించిన మంత్రి గడ్డం వివేక్

**-మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు మెరుగైన ఎక్స్‌గ్రేషియా మంత్రి హామీ**

**పరిశ్రమల శాఖ అధికారుల ద్వారా విచారణ**

**-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్**



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 30:

సంగారెడ్డి జిల్లా పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన ప్రమాద స్థలాన్ని రాష్ట్ర కార్మిక శాఖ , ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రియాక్టర్ పేలుడు వల్ల కాదు, ఎయిర్ ఫైర్ సిస్టమ్‌లో ప్రెషర్ వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇప్పటికే పరిశ్రమల శాఖ అధికారుల ద్వారా విచారణ ప్రారంభమైంది అని తెలిపారు.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున మెరుగైన ఎక్స్‌గ్రేషియా (సహాయ నిధి) అందించడంతో పాటు క్షతగాత్రులకు ఉత్తమ వైద్య సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ తరహా ఘటనలు మళ్లీ జరగకుండా పరిశ్రమల్లో అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలుచేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ప్రమాద స్థలంలో మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులు, వైద్య శాఖను ఆదేశించారు.

# పాశమైలారంలో దుర్ఘటనలో క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి దామోదర నరసింహ



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 30 :

పాశమైలారం దుర్ఘటనలో గాయపడి ధృవ, ప్రణామ్ హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. బాధిత పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు మంత్రికి వివరించారు.

బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఇందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని డాక్టర్లకు మంత్రి సూచించారు. ట్రీట్‌మెంట్‌లో ఎటువంటి కాంప్రమైజ్ ఉండొద్దని ఆదేశించారు. బాధితుల ఆరోగ్యం కుదుటపడే వరకూ హాస్పిటల్స్‌లోనే ఉండి వారికి అవసరమైన వైద్య సహాయక సేవలు అందించాలని జిల్లా డీఎంహెచ్‌వోను, ఇతర మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లను మంత్రి ఆదేశించారు. చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులను హాస్పిటల్ వద్ద మంత్రి పరామర్శించి, వారిని ఓదార్చారు. జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వారికి మంత్రి భరోసానిచ్చారు. చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. ఈ దుర్ఘటనలో గాయపడిన, మృతి చెందిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 30:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ, దరఖాస్తుదారునికి తెలపాలని సూచించారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయకోణంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దరఖాస్తుల పరిష్కారం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు.

ప్రతి జిల్లా అధికారి తన పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి వివరాలు సిద్దం చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే సీఎస్ వీడియో సమావేశాలకు అవసరమైన నోట్స్ సిద్దం చేసి, ముందస్తుగా సమర్పించాలని అన్నారు.

సోమవారం నాటి ప్రజావాణి లో ఖమ్మం నగరానికి చెందిన వి. మారీష్, ఖమ్మం కలెక్టరేట్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో ఎన్నికల సెల్ నందు ఔట్ సోర్సింగ్ లో పని చేశానని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నానని, జిల్లా ఆసుపత్రి సదరం క్యాంపు వద్ద ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ నందు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ రైతులు శివారు సర్వే నెంబర్ 378, 379 వైపుగా వెళ్లే బండ్ల బాటను కలుపుకొని కంప ఏర్పాటు చేసుకొని కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, దీంతో తమ భూములకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, బండ్ల బాట యొక్క హద్దులు పునరుద్ధరణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ కల్లూరుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన అబ్బూరి కౌశిక్ తనకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. ఎస్.డబ్ల్యూ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లబోలు సుధాకర్ రెడ్డి తనకు 58 శాతం వినికిడి సమస్య ఉన్న పెన్షన్ మంజూరు చేయడం లేదని, దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం - చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బీఐ 70వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలు.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 30: నిర్మల్ జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) స్థాపించబడిన తేది జూలై 1, 1955 నుంచి రేపటితో 70వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లాలోని మొత్తం 19 ఎస్బీఐ శాఖల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ప్రారంభమైన సంస్థ, 1955 జూలై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా రూపాంతరం చెంది, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 22,970 శాఖలతో విస్తరించి, దేశంలోనే అతిపెద్ద బ్యాంకుగా ఎదిగిందని వివరించారు. వినియోగదారులకు సురక్షితంగా, వేగవంతంగా, విశ్వసనీయ సేవలు అందించడమే తమ లక్ష్యమని, ప్యూర్ బ్యాంకింగ్, నథింగ్ ఎల్స్ అనే నినాదంతో బ్యాంక్ ముందుకు సాగుతోందని అన్నారు.

వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, అనాథాశ్రమాలకు అవసరమైన వస్తు సామగ్రి పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు అవసరమైన సామగ్రి అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామ్ గోపాల్ పేర్కొన్నారు.



# నలుగురు వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు.

వేములవాడ, జూన్ 30 (భారత శక్తి): :గంజాయి,హత్యాత్నం,హత్య కేసులలో నిందితులుగా ఉండి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న నాలుగురి పై పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి సోమవారం రోజున వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిందితులను చర్లపల్లి జైలుకి తరలించినట్లు జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణానికి చెందిన బైరెడ్డి వినయ్,ఈర్ల సాయి,వస్తాద్ అఖిల్,నేదూరి రాజేష్ అనే నాలుగు వ్యక్తులు గతంలో గంజాయి కేసులలో,హత్యాయత్నం కేసులలో, హత్య కేసులలో నిందుతులుగా ఉండి శిక్షలు అనుభవించినప్పటికి వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానాప్పటికి తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పై నాలుగురు నిందితులు వ్యవహరిస్తున్నందున నిందుతులపై జిల్లా కలెక్టర్ పి.డి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ నిందితులైన బైరెడ్డి వినయ్,ఈర్ల సాయి,వస్తాద్ అఖిల్,నేదూరి రాజేష్ లకు పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి సోమవారం రోజున నిందుతులని చర్లపల్లి జైలుకు తరలించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ పై పాత కేసులలో ఉన్న నెరస్థులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని, గతంలో పలు కేసులల్లో నిందుతులగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.




# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోండి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 30: నిర్మల్ జిల్లా ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించాలంటూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె స్వయంగా పాల్గొని ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి వెంటనే పరిష్కార మార్గాలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలం నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం జరుగకూడదని స్పష్టం చేశారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలంటే అన్ని శాఖలు లక్ష్యంగా నిర్దేశించిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు అన్ని శాఖలూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు.

అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) గోడ ప్రతిని కలెక్టర్ ఆవిష్కరించారు. డీట్ యాప్ ద్వారా యువత ఉపాధి అవకాశాల సమాచారం పొందవచ్చని, విద్యార్హతలు, నైపుణ్యాలు నమోదు చేసుకుంటే, కంపెనీల నుంచి అవకాశాలు పొందగలుగుతారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలి, అధికారులు జవాబీదారుగా పని చేయాలి : జిల్లా కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 30: జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుండి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ ,లోకల్ బాడీ కలెక్టర్ చందర్, డిఆర్డిఓ,సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని, ప్రజావాణిలో మొత్తం 141 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలంకషంగా పరిశీలించి, పెండింగ్ ఉండకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.









ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# మహా టీవీ ఛానల్ పై జరిగిన దాడినీ ఖండిస్తూ, కామారెడ్డి టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ ఆధ్వర్యంలో కామారెడ్డి ఏఎస్పి చైతన్యరెడ్డి కి అందజేసిన వినతి పత్రం

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 30: మహా టీవీ ఛానల్ పై జరిగిన దాడిని కామారెడ్డి టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ ఆధ్వర్యంలో ఖండించారు. కామారెడ్డి ఏఎస్పి చైతన్యరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పట్నం శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, మీడియా పత్రికల స్వేచ్ఛకు భంగం కలిగేలా దాడులు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. మహా టీవీ ఛానల్ కార్యాలయంపై కొందరు దాడి చేసి ఫర్నిచర్,అద్దాలు ధ్వంసం చేయడం జరిగింది. ఇప్పటి వరకు పోలీసులు కొందరిపై కేసులు నమోదు చేశారు. పత్రికా కార్యాలయాలపై, జర్నలిస్టులపై తరచూ దాడులు జరుగుతున్నాయని వీటిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకువచ్చి జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు,ఆబీద్,రాజేష్,శ్రీకాంత్,ముదాం శంకర్ పటేల్, చక్రి,శంకర్,రామేశ్వర్,శివ,రజాక్,సంగారాజు,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.



# దేశీయ ఐటీ కంపెనీల చూపు.. ఏఐ వైపు

దిల్లీ: భారతీయ ఐటీ కంపెనీలు, కృత్రిమ మేధ (ఏఐ) సంస్థలుగా రూపాంతరం చెందేందుకు ఆసక్తి చూపుతున్నాయి. అధిక నష్ట భయంతో పాటు మూలధనం ఎక్కువగా అవసరమయ్యే పరిశోధనల కంటే అధిక-మార్జిన్‌లుండే అప్లికేషన్లు, ఏకీకరణలపై ప్రధానంగా దృష్టి



సారిస్తున్నాయి. పరిశ్రమ దిగ్గజాలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా సంస్థల 2024-25 వార్షిక నివేదికలను లోతుగా పరిశీలిస్తే, మన టెక్ దిగ్గజాలు ఫౌండేషనల్ ఏఐ ఆవిష్కరణల్లో పోటీపడడం లేదని అర్థమవుతోంది. ప్రీమియం ఇంటిగ్రేటర్లుగా నిలబడటానికి ప్రయత్నం చేస్తున్నాయి. సాధారణ డిజిటల్ పరివర్తన నుంచి నిర్దిష్ట ఏఐకి మారడం సహజంగానే కనిపిస్తోంది.

'ఏఐ-ఫస్ట్ అప్రోచ్' ద్వారా శాశ్వత అనుకూలత కలిగిన వ్యూహాన్ని సంస్థలో టీసీఎస్ రూపొందిస్తుంది. ఇన్ఫోసిస్ 'ఏఐ యువర్ ఎంటర్‌ప్రైజ్' అనే థీమ్‌తో మరింత ప్రత్యక్ష మార్గాన్ని ఎంచుకుంటోంది. విప్రో ఏఐ ఆధారిత భవిష్యత్తు వ్యాపారాలను నిర్మించడంలో, క్లయింట్లకు సాయపడటంలో కీలక పాత్ర పోషించడంపై దృష్టి పెడుతోంది. 'ఏఐ డెలివర్డ్ రైట్'తో టెక్ మహీంద్రా సాగుతోంది. ఆయా ఐటీ సంస్థలు మానవ వనరులను పెంచుకోవడం, వారి నైపుణ్యాలను మెరుగుపర్చడంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నాయి.

తన ఉద్యోగుల్లో లక్ష మందికి పైగా ఏఐ/ఎంఎల్, జెన్‌ఏఐలలో ఉన్నతస్థాయి నైపుణ్యాలు సాధించారని టీసీఎస్ పేర్కొంది. ఇన్ఫోసిస్ తన ఉద్యోగుల్లో 2.70 లక్షల మందికి పైగా ఇప్పుడు కృత్రిమ మేధ గురించి అవగాహన కలిగి ఉన్నారని తెలిపింది. విప్రో, టెక్ మహీంద్రాల్లోనూ ఇదే ధోరణి కనిపిస్తోంది.

వ్యాపారంలోని ప్రతి అంశానికి ఏఐని వర్తింపజేయడం గురించి సంస్థలు ఆలోచిస్తున్నప్పుడు, కొన్ని దీర్ఘకాలిక సవాళ్లు కూడా తప్పనిసరిగా వస్తాయని ఇన్ఫోసిస్ ఛైర్మన్ నందన్ నీలేకని అభిప్రాయపడ్డారు. వ్యవస్థలను ఆధునికీకరించడం, డేటా ఆర్కిటెక్చర్‌ను సృష్టించడం ద్వారా సంస్థల డేటాను ఏఐ సమగ్ర పద్ధతిలో వినియోగించుకునేలా చేయొచ్చని తెలిపారు. వినూత్నత, స్థాయిని పెంచుకునేందుకు ఏఐ ఫౌండ్రీ, ఏఐ ఫ్యాక్టరీలను కలిగి ఉండాలని సంస్థలను కోరారు.

'ఏఐని లైబ్రరీలో పుట్టి, పెరిగిన ప్రతిభావంతుడైన అద్భుత బాలుడిగా మనం భావించాలి. ఇది ప్రపంచంలోని అన్ని జ్ఞానాలను పొందగలదు. సమాచారం, వాస్తవం, కల్పన, నిజం, అసత్యం, మానవ ప్రవర్తన ఇలా ప్రతిదాన్నీ గ్రహిస్తుంది. దీన్ని బాగా ఉపయోగించినట్లయితే అసాధారణ విలువను సృష్టించగలదు. ముఖ్యంగా టెక్ మహీంద్రా వంటి వ్యాపారాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంద'ని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అన్నారు.

ఓపెన్‌ఏఐ లేదా గూగుల్‌తో పోటీ పడటానికి ఐటీ సంస్థలు తమ సొంత భాషా నమూనాలను (ఎల్ఎల్ఎంలు) నిర్మించడం లేదు. బదులుగా హైపర్ స్కేలర్లు (మైక్రోసాఫ్ట్, గూగుల్, ఏడబ్ల్యూఎస్), చిప్‌మేకర్లు (ఎన్‌విడియా)లతో భాగస్వామ్యాలను పెంచుకుంటున్నాయి.

పరిశ్రమ అంచనాల ప్రకారం, ప్రపంచ ఏఐ విపణి వచ్చే దశాబ్దంలో 1.3 ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ.112 లక్షల కోట్ల)కు చేరుకుంటుంది.

# అనంత్ అంబానీ వార్షిక వేతనం రూ.20 కోట్లు

%దిల్లీ: ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా నియమితులైన అనంత్ అంబానీ వార్షిక వేతనం రూ.10-20 కోట్లుగా ఉండొచ్చని కంపెనీ వాటాదార్లకు ఇచ్చిన నోటీస్ వెల్లడిస్తోంది. ఆయన ప్రస్తుతం రిలయన్స్ ఇంధన వ్యాపారాల బాధ్యతలు చూస్తున్నారు. గ్రూప్ దాతృత్వ కార్యక్రమాలను నిర్వహించే రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టరుగానూ వ్యవహరిస్తున్నారు. రిలయన్స్ జియో ప్లాట్‌ఫామ్స్, రిలయన్స్ రిటెయిల్ వెంచర్స్ బోర్డుల్లోనూ అనంత్ ఉన్నారు. ముకేశ్ అంబానీ తన వారసత్వ ప్రణాళికలో భాగంగా ముగ్గురు పిల్లలు ఆకాశ్, ఈశా, అనంత్‌లను 2023లోనే ఆర్ఐఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా నియమించారు. ఆ హోదాలో వీరికి జీతం ఉండదు. బోర్డు సమావేశాలకు హాజరైనందుకు 2023-24 ఆర్థిక



సంవత్సరానికి రూ.4 లక్షల చొప్పున, లాభాలపై కమీషన్ కింద ఒక్కొక్కరికి రూ.97 లక్షలు చెల్లించారు. వీరిలో అనంత్, సంస్థ ఈడీగా ఈ ఏడాది ఏప్రిల్‌లో నియమితులయ్యారు. ఈ హోదాలో జీతం, ఇతర భత్యాలు పొందుతారు

# వైజాగ్ సహా 23 నగరాల్లో వొడాఫోన్ ఐడియా 5జీ సేవలు

దిల్లీ: ప్రైవేటు రంగ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా తన 5జీ సేవలను మరిన్ని నగరాలకు విస్తరించింది. ఇటీవలే ముంబయి, దిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు, చండీగఢ్, పట్నా నగరాల్లో 5జీ సేవలకు శ్రీకారం చుట్టిన ఆ కంపెనీ.. తాజాగా మరో దేశంలోని మరో 23 ప్రధాన పట్టణాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో వైజాగ్‌తో పాటు జైపూర్, కోల్‌కతా, లఖ్‌నవూ వంటి ప్రధాన నగరాలు ఉన్నాయి.

అహ్మదాబాద్, ఆగ్రా, ఔరంగాబాద్, కొయ్‌కోడ్, కొచ్చిన్, దేహ్రాదూన్, ఇండోర్, జైపూర్, కోల్‌కతా, లఖ్‌నవూ, మధురై, మళప్పురం, మేరఠ్, నాగ్‌పుర్, నాశిక్, పుణె, రాజ్‌కోట్, సోనీపత్, సూరత్, సిలిగురి, త్రివేండ్రం, వడోదర, వైజాగ్ పట్టణాల్లో 5జీ సేవల విస్తరణ కొనసాగుతోందని వొడాఫోన్ ఐడియా పేర్కొంది. ఆయా పట్టణాల్లో నెట్‌వర్క్ లైవ్‌లోకి రాగానే 5జీ డివైజ్ వాడుతున్న వారు వేగవంతమైన డేటా సేవలను ఆనందించొచ్చని తెలిపింది. రూ.299 కంటే ఎక్కువ మొత్తంతో రీఛార్జి చేసిన వారు అపరిమిత 5జీ డేటా పొందొచ్చని కంపెనీ పేర్కొంది.

# వరుస లాభాలకు బ్రేక్.. మళ్లీ 25,500 దిగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ మదుపర్ల కొనుగోళ్ల మద్దతు కొనసాగుతున్నప్పటికీ.. ఫైనాన్షియల్, ఆటోమొబైల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, రిలయన్స్ షేర్లు సూచీలను కిందకు లాగాయి. దీంతో నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఓ దశలో 500 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,550 దిగువకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 84,027.33 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,058.90) ఫ్లాట్‌గా ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 83,482.13- 84,099.53 మధ్య చలించిన సూచీ.. చివరికి 452.44 పాయింట్ల నష్టంతో 83,606.46 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 120.75 పాయింట్ల నష్టంతో 25,517.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.74గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ట్రెంట్, ఎస్‌బీఐ, బీఈఎల్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 67.58 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3299 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# భారత్ ఎన్‌క్యాప్‌లో ఇన్నోవా హైక్రాస్‌కు ఫైవ్‌స్టార్ రేటింగ్..

టయోటా ఇన్నోవా హైక్రాస్ (%×అశీజు ఎఎెతీశీం%) కారు సరికొత్త రికార్డు సృష్టించింది. భారత్ ఎన్‌క్యాప్ (న్యూకార్ అసెస్‌మెంట్ ప్రోగ్రాం)లో ఎంపీవీ విభాగంలో ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన తొలికారుగా నిలిచింది. ఈ రేటింగ్స్ పరీక్షించి మూడు వరుసల సీట్లున్న కారులో ఈ స్థాయి స్కోరు సాధించింది కూడా ఇదే. దీంతో ఎంపీవీ విభాగంలో సురక్షితమైనదిగా నిలిచింది.



ఈ పరీక్షల్లో స్ట్రాంగ్ హైబ్రీడ్, నాన్ హైబ్రీడ్ మోడల్ కార్లు పాల్గొన్నాయి. పెద్దల భద్రతకు సంబంధించి 32కుగాను 30.47 పాయింట్లు, పిల్లల రక్షణకు సంబంధించి 49కు గాను 45 పాయింట్లు సాధించింది. పెద్దలకు సంబంధించి ఫ్రంట్, సైడ్ క్రాష్ టెస్ట్‌లో అత్యధిక స్కోర్ దీనికి లభించింది. తల, కాళ్లు, నడుము కింద భాగానికి రక్షణ ఇచ్చింది. ఇక డ్రైవర్ ఛాతి, ఎడమ కాలుపై కూడా ప్రమాద తీవ్రతను అడ్డుకొంది. సైడ్ ఇంపాక్ట్ టెస్ట్‌లో దీనికి 16కు 16 పాయింట్లు లభించాయి.

ఈ కారు బేస్ మోడల్ నుంచే ప్రయాణికుల భద్రతకు సంబంధించి చాలా ఫీచర్లను ఇచ్చారు. ఆరు ఎయిర్ బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ఏబీఎస్, హిల్ స్టార్ట్ అసిస్ట్, మూడు వరుసలకు సీట్‌బెల్ట్ రిమైండర్ ఇలా అన్ని వేరియంట్లకు ఉన్నాయి. ఇక హైఎండ్ మోడల్‌కు అడాస్, 360 డిగ్రీ కెమెరా వంటి ఫీచర్లు లభిస్తున్నాయి.

ఈ కారులో టయోటా ఫిఫ్త్ జనరేషన్ సెల్ఫ్ ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రీడ్ ఎలక్ట్రిక్ సిస్టమ్ ఇచ్చారు. దీనికి 2.0 పెట్రోల్ ఇంజిన్‌ను జత చేశారు. కారు 186 బీహెచ్‌పీ శక్తిని విడుదల చేస్తుంది. అంతేకాదు లీటర్ పెట్రోల్‌కు 21.1 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఫుల్ ట్యాంక్‌తో 1,097 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఇక హైబ్రీడ్ వేరియంట్ కేవలం 10 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. హైక్రాస్ కారు పూర్తిగా 2.0 పెట్రోల్ ఇంజిన్‌లో కూడా ఓ మోడల్ లభిస్తోంది. దీనిలో సీవీటీ ట్రాన్స్‌మిషన్ అమర్చారు. ఇది 174 బీహెచ్‌పీ శక్తిని విడుదల చేస్తుంది.

# షావోమీ కొత్త ఈవీ.. గంటలోనే 3 లక్షల ఆర్డర్స్

: చైనాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ షావోమీ ఇటీవల ఆ దేశంలో లాంచ్ చేసిన విద్యుత్ కారుకు వాహనదారుల నుంచి విశేష స్పందన లభించింది. పేరిట లాంచ్ చేసిన ఈ కారు.. తొలి గంటలోనే 2.89 లక్షల ఆర్డర్లను సొంతం చేసుకుంది. దీంతో కంపెనీ షేర్లు 8 శాతం మేర దూసుకెళ్లాయి. అలాగే, ఎలాన్ మస్క్‌కు చెందిన కార్ల తయారీ కంపెనీకి టెస్లాకు షావోమీ రూపంలో మరో షాక్ తగిలినట్లయ్యిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తయారుచేసే షావోమీ గతేడాది ఎలక్ట్రిక్ కార్ల తయారీలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. గతేడాది మార్చిలో ఎస్‌యూ7 పేరిట తొలి విద్యుత్ కారును ఆవిష్కరించింది. తాజాగా %ఖ%7 పేరిట మరో విద్యుత్ కారును లాంచ్ చేసింది. దీని ధరను 253,500 యువాన్లుగా (35 వేల డాలర్లు) పేర్కొంది. మూడు వేరియంట్లలో లభిస్తుంది. టెస్లా వై మోడల్‌తో పోలిస్తే 4 శాతం మేర తక్కువకే దీన్ని అందిస్తోంది. వైయూ7లోని టాప్ మోడల్ 96.3 %ఆౌష్ర% బ్యాటరీ ప్యాక్‌తో వస్తోంది. ఇది సింగిల్ ఛార్జింగ్‌తో 835 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. టెస్లా మోడల్ వైలో 78.4 %ఆౌష్ర% బ్యాటరీ ప్యాక్ మాత్రమే ఉంది. ఇది సింగిల్ ఛార్జ్‌తో 719 కిలోమీటర్లు రేంజ్ ఇస్తుంది.

టెస్లాకు కష్టమే!

టెస్లాకు చైనా అతిపెద్ద మార్కెట్. 2025 తొలి త్రైమాసిక ఫలితాల ప్రకారం.. కంపెనీ మొత్తం ఆదాయంలో 20 శాతం ఇక్కడి నుంచే వస్తోంది. అయితే, చైనా ఈవీ మార్కెట్‌లో 2020 నాటికి టెస్లా వాటా 15 శాతంగా ఉండగా.. 2024 నాటికి అది 10 శాతానికి దిగొచ్చింది. స్థానిక కంపెనీల నుంచి ఆ స్థాయిలో పోటీ ఎదురవుతోంది. దీన్ని తట్టుకొనేందుకు ఎప్పటికప్పుడు ధరలను తగ్గిస్తోంది. షావోమి కొత్త కారు లాంచ్ అయిన నేపథ్యంలో మరోసారి కార్ల ధరలను తగ్గించాల్సి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అంతేకాదు ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్ డ్రైవర్ అసిస్టెన్స్ సాఫ్ట్‌వేర్‌ను ఉచితంగా అందించడం, మెరుగైన ఫైనాన్స్ ఆప్షన్లు అందించడం వంటివి చేయాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.

# నయారా ఎనర్జీలో వాటా విక్రయానికి రిలయన్స్‌తో రాస్‌నెఫ్ట్ చర్చలు

దిల్లీ: రష్యా చమురు దిగ్గజం పీజేఎస్‌సీ రాస్‌నెఫ్ట్ ఆయిల్ కంపెనీ, మనదేశంలోని నయారా ఎనర్జీలో ఉన్న 49.13% వాటా విక్రయించేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో చర్చలు ప్రారంభించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. నయారా ఎనర్జీ మన దేశంలో వార్షికంగా 20 మిలియన్ టన్నుల చమురును శుద్ధి చేసే ఆయిల్ రిఫైనరీని, 6,750 పెట్రోల్ పంప్‌లను కలిగి ఉంది. రష్యాపై పాశ్చాత్య దేశాల ఆంక్షల నేపథ్యంలో, భారత వ్యాపారం ద్వారా వస్తున్న పూర్తి ఆదాయాన్ని పొందడం కష్టమవుతున్నందునే రాస్‌నెఫ్ట్ ఈ వ్యాపారాన్ని విక్రయించాలని నిర్ణయించింది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ)ను అధిగమించి మన దేశంలో అగ్ర స్థాయి చమురు శుద్ధి సంస్థగా అవతరించడానికి, ఇంధన మార్కెటింగ్ రంగంలో అర్థవంత ఉనికిని సాధించడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ఈ కొనుగోలు సాయపడుతుందని సదరు వర్గాలు అంచనా వేస్తున్నాయి. రిలయన్స్‌కు 68.2 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన 2 రిఫైనరీలు, 1972 పెట్రోల్ పంపులు ఉన్నాయి. దేశంలో మొత్తం అన్ని కంపెనీల పెట్రోల్ పంపులు 97,336 కావడం గమనార్హం.

2017లో కొనుగోలు

2017లో ఎస్సార్ ఆయిల్‌ను 12.9 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.10 లక్షల కోట్ల)కు కొనుగోలు చేసిన రాస్‌నెఫ్ట్, తదుపరి ఆ సంస్థ పేరును నయారా ఎనర్జీగా మార్చింది. ఈ సంస్థలో రష్యా ఆర్థిక సేవల సంస్థ యూసీపీ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్‌నకు 24.5% వాటా ఉంది. మరో 24.5% వాటా ట్రాఫిగారా గ్రూప్ (రిటెయిల్ వాటాదార్ల వేదిక)కు ఉంది.

ఇప్పుడు ధర రూ.1.70 లక్ష కోట్లు

ఇప్పుడు నయారా ఎనర్జీ ధరను 20 బిలియన్ డాలర్లు (సుమారు రూ.1.70 లక్షల కోట్లు)గా రాస్‌నెఫ్ట్ పేర్కొంటోందని సమాచారం. తమ వాటా విక్రయానికి రిలయన్స్‌తో పాటు అదానీ గ్రూప్, సౌదీ ఆరామ్‌కో, ప్రభుత్వరంగ ఓఎన్‌జీసీ, ఐఓసీ సంస్థలనూ సంప్రదించిందని చెబుతున్నారు. ఇందుకోసం రాస్‌నెఫ్ట్ ప్రతినిధులు గత ఏడాది కాలంలో కనీసం మూడు సార్లు మన దేశానికి (అహ్మదాబాద్, ముంబయి) వచ్చి నయారా ఎనర్జీలో వాటా విక్రయంపై, సామర్థ్యం కలిగిన పెట్టుబడిదార్లతో చర్చించినట్లు తెలుస్తోంది. రాస్‌నెఫ్ట్ పేర్కొంటున్న ధర అధికమనే, ఈ సంస్థలన్నీ భావిస్తున్నాయని సమాచారం.



# ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డ్‌పై యశస్వి జైస్వాల్ కన్ను

యశస్వి జైస్వాల్ ) టెస్ట్ క్రికెట్‌లో ఓ మైలురాయికి అడుగు దూరంలోనే ఉన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో టీమ్ఇండియా ) తరఫున అత్యంత వేగంగా 2000 పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచే అవకాశానికి చేరువగా వచ్చాడు. ప్రస్తుతం ఆ రికార్డు సంయుక్తంగా.. రాహుల్ ద్రవిడ్ (%=ఖుష్ట్రబశ్రీ ఐతీఖజఱఎ%), వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉంది. వీరిద్దరూ ఈ ఫీట్‌ను 40 ఇన్నింగ్స్‌ల్లో సాధించారు.

మొదట ద్రవిడ్ 1999లో న్యూజిలాండ్‌పై, వీరేంద్ర సెహ్వాగ్ 2004లో ఆస్ట్రేలియాపై ఈ రికార్డును సొంతం చేసుకున్నారు. యశస్వి జైస్వాల్ 2023 జులైలో వెస్టిండీస్‌తో తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. అతడు ఇప్పటి వరకు 38 ఇన్నింగ్స్‌ల్లో 52.86 యావరేజ్‌తో 1903 పరుగులు చేశాడు. జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో టీమ్ఇండియాకు జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో జైస్వాల్ మరో 97 పరుగులు సాధిస్తే.. ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డ్‌ను అధిగమించే అవకాశం ఉంది.

లీడ్స్‌లో హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 159 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఇందులో 16 ఫోర్లు, 6 సిక్స్‌లు ఉన్నాయి. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం విఫలమయ్యాడు. 11 బంతుల్లో కేవలం 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ బాట పట్టాడు.

# భారత స్పిన్నర్ డ్రీమ్ టీమ్.. కోహ్లీ, రోహిత్‌కు దక్కని చోటు

ఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్ఇండియా కైవసం చేసుకున్న



సంగతి తెలిసిందే. భారత్ ఈ ట్రోఫీ నెగ్గడంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కీలకపాత్ర పోషించాడు. మూడు మ్యాచ్‌లు ఆడి 9 వికెట్లు పడగొట్టాడు. ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌లపై దృష్టిసారించిన వరుణ్.. తాజాగా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో యూట్యూబ్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

టీ20 ఫార్మాట్‌లో ఆల్‌టైమ్ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకోమని చక్రవర్తిని అశ్విన్ కోరాడు. కానీ, ఇప్పటివరకు ఎవరితోనైతే కలిసి ఆడావో వారిలో నుంచే టీమ్ ఎంపిక ఉండాలని చక్రవర్తికి అశ్విన్ షరతు పెట్టాడు. భారత్ నుంచి వరుణ్ ముగ్గురు ఆటగాళ్లను ఎంచుకోగా అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ (%=శీష్ట్రఱ్ రాష్ఠ్రుతీఝ%) లేరు. ఆసక్తికర విషయం ఏంటంటే వరుణ్ చక్రవర్తి 2021 టీ20 ప్రపంచకప్ సమయంలో కోహ్లీ (%ఎఱతీఱ్ ఖశీష్ట్రశ్రీఱ%) సారథ్యంలోనే పొట్టి ఫార్మాట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఈ ఏడాది ఆరంభంలో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డేల్లోకి ఎంట్రీ ఇచ్చి ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడాడు. గ్రూప్ దశలో కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో (5/42) అదరగొట్టాడు.

చక్రవర్తి తన డ్రీమ్ టీమ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్, ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్‌ను ఓపెనర్లుగా ఎంచుకున్నాడు. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మూడో స్థానంలో, విండీస్ హిట్టర్ నికోలస్ పూరన్‌ను నాలుగో స్థానంలో తీసుకున్నాడు. వికెట్‌కీపర్‌గా హెన్రిచ్ క్లాసెన్, ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్య, ఆండ్రీ రస్సెల్‌ను ఎంచుకున్నాడు. స్పిన్ కోటాలో సునీల్ నరైన్, రషీద్ ఖాన్‌ను.. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మతీశా పతిరనలకు అవకాశం కల్పించాడు.

# ఆ రాత్రి నిద్రపోలేదు

%ఢిల్లీ: బార్బడోస్‌లో దక్షిణాఫ్రికాతో 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌కు ముందు ఒత్తిడితో కాళ్లు చేతులు ఆడలేదని.. ఆ రోజు రాత్రి నిద్రపోలేదని అప్పటి జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. భారత్ టీ20 ప్రపంచకప్ గెలిచి జూన్ 29కి ఏడాది పూర్తయిన సందర్భంగా రోహిత్ నాటి విషయాలను గుర్తు చేసుకున్నాడు. "అప్పటికి భారత్ ప్రపంచకప్ గెలిచి 13 ఏళ్లు అయింది. ఇది చాలా సుదీర్ఘ కాలం. చాలామంది ఆటగాళ్లకు కనీసం పదమూడేళ్ల కెరీర్ కూడా ఉండదు. వారికి ప్రపంచకప్ కల తీరదు. నా వరకు 2007లో చివరిగా ఓ ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నా. అందుకే దక్షిణాఫ్రికాతో టీ20 ప్రపంచకప్ ఫైనల్‌ను మించింది లేదని అనిపించింది. తుదిపోరుకు ముందు రోజు రాత్రి నిద్ర పోలేదు. ఏవేవో ఆలోచనలతో కాళ్లు చేతులు ఆడలేదు. నా మనసంతా ప్రపంచకప్ మీదే ఉంది. ఒత్తిడిగా అనిపించింది. జట్టు ఉదయం 9 గంటల కల్లా బయల్దేరాలి. నేను 7 గంటలకే నిద్రలేచా. నా గదిలోంచి మైదానాన్ని చూస్తూ ఉన్నా. 'మరో రెండు గంటల్లో మైదానంలో ఉంటాం.. తర్వాత కొన్ని గంటలకే ఫలితం వస్తుంది. కప్ ఎవరిదే తేలిపోతుంది' అనే ఆలోచనలు వచ్చాయి'' అని రోహిత్ తెలిపాడు. చివరి ఓవర్లో మిల్లర్ కొట్టిన షాట్‌ను సూర్య క్యాచ్‌గా అందుకోవడంతో మ్యాచ్ భారత్ వైపు మొగ్గింది. అయితే అది సిక్స్ అనుకున్నానని రోహిత్ పేర్కొన్నాడు. "సూర్య పట్టిన క్యాచ్ సరైనదో లేదో తేల్చడానికి మైదానంలో అంపైర్లు.. థర్డ్ అంపైర్‌కి పంపించారు. ఆ సమయంలో జట్టు మొత్తం తీవ్ర ఒత్తిడికి గురైంది. సూర్య పక్కన (లాంగ్ ఆఫ్) ఫీల్డింగ్ చేస్తున్నా. నేనైతే అది సిక్సే అనుకున్నా. ఇక దక్షిణాఫ్రికాకు కావాల్సింది 5 బంతుల్లో 10 పరుగులే అని భావించా. 'సూర్యా.. చెప్పు.. అది క్యాచేనా' అని అడిగా? 'అవును.. బంతిని పట్టాను' అని అతడు చెప్పాడు. రీప్లేలో సూర్య గొప్పగా బంతిని అందుకున్నాడని తెలిసింది. నిజానికి అలాంటి క్యాచ్ పట్టడం అద్భుతం. కచ్చితంగా సిక్స్ వెళ్లే బంతి అది" అని రోహిత్ పేర్కొన్నాడు. ఉత్కంఠభరితంగా సాగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత్ 7 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించిన సంగతి తెలిసిందే. చివరి ఓవర్లో 16 పరుగులు అవసరం కాగా.. మిల్లర్ క్యాచ్‌ను సూర్య అద్భుతంగా పట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. పంత్ తెలివిగా..: ఫైనల్లో కీలక సమయంలో రిషబ్ పంత్‌కు గాయం అయిందని కంగారు పడ్డాడని కానీ.. బ్యాటర్ల లయను దెబ్బ తీసేందుకు అలా చేశాడని తర్వాత అర్థమైందని రోహిత్ తెలిపాడు. "దక్షిణాఫ్రికా గెలవాలంటే 30 బంతుల్లో 30 పరుగులు చేస్తే చాలు. అవకాశం వారికే ఉంది. ఈ స్థితిలో హార్దిక్‌కు బంతి అందించి ఎలా బౌలింగ్ చేయాలో చెబుతున్నా.

# బుమ్రాను అయిదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడించాలి: ఏబీ డివిలియర్స్




: భారత జట్టుప్రస్తుతం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా ఆ టీమ్‌తో అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. లీడ్స్ వేదికగా ఇప్పటికే మొదటి టెస్ట్ మ్యాచ్ ముగిసింది. తొలి మ్యాచ్‌లో భారత జట్టు ఓటమి చవిచూసింది. రెండో టెస్ట్ మ్యాచ్ జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్లో ఎలాగైనా గెలవాలని టీమ్ఇండియా చూస్తోంది. అయితే వర్క్‌లోడ్ నేపథ్యంలో జస్ప్రీత్ బుమ్రా (ఈ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాడు. టీమ్ఇండియా తీసుకున్న ఈ నిర్ణయంపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్‌స్పందించాడు.

'జస్ప్రీత్ బుమ్రా ఫార్మాట్లకు అతీతంగా ప్రపంచంలోనే అద్భుతమైన బౌలర్. అతన్ని కేవలం మూడు మ్యాచుల్లోనే ఆడించనుండటం సరైన నిర్ణయం కాదు. టెస్ట్ క్రికెట్ అత్యున్నతమైంది. అందుకే బుమ్రాను ఈ సిరీస్‌లోని మొత్తం అయిదు టెస్టు మ్యాచుల్లో ఆడించాలి. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతడికి విశ్రాంతి ఇవ్వాలనుకుంటే.. అంతగా ప్రాముఖ్యం లేని టీ20, వన్డేల్లో ఆడించొద్దు' అని ఏబీ డివిలియర్స్ ఓ యూట్యూబ్ ఛానల్‌తో అన్నాడు.

అలాగే తాను దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా ఉన్నప్పుడు బౌలర్ డేల్ స్టెయిన్ (%ఖుశ్రీవ శ్‌వఎఅ%) వర్క్‌లోడ్ విషయంలో అనుసరించిన వ్యూహాలను పంచుకున్నాడు. 'మేం డేల్ స్టెయిన్ వర్క్‌లోడ్ నేపథ్యంలో అతన్ని ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్ వంటి ముఖ్యమైన జట్లతో జరిగే టెస్ట్ సిరీస్‌ల్లోనే ఆడించేవాళ్లం. అంతగా ప్రాముఖ్యం లేని టీ 20, వన్డే మ్యాచ్‌ల్లో అతడికి విశ్రాంతి ఇచ్చేవాళ్లం. అయితే టీమ్ఇండియా యాజమాన్యం బుమ్రాకు టెస్ట్ మ్యాచుల్లో విశ్రాంతినిస్తోంది. వైద్యుడు .. బుమ్రాను అయిదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడొద్దని సూచించి ఉంటాడేమో. అదే నిజమైతే దాన్ని మనం గౌరవించాలి. భారత జట్టు బుమ్రా సేవల్ని.. సమర్థంగా, జాగ్రత్తగా వినియోగించుకోవాలి' అని డివిలియర్స్ వివరించాడు.

# ముంబయి ఇండియన్స్ న్యూయార్క్‌పై.. టెక్సాస్ సూపర్ కింగ్స్‌దే విజయం



మేజర్ లీగ్ క్రికెట్ ( 2025లో భాగంగా డాలస్ వేదికగా ముంబయి ఇండియన్స్ న్యూయార్క్ ( , టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఈ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 223 పరుగులు చేసింది. డుప్లెసిస్ (103) సెంచరీ సాధించాడు. డోనోవన్ ఫెరీరా 53 పరుగులు చేశాడు. న్యూయార్క్ బౌలర్లలో రుషిల్ ఉగార్కర్, జార్జ్ లిండే చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

తర్వాత 224 పరుగుల విజయ లక్ష్యంతో ఛేదన ప్రారంభించిన న్యూయార్క్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి కేవలం 184 పరుగులు మాత్రమే చేయగలిగింది. బ్యాటర్లలో పొలార్డ్ 70, క్వింటన్ డికాక్ ( 35 రన్స్ సాధించారు. టెక్సాస్ బౌలర్లలో అకీల్ హొసేన్ 3, నాండ్రే బర్గర్ (%చీఱఅసతీవ దీబతీస్త్రవతీ%), మార్కస్ స్టాయినిస్ ( చెరో రెండు వికెట్లు తీశారు. అకీల్ హొసేన్.. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ విజయంతో టెక్సాస్ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఆ టీమ్ వరుసగా మూడుసార్లు ఈ ఫీట్ సాధించింది.

# పట్టుబిగించిన దక్షిణాఫ్రికా

డలాస్: హెట్‌మయర్ (64 నాటౌట్‌బీ 24 బంతుల్లో 4ఐ4, 6ఐ6) మరో మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో మేజర్ లీగ్ క్రికెట్లో సియాటెల్ ఆర్కాస్ ఖాతాలో ఇంకో విజయం చేరింది. ఆ జట్టు 5 వికెట్ల తేడాతో లాస్ ఏంజెలెస్ నైట్‌రైడర్స్‌ను ఓడించింది. మొదట లాస్ ఏంజెలెస్ 4 వికెట్లకు 202 పరుగులు చేసింది. ఆండ్రి రసెల్ (65 నాటౌట్), రోమన్ పావెల్ (43), సైఫ్ బాదర్ (41) రాణించారు. ఛేదనలో అరోన్ జోన్స్ (73బీ 38 బంతుల్లో 10ఐ4, 2ఐ6) సియాటెల్‌కు గట్టి పునాది వేయగా.. హెట్‌మయర్ నిలిచి జట్టును గెలిపించాడు. 2 బంతుల్లో 3 పరుగులు అవసరం కాగా.. అయిదో బంతికి సిక్స్‌తో హెట్‌మయర్ మ్యాచ్‌ను ముగించాడు. సియాటెల్ 19.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. మరో మ్యాచ్‌లో వాషింగ్టన్ ఫ్రీడమ్ 12 పరుగుల తేడాతో శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌ను ఓడించింది. మొదట వాషింగ్టన్ 6 వికెట్లకు 169 పరుగులు చేసింది. ఫిలిప్స్ (58), జాక్ ఎడ్వర్డ్స్ (42) రాణించారు.



# దాన్ని దాటడమే నా దృష్టిలో విజయం: 'కుబేర' సక్సెస్‌పై శేఖర్ కమ్ముల కామెంట్స్



ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి విజయాన్ని అందుకుంది 'కుబేర' ( శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ చిత్రం తక్కువ కాలంలోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తాజాగా ఈ విజయంపై ఆయన మాట్లాడుతూ.. నేటి తరానికి తగినట్లు స్టోరీ రాసుకోవడమే పెద్ద సవాలు అని.. దాన్ని అధిగమించడమే విజయమని అన్నారు.

"గతంతో పోలిస్తే ఇప్పుడు అన్ని విషయాల్లో మార్పులు వచ్చాయి. ఒకప్పుడు 20 ఏళ్ల వయసు వారికి తెలిసే విషయాలు ఇప్పుడు సోషల్ మీడియా కారణంగా 10 ఏళ్ల వారికే తెలిసిపోతున్నాయి. ఈ టైమ్‌లో ఈ తరం వారికి తగినట్లు నేను కథ రాయగలనా అనుకున్నాను. ఈ సినిమా విషయంలో ఆ టెస్ట్ దాటడమే విక్టరీ అనిపించింది. ఇలాంటి సినిమాను ప్రేక్షకులకు అందించడం సులభం కాదు. ఇది లవ్‌స్టోరీ కాదు, మ్యూజికల్‌గానూ లవ్‌సాంగ్స్ లేవు. ఓవైపు స్టార్.. మరోవైపు బిచ్చగాడు ఇలాంటి ఎన్నో అంశాలను కలుపుతూ ప్రేక్షకులకు నచ్చేవిధంగా రాసుకున్నాను. కథ రాసేటప్పుడే ఎన్నో టెస్ట్‌లు పాస్ అయ్యాను"

"కథ ఇంకా చాలా ఉంది. నిడివి ఎక్కువవుతుందనే ఉద్దేశంతో తగ్గించేశాం. మొదటినుంచి సినిమా అంటే 2.45 గంటలే అనే భావనలో ప్రేక్షకులు ఉండిపోయారు. అందుకే ఇప్పుడు దానికి కొంచెం ఎక్కువున్నా చాలా నిడివి అని భావిస్తున్నారు. నేను 'కుబేర'ను ఇంకా ట్రిమ్ చేద్దామని చూశా. కానీ, కథకు ఎక్కడా తగ్గించడానికి వీలు కాలేదు. 'కుబేర' విడుదలకు ముందు చాలా టెన్షన్ పడ్డాను. దీనికోసం టీమ్ అంతా ఎంతో కష్టపడింది. ఈ సినిమాను చెన్నైలో ధనుష్‌తో కలిసి చూడడం గొప్ప అనుభవం" అని చెప్పారు.

# 'కన్నప్ప' ఈ విషయంలో ఎంతో బాధగా ఉంది: మంచు విష్ణు పోస్ట్



మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'కన్నప్ప' (). ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ చిత్రం పైరసీకి గురవుతుందంటూ విష్ణు ( ఆవేదన వ్యక్తంచేశారు. ఎవరూ పైరసీని ప్రోత్సహించొద్దంటూ విజ్ఞప్తి చేస్తూ పోస్ట్ పెట్టారు.

"కన్నప్ప' సినిమా పైరసీకి గురైంది. ఇప్పటికే 30వేల అనధికారిక లింక్‌లను మా టీమ్ తొలగించింది. ఈ విషయంలో ఎంతో బాధగా ఉంది. పైరసీ అనేది దొంగతనంతో సమానం. మన పిల్లలకు మనం దొంగతనం చేయమని నేర్పించం కదా.. ఇలా అనధికారికంగా సినిమా చూడడం కూడా దొంగతనంతో సమానమే. దయచేసి దీన్ని ప్రోత్సహించకండి. సరైన మార్గంలో 'కన్నప్ప'ను ఆదరించండి" అని పోస్ట్ పెట్టారు.

విష్ణు తర్వాత సినిమా ఎవరితోనంటే!

'కన్నప్ప' విజయం సాధించడంతో విష్ణు తర్వాత నటించనున్న సినిమాపై ఆసక్తి మొదలైంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'కన్నప్ప'కు కొరియోగ్రాఫర్‌గా వర్క్ చేసిన ప్రభుదేవ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. భారీస్థాయిలో దీన్ని రూపొందించాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కామెడీ చిత్రంగా ఇది రానున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# ధనుష్‌తో మనస్పర్థలంటూ ప్రచారం.. స్పందించిన ప్రముఖ దర్శకుడు



ఒక ప్రాజెక్ట్ విషయంలో ధనుష్‌తో తనకు మనస్పర్థలు ఏర్పడ్డాయంటూ జరుగుతోన్న ప్రచారంపై ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ స్పందించారు. ఆయా కథనాలు తనను ఎంతో బాధించాయన్నారు. శింబు హీరోగా రూపొందించనున్న ఈ చిత్రాన్ని ఉద్దేశించి జరుగుతోన్న ప్రచారంపై దర్శకుడు వెట్రిమారన్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఆ సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

"నా తదుపరి సినిమా శింబుతో చేస్తున్నా. హీరో ధనుష్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సూర్యతో ఇప్పటికే ప్రకటించిన 'వాడి వాసల్' పలు కారణాల వల్ల ఆలస్యమవుతుంది. ఈ క్రమంలోనే నేను శింబుని కలిసి ఒక కథ చెప్పాను. ఆయనకు స్టోరీ ఎంతగానో నచ్చింది. వెంటనే ఓకే చెప్పారు. 'వడ చెన్నై' యూనివర్స్‌లోనే ఈ కథ ఉంటుంది. కానీ ఇది ఏమాత్రం దానికి సీక్వెల్ కాదు.

'వడ చెన్నై'కు సంబంధించిన పూర్తి హక్కులు ధనుష్‌కే ఉన్నాయి. దీంతో ఆయన్ని కలిసి శింబుతో చేయనున్న సినిమా గురించి చర్చించా. ఆయన నన్ను ఒక్క రూపాయి కూడా అడగలేదు. ఎన్‌వోసీ ఇస్తానని చెప్పారు. ఈ విషయాలేమీ తెలియక చాలామంది మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అవి నాకు ఏమాత్రం నచ్చడం లేదు. ఆన్‌లైన్‌లో జరిగే ప్రచారాలు చూస్తే ఎంతో బాధగా అనిపిస్తుంది. నా వర్క్‌లో ధనుష్ ఎప్పుడూ చేతులు పెట్టలేదు. నిజం చెప్పాలంటే, ఇటీవల నేను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నా. అలాంటి సమయంలో అడ్వాన్స్ ఇచ్చి ఆయన నాకు అండగా నిలిచారు" అని వెట్రిమారన్ చెప్పారు. శింబు, ధనుష్ మధ్య మంచి అనుబంధం ఉందన్నారు. ఈ సినిమా విషయంలో వీరిద్దరూ ఎంతో ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వెట్రిమారన్ దర్శకత్వం వహించిన 'వడ చెన్నై', 'అసురన్', 'విడుదల 1, 2' చిత్రాలు తెలుగు ప్రేక్షకులనూ ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

# అగ్రహీరోలతో ఆడిపాడే ఆ ప్రత్యేక తారలెవరో



భారతీయ సినిమాలకు పాటలే ప్రధాన ఆకర్షణ. ఇక అందులో ప్రత్యేక గీతాలకు సినీప్రియుల్లో కనిపించే క్రేజ్ మరింత ప్రత్యేకం. స్టార్‌ల సినిమాలకి వాణిజ్యపరంగా అదనపు హంగులు అద్దడంలో.. విడుదలకు ముందే ఆయా చిత్రాలకు కావాల్సినంత ప్రచారాన్ని తీసుకురావడంలో ఈ స్పెషల్ సాంగ్స్ ముఖ్య భూమిక పోషిస్తుంటాయి. అందుకే వీటిని భారీ హంగులతో ఎంతో ప్రత్యేకంగా తెరకెక్కిస్తుంటారు దర్శక నిర్మాతలు. అన్ని చిత్రసీమల్ని జల్లెడేసి.. డ్యాన్సుల్లో ప్రతిభ చూపించే అందాల నాయికల్ని రంగంలోకి దించి సినీప్రియుల్ని ఊరించే ప్రయత్నం చేస్తుంటారు. ప్రస్తుతం తెలుగు నుంచి రానున్న పలువురు అగ్రతారల సినిమాల్లో ఇలాంటి ప్రత్యేక గీతాలకు చోటుంది. త్వరలోనే ఆ పాటల్ని తెరకెక్కించేందుకు తెర వెనుక సన్నాహాలు జరుగుతున్నాయి. దీంతో ఇప్పుడా గీతాల్లో తమ అభిమాన హీరోలతో ఆడిపాడనున్న ఆ ప్రత్యేక తారలెవరన్నది అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది.

'విశ్వంభర'తో త్వరలో సినీప్రియుల్ని పలకరించనున్నారు కథానాయకుడు చిరంజీవి 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ తెరకెక్కిస్తున్న చిత్రమిది. యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. త్రిష ( ఆషికా రంగనాథ్ కథానాయికలు. ఈపాటికే తెరపైకి రావాల్సిన ఈ సినిమా విఎఫ్ఎక్స్ పనుల కారణంగా ఆలస్యమైన సంగతి తెలిసిందే. ఇప్పుడా పనులు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడీ సినిమాకి సంబంధించి మిగిలి ఉన్న ఒక్క ప్రత్యేక గీతాన్ని తెరకెక్కించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. నిజానికి ఈ చిత్రానికి కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నప్పటికీ.. స్పెషల్ సాంగ్ కోసం మాత్రం భీమ్స్ సిసిరోలియోను రంగంలోకి దించింది చిత్ర బృందం  ఇప్పటికే ఆయన ఆ పాటకు సంబంధించిన ట్యూన్‌ను సిద్ధం చేసినట్లు తెలిసింది.

అయితే దీంట్లో చిరుతో ఆడిపాడే నాయిక ఎవరన్నది ఇంకా తేలలేదు. గతంలో దీనికోసం పూజా హెగ్డే, శ్రుతిహాసన్ ఇలా రకరకాల పేర్లు వినిపించాయి. కానీ, ఇప్పుడీ పాట కోసం కన్నడ నటి నిష్విక నాయుడుతో పాటు మరో ఇద్దరు పేర్లు ప్రచారంలో ఉన్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. జులై చివరి నాటికి ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యే అవకాశముంది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిసింది.

రాజాసాబ్‌తో బాలీవుడ్ నాయిక?

'సలార్', 'కల్కి 2898ఏడీ' విజయాల తర్వాత కథానాయకుడు ప్రభాస్  నుంచి రానున్న చిత్రం 'ది రాజాసాబ్'. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమా  ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రభాస్ కోసం ఓ ప్రత్యేక గీతాన్ని సిద్ధం చేయిస్తున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది. దీని కోసం ఓ పాత బాలీవుడ్ గీతాన్ని రీమిక్స్ చేయాలని చిత్ర బృందం తొలుత భావించినప్పటికీ.. సంగీత దర్శకుడు తమన్ ఆ ఆలోచనని విరమించుకున్నారు. ఓ కొత్త పాటతోనే ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు పూర్తయినట్లు తెలిసింది. కానీ, దీంట్లో ప్రభాస్‌తో కలిసి కాలుకదపనున్న అందాల భామ ఎవరన్నది స్పష్టత రాలేదు.

దీనికోసం గతంలో నయనతారను ఖరారు చేసినట్లు వార్తలొచ్చినా.. చిత్రీకరణ ఆలస్యమవడం వల్ల ప్రణాళికలన్నీ తారుమారయ్యాయి. దీంతో చిత్ర బృందం ప్రస్తుతం మరో తారను వెతికి పట్టుకునే పనిలో పడింది. ఈ పాట కోసం ఓ బాలీవుడ్ కథానాయికను రంగంలోకి దింపే అవకాశమున్నట్లు తెలిసింది. త్వరలోనే ఆమె ఎవరన్నది వెల్లడించనున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఆగస్టు నాటికి పాటలతో సహా మొత్తం చిత్రీకరణ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమా డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

డ్రాగన్ కోసం స్పెషల్‌గా...!

కథానాయకుడు ఎన్టీఆర్.. దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో ఓ పాన్ ఇండియా చిత్రం ముస్తాబవుతున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో తారక్‌కు జోడీగా రుక్మిణి వసంత్ ( నటించనున్నట్లు సమాచారం. కానీ, ఇప్పటికీ దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే ఈలోగానే ఇందులోని ప్రత్యేక గీతం గురించి సినీప్రియుల్లో చర్చ మొదలైపోయింది.

నిజానికి ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్ 1' తర్వాత చేసిన 'కేజీఎఫ్ 2', 'సలార్' చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌కి చోటివ్వలేదు. కానీ, ఎన్టీఆర్ (  డ్యాన్స్‌కు ప్రేక్షకుల్లో ఉన్న ప్రత్యేక క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని 'డ్రాగన్' కోసం ఓ ప్రత్యేక పాటను సిద్ధం చేయిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఇప్పుడీ గీతం కోసం రష్మిక  , కేతిక శర్మల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు నెట్టింట ప్రచారం మొదలైపోయింది.

అయితే దీనిపై పూర్తి స్థాయి స్పష్టత రావాలంటే ఇంకొన్నాళ్లు వేచి చూడక తప్పదు. భారీ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న థియేటర్లలోకి రానుంది.

'అఖండ 2'లో అదరగొట్టేదెవరు?

'అఖండ'లో "జై బాలయ్య" పాటతో సినీప్రియుల్ని ఉర్రూతలూగించారు కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ఇప్పుడాయన 'అఖండ 2: తాండవం'తోనూ ప్రేక్షకులకు మళ్లీ అలాంటి ఓ ప్రత్యేక గీతాన్ని అందించేందుకు సిద్ధమవుతున్నారు. ఇది 'అఖండ'కు కొనసాగింపుగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం (2). ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా దసరా సందర్భంగా సెప్టెంబరు 25న థియేటర్లలోకి రానుంది.

# నిజం చెప్పినా ఎవరూ నమ్మరు.. రూమర్స్ పై అభిషేక్ అసహనం



తనపై వచ్చే ట్రోల్స్ వల్ల కుటుంబం మొత్తం బాధపడుతోందని అభిషేక్ బచ్చన్ అన్నారు. తప్పుడు వార్తలపై స్పందించకపోవడానికి గల కారణాన్ని వివరించారు. వాటిపై తాను కూడా స్పందిస్తే అవి మరింత వ్యాప్తి చెందుతాయని అందుకే మౌనంగా ఉంటానన్నారు.

"నాపై వచ్చే వార్తలన్నిటికీ స్పందిస్తే వాటికి ఆజ్యం పోసినట్లు అవుతుంది. అందుకే ఆధారాలు లేని వాటి గురించి అసలు పట్టించుకోను. గతంలో నా గురించి ఎన్ని రూమర్స్ వచ్చినా అవి నన్ను ప్రభావితం చేయలేదు. కానీ, ఇప్పుడు వాటివల్ల నా కుటుంబంలోని వారంతా బాధపడుతున్నారు. నేను వాటి గురించి నిజం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఎందుకంటే నెగెటివ్ వార్తలు ప్రచారమైనంత తేలిగ్గా పాజిటివ్ విషయాలను ప్రేక్షకులు తీసుకోలేకపోతున్నారు. ఈ రూమర్స్ సృష్టించేవారు నా జీవితంలోకి వచ్చి ఏం జరుగుతుందో చూడరు. నేను ఎవరికైతే జవాబుదారీగా ఉన్నానో వాళ్లకు ఈ ట్రోల్స్ చేసేవారు సమాధానం చెప్పరు. కానీ, వారికి తోచింది రాస్తుంటారు".

"ఇలాంటి తప్పుడు వార్తలు సృష్టించేవారు మనస్సాక్షి గురించి ఒక్కసారి ఆలోచించాలి. ఇది నా ఒక్కడికి సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఒక కుటుంబం మొత్తానికి సంబంధించినది. కంప్యూటర్ స్క్రీన్ ముందు కూర్చొని అసహ్యకరమైన విషయాలు ఎన్నైనా రాయచ్చు. అది చాలా సులభమే. కానీ, మీరు రాసే ఒక వార్త ఎంతమందిని ప్రభావితం చేస్తుందో మీరు ఆలోచించలేరు. మీ గురించి ఎవరైనా అలా రాస్తే మీరు ఇష్టపడతారా? మీరు ఇంటర్నెట్‌లో వ్యాప్తి చేసే విషయాలను నా ముఖంపైనే చెప్పాలని ధైర్యంగా కోరుతున్నా.

# వ్యాయామం వేళ ఏదిపడితే అది తినకూడదు.. ఎందుకంటే..!

ఈ మధ్య కాలంలో ఆరోగ్యంపై అందరికీ అవగాహన పెరిగింది. ముఖ్యంగా కూర్చుని ఉద్యోగాలు చేసేవారు అనారోగ్యాలకు గురికాకుండా ముందు జాగ్రత్తతో వ్యాయామాలు చేస్తున్నారు. అయితే కేవలం వ్యాయామం చేయగానే సరిపోదని, వ్యాయామానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన ఆహార నియమాలను కూడా పాటిస్తేనే మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఏది పడితే అది తిని వ్యాయామం చేస్తే ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి వ్యాయామానికి ముందు, తర్వాత పాటించాల్సిన ఆహార నియామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అసవరం ఉంది. మరి ఆ నియమాలేంటో తెలుసుకుందాం..



ఇవి పాటించండి..

1. వ్యాయామం చేయడానికి ముందు ప్రొటీన్‌లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. అయితే ఏదైనా ఆహారంగా తీసుకున్న తర్వాత వ్యాయామం మొదలుపెట్టడానికి కనీసం గంటసేపైనా విరామం ఇవ్వాలి. లేదంటే అనవసర సమస్యలు వస్తాయి. వ్యాయామానికి ముందు తీసుకునే ఆహారం కొవ్వులు, పిండి పదార్థాల మిశ్రమంగా ఉండాలి. అరటిపండు, ఉడికించిన గుడ్లు తీసుకుంటే మంచిది.

2. అదేవిధంగా వ్యాయామం తర్వాత కూడా శరీరానికి శక్తి కావాలి. అందుకే వ్యాయామం అయిన తర్వాత గంటలోపు మీకిష్టమైన పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలి. వ్యాయమం తర్వాత శరీరం అలసిపోతుంది కాబట్టి శక్తి ఎంతో అవసరం. కసరత్తుల వల్ల ఖర్చైపోయిన ఎనర్జీని పొందడానికి వోట్ మీల్, క్వినోవా, గుడ్లు, గ్రీక్ కర్డ్, చికెన్, చేపలు, గింజలు, మొలకెత్తిన విత్తనాల వంటివి తీసుకోవాలి.

3. వ్యాయామానికి ముందు, తర్వాత కూడా మంచి నీళ్లు తాగొచ్చు. అంతేకాదు రోజులో ప్రతి అరగంటకు ఒకసారి ఒక గ్లాసు నీళ్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం.

4. బరువులు లేపడం లాంటి ఎక్కువ కేలరీలు ఖర్చయ్యే వ్యాయామాలు చేసినప్పుడు తక్కువ కొవ్వు ఉన్న పెరుగు, ఎండు ద్రాక్ష, అరటిపండు లాంటివి తీసుకోవాలి.

5. ఇక వ్యాయామానికి ముందుగానీ, తర్వాతగానీ కొవ్వు ఎక్కువగా ఉండే పదార్థాలను ఆహారంగా తీసుకోకూడదు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను అస్సలు తినకూడదు. ఎందుకంటే అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది.

# ఇమ్యూనిటీ ఆరోగ్యానికి రక్షరేకు

ప్రతి మనిషిలో రోగ నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) అనేది ప్రకృతి సిద్ధంగానే సమకూరి ఉంటుంది. మన రక్తంలోని తెల్ల రక్తకణాలు శరీరానికి సైనికుల్లా పనిచేస్తాయి. ఇవి బయటి పరిసరాల నుంచి దాడిచేసే ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాను శరీరంలోకి చొరబడకుండా రక్షిస్తాయి. ఒకవేళ కొవిడ్ 19 లాంటి వైరస్‌లు శరీరంలోకి ప్రవేశిస్తే, వాటితో తెల్ల రక్తకణాలు పోరాడతాయి. ఈ విధంగా పోరాడే తెల్ల రక్తకణాల సంఖ్యను లేదా శక్తినే రోగ నిరోధక శక్తి అని పేర్కొంటారు. ఇది మనం తీసుకునే రోజువారీ ఆహారం, శారీరక శ్రమతోనే లభిస్తుంది. అలా సమకూరని వారికి మాత్రం ఔషధాల రూపంలో ఇవ్వాల్సి వస్తుంది.

ఈ కాలాల్లో అత్యవసరం

రోగ నిరోధక శక్తి అనేది వర్షకాలం, శీతకాలంలో అత్యవసరం. ఎందుకంటే వానాకాలం, చలికాలంలో డెంగీ, మలేరియా, ఫ్లూ



వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతుంటాయి. వీటిని సమర్థంగా ఎదుర్కోవడానికి మన శరీరంలో తగినంత రోగ నిరోధక శక్తి ఉండాలి. ఈ పవర్ లేకపోతే వచ్చిన వ్యాధులు త్వరగా తగ్గకపోవడమే కాకుండా రోగి తీవ్ర అనారోగ్యానికి గురవుతాడు. తరచూ వ్యాధుల బారినపడాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ప్రధానంగా వేసవి నుంచి వర్షకాలానికి మారుతున్న సంధి దశలో శరీరానికి ఇమ్యూనిటీ ఎంతో అవసరం. వానాకాలంలో సాధారణంగా డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి బాగా ఉన్నవారిలో బయటినుంచి యాంటి బయాటిక్స్ అవసరం లేకుండానే ఇలాంటి జ్వరాలను శరీరం తట్టుకుంటుంది. ఇక మనలో ఇమ్యూనిటీ పవర్ పెరగడానికి కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. రోజువారి జీవనశైలి, ఆహారపు అలవాట్లలో స్వల్ప మార్పులు చేసుకోవడం వల్ల దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు ఒనగూరుతాయి.

ఇమ్యూనిటీకి బాటలు

వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి. బయటికి వెళ్లి వచ్చిన వెంటనే, భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.

రోగ నిరోధక శక్తి పెరగడానికి ఆహారపు అలవాట్లతోపాటు వ్యాయామం, తగినంత నిద్ర కూడా చాలా అవసరం.

రోజుకు కనీసం 40 నిమిషాల చొప్పున వారంలో 5 రోజులు వ్యాయామం చేయడం మంచిది.

నడకకు వెళ్లే వాళ్లు రోజుకు కనీసం ఏడు వేల నుంచి ఎనిమిది వేల అడుగులు వేయాలి.

డెస్క్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు గంటకు ఒక్కసారైనా కూర్చున్న చోటు నుంచి లేచి, కొంచెం దూరం నడవాలి.

స్కిప్పింగ్ వల్ల కాళ్ల కండరాలు, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

60 ఏళ్లు దాటినవాళ్లు స్కిప్పింగ్ చేయలేని పరిస్థితుల్లో సైక్లింగ్ చేయవచ్చు.

వయసులో ఉన్నవాళ్లయితే జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్ చేయడం ఉత్తమం. లేదంటే శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే ఏవైనా క్రీడలు ఆడాలి.

యోగా చేస్తే శరీరం ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. ప్రాణాయామం వల్ల మెదడు, ఇతర అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందుతుంది.

ఆహారంతో రోగ నిరోధకత

రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలంటే విటమిన్–సి, విటమిన్–ఇ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. వీటిలో యాంటిఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరగడంలో ఎంతో దోహదపడతాయి. పల్లీలు, పిస్తాపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వులో సరిపడా యాంటి ఆక్సిడెంట్స్ ఉంటాయి.

పసుపు, తులసి, అల్లం, వెల్లుల్లిలో యాంటి ఆక్సిడెంట్లతోపాటు యాంటిబ్యాక్టీరియల్ గుణాలు కూడా ఉంటాయి. ప్రతిరోజూ చాయ్‌లో అల్లం లేదా తులసి, పాలల్లో అయితే పసుపు వేసుకుని తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దానిమ్మ, స్ట్రాబెర్రీ, కర్బూజ, తర్బూజ పళ్లు తింటే శరీరానికి తగినన్ని విటమిన్లు, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా దొరుకుతాయి. ఇవి కూడా రోగ నిరోధక శక్తి పెరగడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. సమతుల ఆహారానికి పెద్దపీట వేస్తూనే, ధూమపానం, మద్యపానం లాంటి దుర్వ్యసనాలను వదిలించుకోవాలి.

విటమిన్–సి ఉన్న పదార్థాలు

నారింజ

బత్తాయిజి

నిమ్మ మొదలైన సిట్రస్ జాతి పళ్లు

విటమిన్–ఇ ఉన్న పదార్థాలు

అవకాడో

కివీజి

బాదం

పాలకూరజి

బొప్పడి పండు

ఆహారంతోపాటు హైడ్రేషన్..

వర్షకాలం, చలికాలంలో రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు, వేసవిలో అయితే 4 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి. వానాకాలంలో కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడిగాకే వాడుకోవాలి. వర్షకాలంలో టైఫాయిడ్ సహా వివిధ వ్యాధులు రావడానికి కలుషితమైన నీరే ప్రధాన కారణం. కాబట్టి వర్ష రుతువులో బయటి ఆహార పదార్థాలను సాధ్యమైనంత వరకు దూరం పెట్టడమే ఉత్తమం. ఇక మాంసాహారులు మాంసాన్ని చక్కగా శుభ్రం చేసి బాగా ఉడికించి తినాలి. చేపల్లో విటమిన్– ఇ, ఒమేగా– 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెకు మేలుచేస్తాయి.

మంచి నిద్ర ఎంతో మంచిది

మనిషికి ఆహారం, వ్యాయామం ఎంత ముఖ్యమో నాణ్యమైన నిద్ర అంతే ప్రధానం. ప్రతిరోజూ వయసుతో నిమిత్తం లేకుండా కనీసం ఆరు నుంచి ఎనిమిది గంటల నాణ్యమైన నిద్ర అవసరం. రాత్రివేళ త్వరగా పడుకుని పొద్దునే తొందరగా లేచి చేసే వ్యాయామం మంచి ఫలితాలను ఇస్తుందని వివిధ అధ్యయనాలు వెల్లడించాయి. సరైన నిద్ర వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుంది. త్వరగా లేచి వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి కూడా తగ్గుతుంది. మన రోగ నిరోధక శక్తి తగ్గడంలో ఒత్తిడికీ పాత్ర ఉంటుంది. కాబట్టి మానసిక ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలి.

జాగ్రత్తలే కీలకం

ఫ్లూ వంటి విషజ్వరాలు వ్యాపించకుండా ఉండాలంటే బయటికి వెళ్లినప్పుడు మాస్క్ ధరించాలి.

ప్రతి సంవత్సరం ఫ్లూ లాంటి విషజ్వరాలకు టీకాలు వేయించుకుంటే ఇన్ఫెక్షన్ల వల్ల తలెత్తే ఇబ్బందులు చాలావరకు తగ్గుతాయి.

పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి.

జంతువుల ద్వారా సోకే ఇన్ఫెక్షన్ల గురించి అవగాహన పెంచుకోవాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

రోజూ పొద్దునే ఓ ఇరవై నిమిషాలపాటు ఎండలో గడిపితే శరీరంలో విటమిన్ డి తగినంతగా ఉత్పత్తి అవుతుంది. రోగ నిరోధక శక్తి నిర్వహణలో విటమిన్– డి కూడా కీలకపాత్ర పోషిస్తుంది.

విటమిన్– డి తక్కువ ఉన్నవాళ్లు డాక్టర్ల సూచన మేరకు సప్లిమెంట్స్ తీసుకోవాలి.

జ్వరం, దగ్గు, జలుబు, ర్యాషెస్ వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

రోగ నిరోధక శక్తి పెరగడానికి వ్యాయామం, ఆహారం మాత్రమే కాకుండా ఇతర జాగ్రత్తలు కూడా

తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

# శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.



వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ా% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు.

ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ా% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ా% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

# జలుబు, దగ్గు.. అపోహలు రోగ నిరోధక శక్తి

వానాకాలం మధ్యలోకి వచ్చేశాం. ముసుర్లు, ఓ మోస్తరు వానల్లో తడవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇలాంటి వాతావరణంలో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా జలుబు, దగ్గు లాంటి సమస్యలు పట్టి పీడిస్తుంటాయి. అయితే, దగ్గు, జలుబులు మామూలు వ్యాధులే అయినా, వీటి చుట్టూ మనలో ఎన్నో అపోహలు ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుంటే మంచిది.

బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకే యాంటిబయాటిక్స్ అవసరమవుతాయి. దగ్గు, జలుబులేవో వైరస్‌ల వల్ల వస్తాయి. కాబట్టి, యాంటిబయాటిక్స్ తరచుగా, క్రమరహితంగా తీసుకుంటే మన



ఆరోగ్యానికి మంచి కంటే చెడే ఎక్కువ.

పెరుగు, ఇతర పాల ఉత్పత్తులతో జలుబు వస్తుందా?

ఇన్ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా రోగాలు వస్తాయి. సాధారణంగా, జలుబు కారణంగా మ్యూకస్ (శ్లేష్మం) ఉత్పత్తి అవుతుంది. ఇక పెరుగులో ప్రొబయాటిక్స్ ఉంటాయి. ఇందులో ఉండే బ్యాక్టీరియా నిజానికి మనిషి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

ఓవర్ ద కౌంటర్ టానిక్‌లు ఇన్ఫెక్షన్‌ను తొందరగా నయం చేస్తాయా?

డాక్టర్ సూచన లేకుండా మందుల దుకాణాల్లో కొనే టానిక్‌లు హానికరమైనవి. వీటి వాడకంతో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో. అవి కేవలం రోగ లక్షణాలను మరుగునపరుస్తాయి. అలా రోగం నుంచి ఉపశమనం కలగజేస్తాయి.

ఇవి పిల్లల్లో బలహీన రోగ నిరోధక శక్తికి సంకేతాలా?

పిల్లల్లో దగ్గు, జలుబు తరచుగా వస్తుంటే%ా% అది అలర్జీకి సంకేతం. అంతేతప్ప బలహీనమైన రోగ నిరోధక శక్తికి సూచన కాదు.

జలుబులాగే అన్ని రకాల దగ్గులూ ఇతరులకు వ్యాపిస్తాయా?

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్ఫెక్షన్ ద్వారా వచ్చిన దగ్గు ఇతరులకు వ్యాపిస్తుంది. అదే అలర్జీ, ఆస్తమా, శ్వాసనాళంలో మంట కారణంగా అయితే మాత్రం చాలావరకు ఇతరులకు వ్యాపించవు.

ఫ్లూ వ్యాక్సిన్ల వల్ల మళ్లీ ఫ్లూ దాడిచేస్తుందా?

ఏడాదికోసారి డాక్టర్లు సూచించే ఫ్లూ వ్యాక్సిన్లలో క్రియాశీలం కాని వైరస్‌లు ఉంటాయి. ఇవి మళ్లీ ఇన్ఫెక్షన్లకు ఎంతమాత్రం కారణం కాదు. కాబట్టి, ప్రతి ఏటా పిల్లలకు ఫ్లూ టీకాలు వేయించవచ్చు.

# పసుపు.. పద్నాలుగు రోజులు

పసుపు భారతీయుల వంటల్లోనే కాకుండా, వివాహాది వేడుకల్లోనూ ప్రాముఖ్యం కలిగిన దినుసు. అయితే, ఆర్థరైటిస్, టెండనైటిస్, బర్సయిటిస్ లాంటి రోగ నిరోధక శక్తికి సంబంధించిన ఆటో ఇమ్యూన్ వ్యాధుల నివారణలో, కిడ్నీల పనితీరు మెరుగుపర్చడంలో, పాదాల వాపును తగ్గించడంలోనూ పసుపు



ఎంతో దోహదపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. పద్నాలుగు రోజులపాటు పసుపును ఆహారంలో, పాలు, మజ్జిగలో తగిన మోతాదులో భాగం చేసుకుంటే సానుకూల ఫలితాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

పసుపులో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి ఆక్సిడెంట్, క్యాన్సర్ నిరోధక గుణాలు ఉంటాయి. గాయాల చికిత్సలో, ఇన్ఫెక్షన్లను నియంత్రణలో ఇవెంతో సహకరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు రుమటాయిడ్ ఆర్థరైటిస్ విషయంలో కూడా పసుపు ప్రయోజనకారిగా ఉంటుందట. ఇంకా జీర్ణ వ్యవస్థలో రసాల ఊటను పెంచడం, కడుపులో మంట తగ్గించడం, రక్తంలో చక్కెర స్థాయులు ఆరోగ్యకరంగా ఉండటానికి, ఊబకాయం ముప్పు తగ్గడానికీ పసుపు సహకరిస్తుందట.

ఇందులో ఉండే కర్క్యుమిన్ శరీరంలో ఫంగస్, బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటుందట. అయితే, మంచిది కదా అని పసుపును ఎక్కువగా తీసుకుంటే మాత్రం అలర్జీలు, డయేరియా లాంటి సమస్యలకు దారితీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పైగా పసుపులో కాల్షియం ఆగ్జలేట్ ఉంటుంది కాబట్టి, కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని పేర్కొంటున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy